ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, నవంబర్ 29, 2025 | సంపుటి - 22 | సంచిక 68 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## కోరుట్ల టిటిడి కళ్యాణమండపానికి నిధులివ్వాలి..

**తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోకు వినతి**
**టీటీడీ ఈఓ సానుకూలంగా స్పందించినట్లు**
**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు వెల్లడి**

2

**కోరుట్ల, నవంబర్ 28(నినాదం):** కోరుట్ల టిటిడి కళ్యాణమండపానికి నిధులివ్వాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింఘాల్ కలిసి వినతి చేయగానే సానుకూలంగా స్పందించి నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు వెల్లడించారు.

## తెలంగాణ ఈగిల్ భారీ ఆపరేషన్

డ్రగ్స్ ముఠాలో 2వేలమంది పెడ్లర్లు

50మంది నైజీరియన్ల అరెస్‌తో కదులుతున్న డొంక





స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలే సైనికుల్లా పని చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం కోరుట్లలోని సినారె కళాభవన్ కోరుట్ల, పట్టణ మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది.**

2

మేడారం జాతరకు

# విస్తృత ఏర్పాట్లు

**యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం**

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రులు పొంగులేటి, సీతక్క, కొండా సురేఖ, ఎంపీ బలరాం నాయక్



ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం ఆదివాసీ గిరిజన జాతరకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులను చేపట్టామని వీటిని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని ప్రకటించారు.

**మేడారం/ హైదరాబాద్, నవంబర్28(నినాదం):** మేడారం జాతర నేపథ్యంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీతక్క, ఎంపీ బలరాం నాయక్ తదితరులతో కలిసి వివిధ నిర్మాణ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు అనుగుణంగా ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున

▸▸తరువాయి 2లో..

పంచాయతీ ఎన్నికలకు

# లైన్ క్లియర్



**ఈ దశలో స్టే విధించలేమని స్పష్టీకరణ**

**మేం ఎన్నికలు నిర్వహించాలన్నాం.. స్టే ఎలా విదిస్తాం**

**పిటిషనర్‌ను ప్రశ్నించిన ధర్మాసనం**

పంచాయితీ ఎన్నికలపై

## సిఎం ఫోకస్

**1నుంచి సీఎం రేవంత్ జిల్లాల పర్యటన**

## జోగుగూడెంలో సర్పంచ్ పదవికి వేలం

**20లక్షలకు దక్కించుకున్న వ్యక్తి**

ఆంజనేయ ఆలయానికి వినియోగిస్తామని వెల్లడి

పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని కోరుకుంటున్నారా..? అని పిటీషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ జీవో` 46పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తామే చెప్పినట్లు హైకోర్టు గుర్తు చేసింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్ఎంసీ ఎలక్షన్‌ను రద్దు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలపగా.. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఈసీ అడ్వొకేట్ చెప్పుకొచ్చారు.

2

**హైదరాబాద్,నవంబర్28(నినాదం):** ఈ దశలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. తామే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించి, తామే స్టే ఎలా ఇస్తాం. అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో డెడికేటెడ్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేసి కాపీ ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది కోరారు. అందుకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. సబ్ కేటగిరి రిజర్వేషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## జీరో నిబంధన.. కేరాఫ్ నారాయణ

- అతీగతీ లేని బ్రాంచ్‌లు..భరించలేని ఫీజులు
- పర్మిషన్ లేని కాలేజీలకు విద్యాశాఖ పరిరక్షణ..!
- మాఫియాగా మారిన యాజమాన్యానికి..
- డిఐఇఓ రవిబాబే వెన్నూ దన్నని ఆరోపణ
- చర్యలు చేపట్టకపోతే ఉద్యమాలు
- ఆగ్రహించిన పిడీఎస్‌యూ నేతలు, భారీ ధర్నా




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం):** ఖమ్మం జిల్లాలో అనుమతులు లేని నారాయణ విద్యాసంస్థలకు జిల్లా డిఐఇఓ కె రవిబాబు కొమ్ము కాస్తూన్నారంటూ పి.డి.ఎస్.యూ నేతలు ఆరోపించారు.సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.. నారాయణ విద్యాసంస్థల్లో ఇటీవల విద్యార్థులను అసభ్యకర మాటలతో వేధించిన అధ్యాపకులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాలను ఉల్లంగించి అడ్మిషన్లు ఒకచోట, తరగతులు మరో చోట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా బ్రాంచ్‌లు నడపడం, అధిక ఫీజులు వసూలు చేయడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నా సంబంధిత శాఖ అధికారుల చర్యలే లేవని విమర్శించారు. పై తరహాలో అటు ప్రభుత్వాన్నీ,ఇటు విద్యార్థుల్నీ బాహాటంగా మోసగిస్తున్నా సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ మాఫియా పట్టు మరింత పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. అడ్డుకోవాల్సిన డీఐఈఓ రవిబాబు వారికే కొమ్ముకాస్తున్నాడని, తక్షణమే ఆయనపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ నేతలు అన్నారు. అక్రమంగా నడుస్తున్న సదరు బ్రాంచ్‌లను వెంటనే సీజ్ చేయాలని, విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన సిబ్బందిపై కఠిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. పై తమ డిమాండ్లను అమలు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షులు సాదిక్, కార్యదర్శి యశ్వంత్, టౌన్ అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ దొంగదీక్షలతో

## తెలంగాణ రాలే

- ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు
- సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం
- ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థుల త్యాగాలు మరువలేనివి
- బిసి రిజర్వేషన్ల అంశం ముగియలేదు
- మీడియాతో పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



6 పేజీలు

కామారెడ్డిలో

## కవిత రైల్వే రోకో

- బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు డిమాండ్
- అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు
- కాళేశ్వరంతోనిజామాబాద్‌కు ఒరిగిందేమీ లేదని వ్యాఖ్య
- నిజాం సాగర్ పూడికతీత పనులు వెంటనే చేపట్టాలి
- జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్ ఏర్పాటు చేయాలి
- కామారెడ్డి పర్యటనలో జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్



## సన్నాహకానికి కొత్త అధ్యక్షులు డుమ్మా!

**స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్న లక్ష్యంతో మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వర రావు సారధ్యంలో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇటీవల కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో కొత్తగా ఎంపికైన చుంచుపల్లి, సుజాత నగర్ మండలాల అధ్యక్షులు డుమ్మా కొట్టడం బిఆర్ఎస్ పార్టీలో ఇప్పడు చర్చనీయాంశంగా మారింది.**

12 పేజీలు



- మరోమారు వనమా వర్సెస్ రేగా టాపిక్..
- స్థానికం వేళ వద్దిరాజు మంతనాలు ఫలించలేదా..?
- గైర్హాజరుకు పర్సనల్ రీజన్స్.. కావాలనే రాలేదంటున్న పెద్ద సార్ ఫ్యాన్స్..!
- అభ్యర్థుల ఎంపికలో ఎవరిది ఫైనల్!
- చర్చనీయాంశంగా వనమాతో తాటి భేటి..

## అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం

- అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం
- రాజధాని నిర్మించిడం మూమూలు విషయం కాదు
- రాజధానిలో బ్యాంకులన్నీ ఒకేచోటకు రావడం సంతోషం
- రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష
- అమరావతిలో పుల బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన

**అమరావతి, (నినాదం):** రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు.



5 పేజీలు

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

## పనితీరు అద్భుతం

- మోదీ అండతో అమరావతి పునర్నిర్మాణం
- గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన రాజధాని
- బ్యాంకింగ్ రంగ సంస్థల రాకతో ఆర్థిక పరిపుష్టి
- వేలాదిమందికి ఉద్యోగావకాశాలకు ఆస్కారం
- రాయలసీమకు వృధాజలాలు తరలిస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**అమరావతి, నినాదం:** గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన అమరావతి రాజధాని పనుల్ని ప్రధాని మోదీ పునఃప్రారంభించారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాలను త్యాగం చేసిన రైతులకు ధన్యవాదాలు. ప్రపంచంలో స్ఫూర్తిదాయకమైన ల్యాండ్ పూలింగ్ విధానంలో భూముల పొందిన ప్రాంతం అమరావతి అని గుర్తు చేశారు. రూ.15 వేల కోట్లను రాజధాని పునర్నిర్మాణానికి కేటాయించారు. బ్యాంకులు, బీమా కంపెనీల ఏర్పాటుతో 6,556 మందికి ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు.

రైతుల త్యాగం..

## అమరావతి

- వైసిపి విధ్వంసక ధోరణితో రైతుల మృతి
- విశాఖ ప్యాలెస్ కట్టుకుని ఊరేగాలనుకున్న జగన్
- మూడు రాజధానుల డ్రామాతో ఒక్క ఇటుకా పేర్చలేదు
- కార్యక్రమంలో మంత్రి లోకేశ్ విమర్శలు

5 పేజీలు



## అభివృద్ధి కనిపించేలా కూటమి కృషి

**ఆర్థిక సంస్థలు ఒకేచోటకు రావడం శుభపరిణామం**

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి**

5 పేజీలు

**అమరావతి, నినాదం:** పరుగులు తీస్తున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శుభ సూచికం అన్నారు.





# మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. రోడ్ల నిర్మాణ పనులు, డివైడర్లు, ప్లాంటేషన్ తదితర పనులు పూర్తి కావడానికి 24 గంటలు నిరంతరం పనిచేయాలన్నారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3వేల నుంచి 10వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. ప్రయాణంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా మేడారానికి వచ్చే ప్రధాన రహదారిలో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కోట్లాది మంది భక్తివిశ్వాసాలతో ముడిపడిఉన్న ఈ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తిచేస్తామన్నారు. కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం, బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రధానంగా గుడి ప్రాంగణంలో చేస్తున్న అభివృద్ధి పనులను,జంపన్న వాగు, స్తూపం నుండి బస్టాండ్ వరకు జరిగే రోడ్ల విస్తరణను పరిశీలించారు. జంపన్న వాగు అభివృద్ధి , సుందరీకరణ ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగకుండా ప్రతి నిర్మాణం, ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో చేపడుతున్నామని చెప్పారు. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోందని భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాస రాజు, ఆర్ &బి ఈ ఎన్ సీ మోహన్ నాయిక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్ , మండల మాజీ అద్యక్షులు జాలపు అనంత రెడ్డి , జిల్లా నాయకులు , మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల టిటిడి కళ్యాణమండపానికి నిధులివ్వాలి

శుక్రవారం ఈ మేరకు విలేఖరులతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేవాదాయ శాఖ మంత్రిగా దివంగత జువ్వాడి రత్నాకర్ రావు కొనసాగిన కాలంలో కోరుట్ల పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా కళ్యాణ మండప నిర్మాణం చేపట్టారన్నారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ఫలితంగా మిగిలిన పనులు పూర్తి చేయడానికి కావాల్సిన నిధులను మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా సిఫారసు చేసిన పత్రాలు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ను కలిసి అందజేసినట్లు తెలిపారు. దీంతో టీటీడీ ఈవో నేరుగా కలిసి వినతి పత్రాలు అందజేయగానే సానుకూలంగా స్పందించారని జవ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు.

# తెలంగాణ ఈగిల్ భారీ ఆపరేషన్

**హైదరాబాద్, నినాదం:**

డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ఈగల్ టీమ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్, ఎన్‌సీబీ, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. న్యూఢిల్లీలోని 20 ప్రాంతాల్లో.. గడువు తీరిన 50 మందికిపైగా నైజీరియన్లు ఉంటున్నట్లు గుర్తించింది. వారిని ఈ టీమ్ అదుపులోకి తీసుకుంది. నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నం తదితర నగరాల్లో ఈ డ్రగ్స్‌తో సంబంధాలు ఉన్న కీలక నిందితులను అరెస్ట్ చేసింది. నాలుగు ప్రాంతాల్లో 5,340 ఎక్స్ సిటీ మాత్రలు, 250 గ్రాముల కొకైన్, 109 గ్రాముల హెరాయిన్, 250 గ్రాముల మెథాంఫెటమైన్‌ను సీజ్ చేసింది. ఢిల్లీలోని 59 మ్యూల్ ఖాతాలతోపాటు 16 డ్రగ్స్ కేంద్రాలను గుర్తించింది. ఇక నైజీరియాకు చెందిన 107 బ్యాంకు ఖాతాలు ఈగల్ టీమ్ స్తంభింప జేసింది. మల్నాడు రెస్టారెంట్, మహీంద్రా యూనివర్సిటీ కేసులో నైజీరియన్ నిక్‌ను అరెస్ట్ చేసింది. దేశ వ్యాప్తంగా ఈ ముఠాతో దాదాపు 2 వేలకు పైగా డ్రగ్స్ వినియోగదారులు,పెడ్లర్లు ఉన్నట్లు ఈగల్ టీం గుర్తించింది. ఢిల్లీ నుంచి డ్రగ్స్ పార్శిళ్లు.. బూట్లు, దుస్తులు, కాస్మోటిక్ వస్తువులు, చెప్పులు మధ్యలో డ్రగ్స్ పెట్టి కొరియర్ ద్వారా సప్లై చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. శ్రీ మారుతి కొరియర్స్, డిటీడీసీ, ప్రొఫెషనల్ కొరియర్స్, షిప్ రాకెట్, ఇండియా పోస్ట్, ఢిల్లీ వేరీ, బ్లూ డార్ట్, ట్రాక్ ఆన్ తదితర కొరియర్స్ నెట్‌వర్క్‌ను ఈ నైజీరియన్ ముఠా ఉపయోగించినట్లు ఈ కేసు విచారణలో బహిర్గతమైంది. రికొద్ది రోజుల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డ్రగ్స్ కంట్రోల్‌కు ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ డ్రగ్స్ ఆపరేషన్‌ను ఛేదించింది. ఢిల్లీలో అరెస్ట్ చేసిన 50 మందిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఈ టీమ్ ఇప్పటికే చర్యలు చేపట్టింది. వీరిని హైదరాబాద్‌కు తరలించిన తర్వాత కోర్టులో హాజరుపరచనుంది. అనంతరం వీరిని మరింత లోతుగా విచారణ జరపనుందని తెలుస్తోంది. ఈ విచారణలో మరిన్నీ కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని ఈగల్ టీమ్ భావిస్తోంది. ఈ విచారణలో వీరు చెప్పే కీలక ఆధారాలతో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని సమాచారం.

# సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

**జనవరి 1న ఆయుధాలు వదిలి వస్తాం**

**ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ**

రాయపూర్ :




మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర` మధ్యప్రదేశ్` ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

# పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్

**మొదటిపేజీ తరువాయి**

ఆరు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం హుకుం జారీ చేసింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

**జోగుగూడెంలో సర్పంచ్ పదవివికి వేలం**

ఖమ్మం, నినాదం:

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సర్పంచి పదవి దక్కించుకోవడం కోసం పలువురు నేతలు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. పలుచోట్ల వేలం పాటలు సాగుతున్నాయి. గ్రామపంచాయితీ అభివృద్ధి కోసం అంటూ గ్రామ పెద్దలు ధరలు నిర్ణయిస్తున్నారు. ఈ క్రమంలోనే పలు చోట్ల ఆ పదవిని బహిరంగ వేలం వేస్తున్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం జోగుగూడెం పంచాయతీ సర్పంచి పదవికి బహిరంగ వేలం వేశారు. వేలంలో ఏడుగురు అభ్యర్థులు పోటీపడగా.. వారిలో అత్యధికంగా ఒకరు రూ.20లక్షలకు సర్పంచి పదవిని దక్కించుకున్నారు. గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి వేలంలో వచ్చిన నగదు ఖర్చు చేయనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. పూర్తిగా గిరిజన గ్రామమైన జోగుగూడెంలో 1350 మంది జనాభా ఉండగా. 800 మంది ఓటర్లు ఉన్నారు. రెండో దశలో ఈగ్రామంలో పోలింగ్ జరగనుంది. ఈనెల 30 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. సర్పంచి పదవికి వేలం పాట అనంతరం గ్రామస్థులు సంబరాలు చేసుకున్నారు.

**పంచాయితీ ఎన్నికలపై సిఎం ఫోకస్**

పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సిఎం మరోమారు జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థలను గెలిపించేందుకు ప్రచారం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో జిల్లాల పర్యటనకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. ఆరు రోజులు ఆరు జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటించనున్నారు. సీఎం రేవంత్ పర్యటన షెడ్యూల్ ఇలావుంటి. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న నల్గొండ జిల్లా దేవరకొండలో పర్యటించనున్నారు.
తెలంగాణలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. మొదటి విడత వచ్చే నెల డిసెంబర్ 11, రెండో విడత డిసెంబర్ 14, మూడో విడత డిసెంబర్ 17న ఉంటుంది. అయితే, ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారని తెలుస్తోంది. తాజాగా, సీఎం రేవంత్ జిల్లాల పర్యటన ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

HINDUJA HOUSING FINANCE

హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093

**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ ఎస్.పి. అయుబ్ బాషా ...(మరణించినారు) తండ్రి ఎస్.పి. మస్తాన్ సాహెబ్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఎస్.పి. గులాబి భర్త ఎస్.పి. అయుబ్ బాషా ....సహ-రుణగ్రహీత చట్టపరమైన వారసులు: 1. శ్రీమతి ఎస్.పి. సహీనా తండ్రి ఎస్.పి. అయుబ్ బాషా, 2. శ్రీమతి ఎస్.పి. రిహానా తండ్రి ఎస్.పి. అయుబ్ బాషా, 3. శ్రీమతి ఎస్.పి .సాధిక తండ్రి ఎస్.పి. అయుబ్ బాషా, 4. శ్రీమతి ఎస్.పి. యాస్మిన్ తండ్రి ఎస్.పి. అయుబ్ బాషా, 5. శ్రీమతి ఎస్.పి. రిజ్వానా తండ్రి ఎస్.పి. అయుబ్ బాషా, 6. శ్రీమతి ఎస్.పి. మొహమ్మద్ వాసిం తండ్రి ఎస్.పి. అయూబ్ బాషా, అందరి నివాసం: ఇంటి నెం. 7-147/ఎ, బజార్ స్ట్రీట్ నగరి, చిత్తూరు జిల్లా, పిన్-517590. **రుణ ఖాతా నెంబు. (AP/NLR/TPTI/A000000346).** | 21-08-2025 రూ. 16,99,093/- | 28.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, నగరి ఉప జిల్లా, నగరి మండలం, నెం. 93, నగరి రెవెన్యూ గ్రామం, సర్వే నెం. 252/2,3, నగరి గ్రామ నివాస ఏరియా, ప్రకాశం రోడ్డు తూర్పు వైపు, 10వ వార్డు, డోర్ నెం. 10-7-170/ఎ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కళాశాల ప్రహరీ గోడ & 4.5 అడుగుల వెడల్పు లేన్, పడమర: పి.పి. నటరాజన్ కు చెందిన స్థలం, ఉత్తరం: శ్రీనివాసులు నాయుడుకి చెందిన ఇల్లు, దక్షిణం: 4 అడుగుల లేన్ మరియు లేదా పి.పి. నటరాజన్ స్థలము. తూర్పు-పడమర మధ్య కొలతలు: 29 1/2 అడుగులు, పడమర వైపు ఉత్తర-దక్షిణం: 17 అడుగులు, తూర్పు వైపు దక్షిణం 16 అడుగులు, విస్తీర్ణం 54.1 చ॥గ॥లు విస్తీర్ణములోని ఖాళీ స్థలం. | | |
| 2 | 1. శ్రీ ఎం. బాలాజీ తండ్రి ఎం. పుష్పనాథన్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఎం. మెనిషా భర్త ఎం. బాలాజీ ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 5-129, రసిమా రెడ్డి పల్లి, హెచ్/డబ్ల్యు. ఆత్మకూర్, చిత్తూరు జిల్లా-517419. **రుణ ఖాతా నెంబు. (AP/NLR/TPTI/A000000550).** | 18-08-2025 రూ. 7,13,261/- | 28.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** చిత్తూరు జిల్లా, చిత్తూరు రూరల్ ఉప జిల్లా, చిత్తూరు జిల్లా పరిషత్, గంగాధర్ నెల్లూరు జిల్లా, ఆత్మకూర్ గ్రామపంచాయత్, మూర్తినాయనపల్లె గ్రామం, చిత్తూరు జిల్లా, సర్వే నెం: 117/19, ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అబేలు ఖాళీ స్థలం, దక్షిణ: రోడ్డు, పడమర: లవ కుమార్ ఖాళీ స్థలం, ఉత్తరం: సెల్వం ఇల్లు. ఈ సరిహద్దుల్లో సర్వే నెం: 117/19లో 1666 చ॥అ॥లు లేదా 185.11 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ స్థలం, అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 3 | 1. శ్రీ కె. ఉదయ కుమార్ తండ్రి కె. రాజేంద్రయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి కె. చిట్టెమ్మ భర్త కె. రాజేంద్రయ్య .....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 4-20, కట్టికపల్లి హెచ్/డబ్ల్యు. ఎస్.ఆర్. పురం మండలం, చిత్తూరు జిల్లా-517167. **రుణ ఖాతా నెంబు. (AP/CTR/PAKL/A000000002).** | 14-08-2025 రూ. 8,50,158/- | 28.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** చిత్తూరు జిల్లా, కార్వేటినగరం ఉప జిల్లా, ఎస్.ఆర్. పురం మండలం, కట్టికపల్లి హరిజనవాడ గ్రామకంఠం, సర్వే నెం: 174/1 స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: సత్యమ్మ ఆలయం మరియు స్థలం, పడమర: లక్ష్మయ్య ఇల్లు, ఉత్తరం: వెంకటస్వామి ఇల్లు. ఈ సరిహద్దులలో 2079 చ॥అ॥లు లేదా 231 చ॥గ॥లు విస్తీర్ణము, రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం: 3372/2024, తేది: 07/05/2024, ఎస్ఆర్ కార్వేటినగరం. | | |
| 4 | 1. శ్రీమతి మాండ్ల కృష్ణ వేణి తండ్రి మాండ్ల రమేష్ ....రుణగ్రహీత, 2. శ్రీ మాండ్ల రమేష్ తండ్రి ఎం. శంకరయ్య .....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 3-78, బుగ్గనిపల్లె (గ్రా॥), బేతంచెర్ల (మం॥), కర్నూలు జిల్లా - 518206. **రుణ ఖాతా నెంబు. (AP/KUR/KURL/A000001012).** | 14-08-2025 రూ. 5,24,282/- | 28.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** నంద్యాల జిల్లా మరియు బేతంచెర్ల ఎస్ఆర్ఓ మరియు బేతంచెర్ల మండలం, బుగ్గానిపల్లి గ్రా॥ మరియు గ్రామ పంచాయతీలో ఉన్న సర్వే నెం. 288/1, 85 చ॥గ॥ల విస్తీర్ణములో 150 చ॥అ॥ల ఆర్‌సిసి, ఇంటి నెం. 26-3-078 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: సత్తి జయపాల్ ఇల్లు, పడమర: దాసరి జాను ఇల్లు, ఉత్తరం: ఎం. శంకరయ్య భూమి. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 29-11-2025 (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# కో..అంటే కోకాపేట ..కోట్లల్లో ఎకరం..

**తాజాగా ఎకరం 151 కోట్లకు అమ్మకం**

**నియోపోలీస్ ప్లాట్ల వేలంలో రికార్డుస్థాయి ధరలు**

హైదరాబాద్, :

భూమిలో బంగారం పండుతుందని అంటుంటారు. కానీ భూములు బంగారమయ్యాయని ఇప్పుడు నిరూపితం అయ్యింది. హైదరాబాద్‌లో భూముల విలువ బంగారాన్ని మించి పెరిగిపోయి రికార్డు సృష్టిస్తున్నాయి. కోకాపేట్ పరిసర ప్రాంతాల్లో కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన ఈ వేలంలో కోకాపేట నియోపోలీస్ భూములు రికార్డు స్థాయి ధర పలికాయి. రెండో విడత వేలంలో ఎకరాకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. 151 కోట్ల రూపాయలు పలికి హెచ్ఎండిఎకు కోట్లు కురిపించాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ`వేలంలో ఎకరం రూ.151.25 కోట్ల రికార్డు ధర పలికింది. నియోపోలిస్‌లోని ప్లాట్ నంబర్ 15, 16లోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా.. రూ.1,353 కోట్లు ఆదాయం లభించింది. హైదరాబాద్ కోకాపేట్ లో ఉన్న భూముల రెండో విడత ఈ`వేలం శుక్రవారం ముగిసింది. నియోపోలిస్ దగ్గర ఉన్న ప్లాట్ నెంబర్ 15 లో ఎకరానికి 151 కోట్ల 25 లక్షలు పలికిన ఎకరం ధర పలికి రికార్డు సృష్టించింది. అదే విధంగా ప్లాట్ నెంబర్ 16 లో ఎకరం ధర 147 కోట్ల 75 లక్షలు పలికింది.రెండో విడత వేలంలో భాగంగా 9.06 ఎకరాల భూమిని వేలం వేసిన ఊఓఆం .. 1,3 కోట్ల 52 లక్షల ఆదాయాన్ని పొందింది. ఎ లాట్ నెంబర్ 15 లో 4.03 ఎకరాలకు గాను 609 కోట్ల 55 లక్షలు పొందినట్లు ఊఓఆం అధికారులు తెలిపారు. అదే విధంగా ఎ లాట్ నెంబర్ 16 లో 5.03 ఎకరాలకు గాను 743 కోట్లు పొందినట్లు పేర్కొన్నారు. నవంబర్ 25న జరిగిన మొదటి విడత వేలంలో రికార్డు స్థాయిలో ఎకరానికి 137.25 కోట్లు పలికిన సంగతి తెలిసిందే.. కోకాపేట నియోపోలిస్‌లో 29 ఎకరాలతో పాటు మూసాపేట దగ్గర ఉన్న 16 ఎకరాల భూములకు వేలం వేసేందుకు సిద్ధమైంది హెచ్ఎండీఏ.డిసెంబర్ 3, 5 తేదీల్లో మిగతా ఎ లాట్లకు ఈ వేలం జరగనుంది. కోకాపేట్ నియోపోలీస్ ప్లాట్లకు ఎకరానికి 99 కోట్లు, కోకాపేట గోల్డెన్ మైల్ ప్లాట్లకు 70 కోట్లు, మూసాపేట్ ప్లాట్ల కు 75 కోట్ల చొప్పున ప్రారంభ ధరను నిర్ణయించింది హెచ్ఎండీఏ. కోకాపేట లోని నియోపోలిస్ లేఅవుట్‌లో ప్లాట్లను కొనుగోలు చేసే వారికి ఆకాశమే హద్దుగా ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునేందుకు అనుమతులు ఇస్తారు. ఈ లేఅవుట్‌లో అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేశారు. దాదాపు 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.40 ఎకరాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించారు. ఇందులో సైక్లింగ్ ట్రాక్స్, 45 మీ. వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలను కల్పించారు. అలాగే కమర్షియల్, రెసిడెన్సీ, ఎంటర్‌టైన్‌మెంట్‌ల అవసరాలకు భవనాలు నిర్మించుకునేందుకు అనుమతించనున్నారు.

# పిన్నెల్లి సోదరులకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ

## మధ్యంతర బెయిల్‌ను రద్దు చేస్తూ.. లొంగిపోవాలని ఆదేశం

## రెండు వారాల్లో లొంగిపోవాలని వార్నింగ్

న్యూఢిల్లీ :



పల్నాడు జంట హత్యల కేసులో వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. వారు దాఖలు చేసిన రెండు పిటిషన్లను కొట్టివేసింది. అంతేకాకుండా మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అత్యున్నత న్యాయస్థానం రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ఆదేశాలు జారీ చేశారు. హత్య కేసులో పిన్నెల్లి సోదరులకు ముందస్తు బెయిల్‌కు అర్హత లేదని జస్టిస్ సందీప్ మెహతా ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అయితే సరెండర్ కావడానికి కొంత సమయం కావాలని పిన్నెల్లి తరపు లాయర్లు కోర్టును కోరారు. దీంతో సరెండర్ అయ్యేందుకు రెండు వారాల సమయాన్ని న్యాయస్థానం ఇచ్చింది. పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పినా... సహకరించలేదని, సాక్షులను బెదిరించారని, సాక్ష్యాలు ట్యాంపర్ చేసే ప్రయత్నం చేశారని రాష్ట్ర ప్రభుత్వం కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఇద్దరిని చంపిన వ్యవహారంలో ముందస్తు బెయిల్ పొందేందుకు పిన్నెల్లి సోదరులకు ఏమాత్రం అర్హత లేదని జస్టిస్ సందీప్ మెహతా వ్యాఖ్యానించారు. వెంటనే అరెస్టు చేయడానికి ఎలాంటి అనుమతులు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే లొంగిపోవడానికి రెండు వారాలు సమయం ఇవ్వాలని పిన్నెల్లి సోదరుల తరపు న్యాయవాదులు కోరారు. ముందస్తు బెయిల్ విషయంలో లొంగిపోయేందుకు సమయం ఎలా ఇస్తారని జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. సెక్షన్ 161 కింద నమోదు చేసిన డాక్యుమెంట్లు నిందితులకు ఎలా అందాయని ప్రభుత్వాన్ని జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. నిందితుల 161 స్టేట్‌మెంట్‌ను పోలీసులు నిందితులకే ఎలా ఇస్తారని జస్టిస్ నిలదీశారు. పోలీసులు కూడా నిందితులకు పూర్తిగా సహకరిస్తున్నట్లు ఉందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై కూడా పూర్తిస్థాయి దర్యాప్తు అవసరం అవుతుందేమోనని కూడా జస్టిస్ సందీప్ మెహతా అన్నారు. 161 స్టేట్‌మెంట్ కూడా తమకు అనుకూలంగా ఉందని, పోలీసుల విచారణలో పూర్తిగా సహకరిస్తున్నారని సుప్రీంకు పిన్నెల్లి సోదరుల తరపు న్యాయవాదులు తెలిపారు.

# థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసల నిషేధం

## అధ్యక్షుడు ట్రంప్ మరో కీలక ప్రకటన

**వాషింగ్టన్, నినాదం:**

అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పుల ఘటన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పేద దేశాల నుంచి అగ్రరాజ్యానికి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తామని ప్రకటించారు. దీనిపై ఇప్పటికే అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. మరోవైపు, వలసదారులకు అన్నిరకాల ప్రభుత్వ సబ్సిడీలు, ఫెడరల్ బెనిఫిట్స్‌ను కూడా నిలివేస్తున్నట్లు ట్రంప్ వెల్లడిరచారు. అమెరికా సాంకేతికంగా ముందుకెళ్తున్నప్పటికీ.. మన ఇమిగ్రేషన్ విధానం ఆ ప్రయోజనాలను, చాలామంది జీవన పరిస్థితులను దెబ్బతీస్తోంది. అందుకే.. అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకునేందుకు వీలుగా.. థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడిరచారు. జో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన లక్షల మంది అక్రమ అడ్మిషన్లను రద్దు చేయనున్నట్లు తెలిపారు. అమెరికాకు ఆస్తి కాని లేదా మన దేశాన్ని ప్రేమించని వ్యక్తులను ఇక్కడి నుంచి పంపించేస్తాం. అమెరికాయేతర పౌరులందరికీ ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను నిలిపివేస్తాం అని అన్నారు. దేశ ప్రశాంతతకు భంగం కలిగించే, మన భద్రతకు ముప్పుగా మారే వారిని బహిష్కరిస్తాం. తిరోగమన వలస విధానంతోనే ఈ లక్ష్యాలను సాధించగలం అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. శ్వేత సౌధానికి రెండు బ్లాకుల దూరంలో బుధవారం మధ్యాహ్నం అమెరికా కాలమానం ప్రకారం కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నేషనల్ గార్డ్‌కు చెందిన ఓ సభ్యురాలు ప్రాణాలు కోల్పోగా.. మరొకరు గాయపడ్డారు. నిందితుడిని అఫ్గాన్‌కు చెందిన రెహ్మానుల్లా లకన్‌వాల్‌గా గుర్తించారు. సీఐఏ మద్దతు ఉన్న అఫ్గాన్ ప్రత్యేక సైనిక విభాగంలో అతడు కొన్నాళ్లు పనిచేసి అమెరికాకు వలస వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ వలసలపై తాజా నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు.. అఫ్గాన్‌తో సహా మరో 18 దేశాలకు చెందిన గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌ను అధికారులు సమీక్షించనున్నారు. పేద, అభివృద్ధి అంతగా లేని దేశాలను థర్డ్ వరల్డ్ కంట్రీస్‌గా పిలిచేవారు. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని అనేక దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వీటిని తక్కువ ఆదాయం కలిగిన దేశాలుగా పేర్కొంటున్నారు. దక్షిణ సూడాన్, సోమాలియా, నైగర్, బుర్కినా ఫాసో, బురుండి, అఎ`గానిస్థాన్, మడగాస్కర్, ఇథియోపియా, లైబీరియా, పాకిస్థాన్, సిరియా, ఉగాండా వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. దీంతో ఇప్పటికే అక్కడ నివాసం ఉంటున్న వారిని వెనక్కి పంపడం ఖాయమని తెలుస్తోంది

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**కోరుట్ల, నవంబర్ 28(నినాదం):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలే సైనికుల్లా పని చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం కోరుట్లలోని సినారె కళాభవన్ కోరుట్ల, పట్టణ మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజెంగి నందయ్య, కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే నియోజక వర్గానికి ముఖ్యమంత్రితో మాట్లాడి అధిక నిధులు మంజూరు చేయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలను నిర్వహిస్తుందని, ప్రతిపక్షాలు కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదంటూ అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు గమనించాలని సూచించారు. రాబోయే రోజుల్లోముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణ లక్షి , షాదీ ముబారక్ చెక్కులను నియోజకవర్గంలో ఒకచోట ఏర్పాటు చేసి పంపిణీ చేసే విధంగా కృషి చేస్తానన్నారు. మళ్లీ రాబోయేది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అందుకు తగిన ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. కాంగ్రెస్ అంటేనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య మాట్లాడుతూ 1981 నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారని స్వర్గీయ రత్నాకర్ రావు కుటుంబంతో తనకు మంచి సాన్నిహిత్యం ఉందని 19 సంవత్సరాల వయసులోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ సర్పంచిగా పనిచేశానని 40 సంవత్సరాల తన రాజకీయ జీవితం అంతా కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేశానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ నియోజక వర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇలా సహకారంతోనే డిసిసి పదవి దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన ఇట్టి నమ్మకాన్ని, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థులను గెలిపించే కృషి చేస్తానన్నారు. కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ జూడో యాత్రలో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారని,కామారెడ్డి డిక్లరేషన్ లో



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రకటించిందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీలకు 42 శాత రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు ఉభయ సభల్లోనూ ఆమోదం పొంది గవర్నర్కు పంపడం జరిగిందని ప్రతిపక్షాలన్నీ ఇది సాధ్యం కాదని తెలిసి కూడా మద్దతు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు కోరుట్ల నియోజక వర్గంలో విజయవంతం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన 33 డిసిసి అధ్యక్షుల్లో 60 శాతం బీసీలకు అనగా 16మందికి డిసిసి అధ్యక్ష పదవులు కట్టబెట్టడం జరిగిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మంత్రి సహకారంతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఇచ్చి గ్రామ అభివృద్ధి కోసం పది లక్షల రూపాయలు అందజేస్తామన్నా రు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు స్థానిక సంస్థల్లో అవకాశం దక్కని వారికి నామినేటెడ్ పదవుల్లో తప్పకుండా అవకాశం కల్పిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, ఎంఏ నయీమ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నం అనిల్, శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IIIRD ADDITIONAL SENIOR CIVIL JUDGE-CUM- ADDL. CHIEF JUDICIAL MAGISTRATE., MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
O.S. No. 363 of 2025

BETWEEN:
Deepak Ganesh Abyanaker & 2 Others ...Plaintiffs
And
The Tahsildar &All Concerned ...Defendants
To,
All Concerned ...Defendant No. 2

Dear Sir,
The general public notice is intimated that the above plaintiffs filed suit for declaration to declare plaintiffs i.e..1) Deepak Ganesh Abyankar S/o Late Ganesh Vinayak Abyankar, Aged about 74 years, Occ: Sr Citizen, R/o H.No. 3-6-638, Flat No. 104, Street No.-9, Himayath Nagar, Hyderabad, T.G. 500029. 2)Arun Ganesh Abyankar S/o Late Ganesh Vinayak Abyankar, Aged about 71 years, Occ: Sr Citizen, R/o H.No. 6-2-1018, Flat No. 203, Padma Plaza, New Boiguda, Secunderabad, Hyderabad, T.G. 500003. 3) Asha Date W/o Manoher, Aged about 75 Years years, Occ: Sr Citizen,R/o H.No. 80 ,Dhanvantri Nagar,Indore, Madya Pradesh-452012 as the legal heirs of Late Sudha Abyankar. When the matter is coming for consideration of I.A. No. 598 of 2025 amendment petition (O6 R17 Of C.P.C.), the Hon'ble Court was pleased to direct the Plaintiffs to issue service of notice through Paper Publication to you and posted the matter for appearance in I.A. No. 598 of 2025 on 03.12.2025 at 10.30 A.M. before the above hon'ble Court either in person or through your Counsel. If none of the parties appear on the above date the above court the matter will be heard as per law.
(By order of the Court)
N. NARESH
Advocate
Contact No. 9703654003


# బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

### జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి సునంద



**వనపర్తి ప్రతినిధి, నవంబర్28 (నినాదం) :** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి సునంద అన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా చింతల్ పేట్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి సునంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనేక దుష్పరిణామాలు జరుగుతాయన్నారు. బాల్య వివాహం చేసిన లేదా చేయడానికి ప్రయత్నించిన వారికి రెండు సంవత్సరాల కఠిన జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. బాల్య వివాహాల పట్ల విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలనే లక్ష్యంతో వివిధ పోటీలను నిర్వహించడం జరిగిందని చెప్పారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ కాంపిటీషన్, ఉపన్యాస పోటీలు, పాటల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వీటిలో గెలుపొందిన వారికి మొదటి, రెండవ బహుమతులు రూ.1000 రూ. 500 రూపాయలు శ్రీ చేతన్, గోపిచంద్, నాగరాజు, రామాంజి, అక్షయ, సుమయ, విష్ణు అనే విద్యార్థులకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలు శైలజ, డిఆర్డిఏ విభాగం నుండి వెంకటరావు, జిల్లా న్యాయ సేవా విభాగం నుండి శ్రీనివాసులు, రాజేందర్, సఖి కేంద్రం నిర్వాహకురాలు అరుణ, భరోసా కోఆర్డినేటర్ శివాని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుకా దేవి, బాలల సంరక్షణ అధికారి నరసింహ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, సిబ్బంది ధనలక్ష్మి, లత, విద్యుల్లత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో పాల్గొన్న 90 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం చివరిలో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు

# నిబంధనల ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం) :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎఫ్.ఏ.క్యూ ( ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ) నిబంధనల ప్రకారం మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ శుక్రవారం పానుగల్ మండల పరిధిలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రం, వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్ కు పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎఫ్.ఏ. క్యూ నిబంధనల ప్రకారం మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. అన్ని రిజిస్టర్లను సరిగా నిర్వహించాలని, కొనుగోలులో ముందుగా వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాగ్ చేయబడిన మిల్లుకు తరలించాలని ఆదేశించారు. ఆ తర్వాత కొత్తపేట గోడౌన్‌కు వెళ్లి, సీఎంఆర్ కింద మిల్లుల నుంచి డెలివరీ అయిన బియ్యం నిల్వలను పరిశీలించారు. నాణ్యత, నిల్వ విధానాలపై అధికారులకు సూచనలు చేశారు. అంతకు ముందు పానుగల్లు మార్కెట్ కమిటీ గోడౌన్‌ను సందర్శించి కొత్తగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి అందుబాటులో ఉన్న ఖాళీ స్థలం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ తోపాటు, పానుగల్ తహసీల్దార్, జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.


IN THE COURT OF THE HON'BLE 1st JR CIVIL JUDGE RR DIST AT: L.B. Nagar.
O.S. No. 869 of 2025

BETWEEN:
Smt. Voodepu Jayasree & another .....Plaintiffs
AND
Mr. Y.Amarsimha Reddy
All Concern ......Defendants
To,
All concerned.

NOTICE
Please take notice that the Plaintiffs filed the above case against Respondents and all concern to declare the Petitioners are successors and Legal Hairs of Late Manik Rao, who is died on 16/05/2019, and the above said matter is posted on 18/12/2025, for appearance, if anybody are having any objection(s) they are hereby directed to appear in person or through Counsel on above said date at 10.30 A.M. before above said Hon'ble Court, failing which the matter will be decided in your absence on merits.
(By order of the Court)
RAJEEV REDDY, K.
Advocate
Fl No.204,II F, MJK Apts
Barkatpura,
Hyderabad - 27
ph:9948628778
(Counsel for the Plaintiffs)


# 42 శాతం బీసీ రిజర్వేషన్‌పై బీఆర్ఎస్ బైక్ ర్యాలీ



**రాజేంద్రనగర్ నవంబర్ 28 ( నినాదం) :** మణికొండ మున్సిపల్ పరిధిలోని నేక్నంపూర్ ప్రభుత్వ పాఠశాల నుంచి అల్కాపూర్ చింత చెట్టు యోగా సర్కిల్ ఉప్పల్ గూడ ఎల్ఐసి కాలనీ ఆంధ్రా బ్యాంక్ మర్రిచెట్టు కూడలి మీదుగా పంచవటి కాలనీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించమని మణికొండ టిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళి పాళ్ల శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలకు 24 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ పేరుతో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అధికారం కొచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు 17 శాతానికి పరిమితం చేయడం విడ్డూరంగా ఉందని వారు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే విధంగా బీసీలు గట్టిగా బుద్ధి చెప్పాలని సంకల్ప బలంతో పనిచేయాలని ఆయన అన్నారు. మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి మణికొండ మున్సిపాలిటీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఉన్నతి కొరకు వారి అభ్యున్నతికై కాక్షించి విద్యాభివృద్ధికై అవిశ్రామంగా కృషి చేసిన మహనీయుడు అని ఆయనను కొనియాడరు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, బుధోలు బాబు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, విఠల్, మల్లేష్, భాను చందర్, సుమనళిని, మాల్యాద్రి నాయుడు, నరేష్, సంతోష్, ప్రవీణ్, తిరుపతి, శ్రీనివాస్ చారి, షాంలెట్ రేఖ, బిందు తది తర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నామినేషన్ ఉపసంహరణకు అభ్యర్థులపై ఒత్తిడి తేవొద్దు

### జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్28 (నినాదం) :** నామినేషన్ వేసిన అభ్యర్థులను బలవంతంగా ఉపసంహరణకు ఒత్తిడి చేయవద్దని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి చెప్పారు. వనపర్తి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల పరిశీలకులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి వివరిస్తూ జిల్లాలో ఎవరినైనా నామినేషన్ వేయనీయకుండా అడ్డుపడినా లేదా నామి నేషన్ వేసిన అభ్యర్థిని బలవంతంగా ఉపసంహరణ చేయించిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అధికారులతో ఒక స్పెషల్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఉపసంహరణ అనంతరం ఒకే ఒక నామినేషన్ మిగిలితే స్పెషల్ సెల్ ద్వారా విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ప్రజలు స్వచ్ఛం దంగా, సంతోషంగా తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసే విధం గా ప్రశాంత వాతావరణం కల్పించాలని, ఓటర్లకు ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా తమ వంతు సహకారం అందించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచ తప్పకుండా పాటించాలని సూచించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు యం. శ్రీనివాసులు మాట్లాడుతూ నామినేషన్ వేసే ముందు అభ్యర్థి పేరున ఒక కొత్త బ్యాంకు అకౌంట్ తెరవాలని, ఎన్నికల వ్యయం మొత్తం ఇతకౌంట్ ద్వారానే చేయాల్సి ఉంటుంద న్నారు. నామినేషన్ సమయంలో ఒక ఎక్స్పెండిచర్ బుక్ ఇవ్వడం జరుగుతుందని, అందులో ఎన్నికలకు చేసే ప్రతి ఖర్చును నమోదు చేసి 15 రోజులకు ఒకసారి మూడు పర్యాయాలు ఎక్స్పెండిచర్ నోడల్ అధికారికి చూపించి అందులో సంతకం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. 45 రోజుల్లో ఎన్నికల ఖర్చు పూర్తి వివరాలు బిల్లులు, ఓచర్లతో సహా లెక్క చూపించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఇవ్వని పక్షంలో గెలిచిన అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించడం, ఓడిన అభ్యర్థిని వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా బ్లాక్ లిస్టు లో పెట్టడం జరుగుతోందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5000 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలో సర్పంచికి పోటీ చేసిన అభ్యర్థి రూ. 2.5 లక్షల వరకు ఖర్చు చేయవచ్చని, అంతకన్నా తక్కువ జనాభా ఉంటే రూ. 1.5 లక్షల వరకు వ్యయ పరిమితి ఉందన్నారు. అదే వార్డు మెంబర్ అయితే 5 వేల జనాభా కంటే ఎక్కువ ఉంటే రూ. 50 వేలు, అంతకన్నా తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలో గరిష్టంగా రూ. 30 వేల వరకు మాత్రమే ఖర్చు చేసే విధంగా నిబంధనలు ఉన్నాయన్నారు. ఎన్నికల ఖర్చులు మొత్తం కొత్తగా తీసుకున్న బ్యాంకు అకౌంట్ నుండి మాత్రమే ఖర్చు చేయాలని, రూ. 5 వేల రూపాయలు అంతకన్నా తక్కువ ఖర్చులు చేస్తే నగదు రూపంలో చేయవచ్చని, అంతకన్నా ఎక్కువ ఖర్చు చేస్తే చెక్కు రూపంలో లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో లావాదేవీలు జరపాల్సి ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి రఘుపతి రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి నుంచి పెద్దిరాజు, ఏఐఎంఐఎం నుండి ఎం.ఏ. రహీం, టిడిపి నుంచి బాలరాజు, బీఎస్పీ నుండి ఎల్లస్వామి, కాంగ్రెస్ నుంచి రాజేందర్, సిపిఎం నుండి పరమేశ్వర చారి, బిఆర్ఎస్ నుంచి సయ్యద్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# నాలల విస్తరణతో వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం

### పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** నాలల విస్తరణతో వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారమవుతుందని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని గఫుర్ నగర్ కాలనీ లో గఫుర్ నగర్ కాలనీ జంక్షన్ నుండి దుర్గం చెరువు వరకు రూ. 11 కోట్ల 55 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న వరద నీటి కాలువ నిర్మాణం పనులను డీసీ ప్రశాంతితో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కప్పుడు వరదలు వస్తే కంటి మీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళనతో ఇబ్బందులకు గురయ్యేవారని, కానీ నేడు సమస్య లేకుండా, మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నాలల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించిందని, ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రాధాన్యతలో విస్తరణ పనులు చేపట్టాలన్నారు. నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలన్నారు. నాలల విస్తరణ పనులు సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండా పనులు చేపట్టాలని, ప్రధాన రహదారులపై పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలన్నారు. నాలల విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదన్నారు. నాల విస్తరణ పనులు పై అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. నాలల విస్తరణపై ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తప్పకుండా పరిష్కరిస్తామని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డి పి అధికారులు, డిఈ ధీరజ్ నాయకులు గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కేవీ రావు, హరి కృష్ణ, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మత్స్యకారుల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గం చెరువులో మత్స్య శాఖ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో, ప్రభుత్వం తరపున 100 శాతం సబ్సిడీపై 1,50,000 చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేసిన టీఎస్ ఎఫ్.సి.ఓ.ఎఫ్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మత్స్య శాఖ రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ ఖదీర్, డిప్యూటీ డైరెక్టర్ పూర్ణిమ, శేరిలింగంపల్లి డీసీ ప్రశాంతితో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చెరువులోకి వదిలారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ మత్స్య శాఖ రంగారెడ్డి జిల్లా ప్రభుత్వం తరపున ఉచితంగా 100 శాతం సబ్సిడీపై పంపిణీ చేసిన చేప పిల్లలను దుర్గం చెరువులో విడుదల చేయడం జరిగినదని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పంపిణీ చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు ఒక వరమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సంపద పెరగడానికి ఎంతగానో కృషి చేస్తున్నారని, మత్స్యకారులకు రాయితీపై వాహనాలు, వలలు, తెప్పలు, ఇతర సామాగ్రిని సబ్సిడీపై అందజేస్తున్నారని అన్నారు. నీలి విప్లవం సాధనలో భాగంగా నీలి తెలంగాణ సాధనకై ముందుకు అడుగులు వేయడానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. దానిలో భాగంగా ఉచిత చేపలు పంపిణి చేసి మత్స్య కారులను ఆదుకుంటుందని, మత్స్య కారుల జీవితాల్లో వెలుగును నింపుతున్నారని అన్నారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో సొసైటీల్లో ఉన్న మత్స్యకారులకు చేపలు పట్టుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాయదుర్గం ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ ప్రెసిడెంట్ సురేందర్ కుమార్, సభ్యులు శ్రీశైలం, నరేందర్, అశోక్, సురేష్, వీర స్వామి, విరస్వామి, భిక్షపతి, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్ స్వచ్ఛ తెలంగాణ జర్నలిస్ట్ సాయిలు మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పరామర్శించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్**

– కుత్బుల్లాపూర్, నినాదం




बैंक ऑफ़ बड़ौदा
Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
ప్రాంతీయ కార్యాలయం: 3-6-262/6, 3వ అంతస్తు, తిరుమల ఎస్టేట్, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029

**బంగారం వేలము ప్రకటన**

దిగువ తెలిపిన రుణ గ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా, మీ మీ లోన్ ఖాతాలలో గల బకాయిలను సకాలంలో చెల్లించడంలో మీరు విఫలమయ్యారు. ఈ విషయమై రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు పంపిన నోటీసులు బట్వాడా కాకుండా బ్యాంకుకు తిరిగి వచ్చాయి. కనుక మీరు మీ రుణ ఖాతాలలోని బకాయిలు మరియు ఇతర సంబంధిత ఛార్జీలను తక్షణమే చెల్లించి, తాకట్టు పెట్టిన భద్రతా ఆస్తులను 15.12.2025 (తేది)న లేదా ఆలోగా విడిపించుకోవలసిందిగా విజ్ఞప్తి. తదుపరి ఎటువంటి నోటీసు లేకుండా, బ్యాంకు విచక్షణ మేరకు నిర్దేశించిన తేది 16.12.2025న (ఉ. 11.00 గం॥లకు) లేదా ఆ తరువాత ఏదైనా అనుకూలమైన తేదీన బ్యాంకు కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం ద్వారా ఆ భద్రతా ఆస్తులను రుణగ్రహీతల యొక్క ఖర్చులపై విక్రయించడం జరుగుతుందని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణము తేది | రుణము నంబరు | రుణగ్రహీత పేరు మరియు చిరునామా | వేలం ప్రదేశం (బ్రాంచ్ చిరునామా మరియు సంప్రదించు నెం.) |
|---|---|---|---|---|
| 1. | 07-10-2023 | 83260600002351 | గౌసోద్దీన్ మొహమ్మద్, నివాసం: 3 66, పడకల్, మహబూబ్‌నగర్, తాలకొండపల్లె, తెలంగాణ 509408. | అమీర్‌పేట్ బ్రాంచ్ ఇంటి నెం. 6-3-853/1, షాప్ నెం. 6 మరియు 7, మెరిడియన్ ప్లాజా, అమీర్‌పేట్, హైదరాబాద్-500016. సంప్రదించు నెం. 9600462448, VJAMEE@bankofbaroda.com |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఏలూరు జిల్లా, భీమడోలు సబ్ రిజిస్ట్రీ, ద్వారక తిరుమల మండలం, ఎం. నాగులపల్లి గ్రామం, ఆర్ఎస్ నెం. 244-1, 5వ బ్లాక్, 178.9/10 చ॥గ॥లు లేదా 150 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములో ఆర్‌సిసి భవనము డి.నెం. 5-124 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు - 23 అడుగులు, దక్షిణం: కనుమోలు శ్రీనివాస్ రావుకు చెందిన స్థలం - 70 అడుగులు, పడమర: జీఎన్‌టి రోడ్డు - 23 అడుగులు, ఉత్తరం: మండెల్లికి లక్ష్మి చెందిన స్థలం - 70 అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దుల స్థలంలో 178.9/10 చ॥గ॥లు లేదా 150 చ॥మీ॥లోని ఆర్‌సిసి భవనము డోర్ నెం. 5-124, ఆస్బెస్టాస్ షీట్ షెడ్, బాత్రూమ్, తలుపులు, డోర్‌వేస్, కప్‌బోర్డ్‌లు, బాత్రూమ్‌లు, కరెంట్ సర్వీస్ నెం. 980, 1570 మొదలైన వాటితో పాటు మీటర్లు, అన్ని సాధారణ మరియు సౌలభ్య హక్కులతో పాటు. | | |
| 8 | **1. శ్రీ కొరుపోలు రవి ....రుణగ్రహీత, 2. శ్రీ అల్లు రాణి ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 1-25, దొప్పెర్ల, అచ్యుతాపురం, దొప్పెర్ల గ్రామం, విశాఖపట్నం - 531021. **రుణ ఖాతా నెంలు. AP/VKP/VSKP/A000000480.** | 22-08-2025 రూ. 8,87,607/- | 22.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** యలమంచిలి ఎస్.ఆర్.ఓ. పరిధి, అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం, దొప్పెర్ల గ్రామం, జిఆర్. మెట్లు సర్వే నెం. 149-1సితో కవర్‌చేయబడి 289.12 చ॥గ॥లు లేదా 241.741 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో 508 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి స్లాబ్ గృహము డోర్ నెం. 1-25, అసెస్‌మెంట్ నెం. 25 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రెడ్డి జంగీలు స్థలం, దక్షిణం: కార్యనిర్వాహకుల స్థలం, అనగా, కొరుప్రోలు వెంకటరావు, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: కొరుపోలు పోతునాయుడు ఇల్లు. | | |
| 9 | **1. శ్రీ కిల్లాడ సోమ్ శేఖర్ ....రుణగ్రహీత, 2. శ్రీ కిల్లాడ రమణమూర్తి ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ కిల్లాడ భవానీ,** నివాసం: డి.నెం. 1-64, సింగరవరం గ్రామం, తాళ్లపాలెం, కాసింకోట, ఆంధ్రప్రదేశ్ - 531031. **రుణ ఖాతా నెంలు. AP/VKP/VSKP/A000000371.** | 22-08-2025 రూ. 5,17,232/- | 22.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్.ఆర్.ఓ అనకాపల్లి పరిధి, విశాఖపట్నం జిల్లా, కాశింకోట మండలం, జి. భీమవరం గ్రామ పంచాయతీ, సింగవరం గ్రామంలో ఉన్న సర్వే నెం. 32లో 200.222 చ॥గ॥లు లేదా 167.141 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో 1089 చ॥అ॥లలో నిర్మించబడిన ఆర్.సి.సి. స్లాబ్ గృహము డోర్ నెం. 1-64, అసెస్‌మెంట్ నెం. 415 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇసారపు బాబూరావ్ కు చెందిన ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు, పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: కొండూరు దేముడు ఆస్తి. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 29-11-2025 (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# దిత్వా తుఫాన్‌తో అప్రమత్తం

**కలెక్టర్లు, ఎస్పీలకు హోంమంత్రి ఆదేశం**



**అమరావతి, నవంబర్28(నినాదం):** 'దిత్వా' తుపాను నేపథ్యంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ప్రభావం ఎక్కువగా చూపే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు. శని, ఆదివారాల్లో వచ్చే భారీవర్షాలతో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని సూచించారు. ప్రమాదకరమైన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని తెలిపారు. జిల్లాలు, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో 'దిత్వా' తుపాన్ ఏర్పడింది. ప్రస్తుతానికి ఇది ట్రింకోమలీకి 80 కి.మీ, పుదుచ్చేరికి 480 కి.మీ, చెన్నైకి 580 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటల్లో 8 కి.మీ వేగంతో తుపాన్ కదిలింది. ఆదివారానికి నైరుతి బంగాళాఖాతం ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరుకునే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. దిత్వా తుపాన్ ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురవనున్నాయి. దిత్వా తుపాన్ ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవనున్నాయి. శని, ఆది, సోమవారాల్లో కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. శనివారం నాడు నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అతి భారీ వర్షాలు.. శ్రీసత్యసాయి, అనంతపురం, కడప, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు భారీ వర్ష సూచన ఉంది. ఆదివారం, సోమవారాల్లో కూడా కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# అభివృద్ధి కనిపించేలా కూటమి కృషి

**ఆర్థిక సంస్థలు ఒకేచోటకు రావడం శుభపరిణామం**

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి**



**అమరావతి, నవంబర్28 (నినాదం):** పరుగులు తీస్తున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్టిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శుభసూచికం అన్నారు. బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉండటం అరుదు. అది అమరావతి సాధించింది. ఈ కేంద్ర కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం ఆర్థికంగా అందరికీ ప్రయోజనం కూడా అని అన్నారు. రూ.1334 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. బ్యాంకులు వేస్తున్న ఈ పునాదులు అమరావతి ఆర్థిక భవిష్యత్ నిర్మాణానికి కీలకం. సీఎం చంద్రబాబుపై ఉన్న విశ్వాసంతో రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారని గుర్తు చేశారు. అమరావతి పునర్నిర్మాణం కోసం, పోలవరం కోసం, స్టీల్ ప్లాంట్ కోసం నిధులు ఇచ్చి సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ను అడుగడుగునా ఆదుకుంటున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రికి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజధాని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# రైతుల త్యాగం.. అమరావతి

**వైసిపి విధ్వంసక ధోరణితో రైతుల మృతి**
**విశాఖ ప్యాలెస్ కట్టుకుని ఊరేగాలనుకున్న జగన్**
**మూడు రాజధానుల డ్రామాతో**
**ఒక్క ఇటుకా పేర్చలేదు**
**కార్యక్రమంలో మంత్రి లోకేశ్ విమర్శలు**



**అమరావతి, నవంబర్28(నినాదం):** దేవతల రాజధాని.. రైతుల త్యాగం.. అమరావతి అని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో బ్యాంకుల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేయాలని చూసిందని ఆరోపించారు. మూడు రాజధానులని చెప్పి ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శించారు. ఒక్క వ్యక్తి నివాసానికి రూ.700 కోట్లు పెట్టి విశాఖలో ప్యాలెస్ కట్టారని ఎద్దేవా చేశారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జై అమరావతి నినాదంతో ముందుకెళ్లామన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని అని ఆనాడు పోరాటం చేశామన్నారు. జై అమరావతి అన్నందుకు రైతులపై కేసులు పెట్టారు అని తెలిపారు. 1631 రోజులు అమరావతి ఉద్యమం నడిచింది. 270 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం చూశాం. సుమారుగా 3 వేల మంది రైతులపై ఆనాడు కేసులు పెట్టారు. రాజధాని కోసం స్వచ్ఛందంగా రైతులు భూములు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి పనులు వేగంగా సాగుతున్నాయి. స్త్రీ శక్తి అంటే నాకు గుర్తొచ్చే మొదటి వ్యక్తి నిర్మలా సీతారామన్. ఆమె పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులకు సరైన సమాధానం చెబుతారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. ఆమె జీవితం మనకు ఒక పాఠం అని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులు పునఃప్రారంభించి జెట్ స్పీడ్ లో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సింప్లిసిటీకి హ్యాట్సాఫ్ మంగళగిరి చేనేత వస్త్రాలను ధరించి ప్రమోట్ చేసినందుకు ఆమెకు ధన్యవాదాలు. ఏపీ ఏ సాయం కోరినా ఆర్థిక మంత్రి సహకారం అందిస్తున్నారు. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వటంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కూడా ఆదుకున్నారు. భారత్ లో అతిపెద్ద డేటా సెంటర్ గూగుల్ విశాఖకు వస్తోంది. దీనికి అండగా ఆమె నిలిచారు. 15 బ్యాంకులు, బీమా కంపెనీలు రూ.1334 కోట్లతో తమ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. రాజధానిలోని ÷నాన్షియల్ డిస్టిక్ట్ లోని బ్యాంక్ స్ట్రీట్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా లావాదేవీలకు ఈ కార్యాలయాలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు.

# ఐసియూలో ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్

**అమ్మలాగే ఆర్థిక మంత్రి అవసరం మేరకు కేటాయింపులు**

**ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**

**అమరావతి, నవంబర్28(నినాదం):** రాజధాని బ్యాంకుల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..గత పాలకుల వల్ల ఐసీయూలో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకునేందుకు కేంద్రం ఆక్సిజన్ అందించిందన్నారు. దీనికి రాష్ట్ర ప్రజల తరపున కేంద్రానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాం. బ్యాంకుల ప్రధాన కార్యాలయాలతో దేశ ఆర్థిక వ్యవస్థ అంతా ఏపీకి వచ్చినట్టు ఉంది. ఆర్థిక వనరుల విషయంలో ఆమె కాస్త కఠినంగానే ఉంటారు. మన ఇంట్లో అమ్మలాగే ఎప్పుడు ఏది అవసరమో, అప్పుడే నిధులు ఇస్తారు. ఇంత పెద్ద భారతదేశంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను నిర్వహించటం మాటలు కాదు. మా రాజకీయ హెడ్ మాస్టర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఫలితాలు సాధించే విషయంలో కఠినంగానే ఉంటారు. అందుకే ప్రతిఫలాలు ప్రజలకు అందిస్తున్నారని పయ్యావుల అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఇంధనం-ధనమే. వందేభారత్ రైళ్లు, డిఫెన్స్ సెక్టార్, విద్య, వైద్య రంగాల్లో నిధుల కేటాయింపు పెరుగుతోంది. దేశం గుర్తు పెట్టుకునేలా కేంద్ర ఆర్థిక మంత్రి సేవలు అందిస్తున్నారు. జీఎస్టీ సంస్కరణల ప్రకటించినప్పుడు అత్యంత వేగంగా దానిని దేశవ్యాప్తంగా అమలు చేయటం ఆశ్చర్యపరిచింది. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి, విశాఖ ఉక్కుకు ఆర్థిక సహకారం కేంద్రం అందిస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ 8 మార్లు ఆర్థిక మంత్రిగా బడ్జెట్లు ప్రవేశపెట్టిన చరిత్ర సాధించారు నిర్మలా సీతారామన్. పబ్లిక్ సెక్టార్ బ్యాంకులను విలీనం చేసి ఖాయిలా ప్రమాదం నుంచి వాటిని కాపాడారు ఆమె. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారికి నిర్మలాసీతారామన్ స్ఫూర్తి. 34 వేల ఎకరాలను రైతులు రాజధాని కోసం త్యాగం చేశారు. అమరావతి అంటే ఆంధ్రుల ఆత్మవిశ్వాసం, రాష్ట్ర భవిష్యత్ కల అన్నారు. రాజధానిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేసారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ , ముఖ్యమంత్రి చంద్రబాబు. మొత్తం 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేసారు. ఆయా బ్యాంకుల చైర్మన్లు, సీఎండీలు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# రాజధాని కోసం మరో 16వేల ఎకరాలు

**ఎపి కేబినేట్ భేటీలో నిర్ణయం**

**రైతుల అనుమతితోనే సేకరిస్తామన్న మంత్రి నారాయణ**



**అమరావతి, నవంబర్28(నినాదం):** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్ చేపట్టాలని రాష్ట్ర కేబినేట్‌లో ఆమోదం తెలిపింది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినేట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వివిధ అవసరాలు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ దశలో మరో16 వేల ఎకరాల సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ప్రక్రియపై ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. మొదటి దశలో ప్రభుత్వ భూమి16 వేల ఎకరాలు సీఆర్డీఏకు ప్రభుత్వం అప్పగించింది. రాజధాని అమరావతి కోసం మొత్తం 50 వేల ఎకరాలు రైతుల నుంచి భూ సమీకరణ చేపట్టాలని ప్రభుత్వం భావించింది. మొదటి దశలో రైతుల నుంచి 34 వేల ఎకరాల సమీకరణ.. రెండో దశలో మరో 16 వేల ఎకరాలపై కసరత్తు చేస్తోంది. త్వరలో ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను సీఆర్డీఏ విడుదల చేయనుంది. మొత్తం ప్రభుత్వ భూమి, రైతుల వద్ద నుంచి తీసుకున్న భూమితో కలిపి 74 వేల ఎకరాలలో రాజధాని నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టనుంది. రెండో విడత భూ సమీకరణకు సంబంధించి 7 గ్రామాల్లో భూ సేకరణ చేయనుంది. వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు, ఎంద్రాయిలో 2,166 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, వడ్డమానులో 1,913 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాల భూ సమీకరణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ అసైన్డ్ భూములతో కలిపి మొత్తం 20, 494 ఎకరాల భూ సేకరణ ద్వారా సీఆర్డీఏ తీసుకోనుంది. రాజధాని విస్తరణలో భాగంగానే మలిదశ భూ సమీకరణ చేపడుతున్నామని మంత్రి నారాయణ తెలిపారు. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రైల్వే స్టేషన్, స్పోర్ట్స్ సిటీ, విమానాశ్రయం, స్మార్ట్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్‌కు 16,666 ఎకరాలు సమీకరిస్తున్నట్టు చెప్పారు. ఒలింపిక్స్ నిర్వహించే స్థాయిలో అంతర్జాతీయ క్రీడానగరం నిర్మిస్తామని తెలిపారు. రైతుల అంగీకారంతోనే భూ సమీకరణ చేస్తామని స్పష్టం చేశారు. 5వేల ఎకరాల్లో విమానాశ్రయం నిర్మించనున్నట్టు వివరించారు. గతంలో ఇచ్చిన ప్రయోజనాలనే రైతులకు అందిస్తామని అన్నారు. కొండప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూమి కూడా తీసుకుంటామన్నారు. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మిస్తామన్నారు. అమరావతి రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్టు నారాయణ తెలిపారు.

# డిప్యూటీ సిఎం రాజోలు పర్యటనలో అపరిచిత వ్యక్తి

**అపరిచిత వ్యక్తి వైకాపా నేతగా గుర్తింపు**

**అమరావతి, నవంబర్28(నినాదం):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంలో ఒక అపరిచిత వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్‌కు చేరువలో సంచరించినట్లు తెలుస్తోంది. ఆ రోజు శంకరగుప్తం డ్రయిన్ మూలంగా దెబ్బతిన్న కొబ్బరి తోటలు పరిశీలిస్తున్న సమయంలో, అధికారులతో సంభాషిస్తున్న సందర్భంలో, ఆ తర్వాత కార్యక్రమంలో సదరు వ్యక్తి పవన్ కల్యాణ్‌కు సమీపంలో సంచరించారు. అతడు రాజోలు నియోజకవర్గం లోని వైకాపా కార్యకర్త అని డిప్యూటీ సీఎం కార్యాలయానికి సమాచారం అందింది. దీంతో అధికారులు అతని వ్యవహార శైలి, కదలికపై అనుమానం వ్యక్తం చేస్తూ.. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అతడి కదలికలు, కార్యక్రమానికి జారీ చేసిన పాస్ అతడికి చేరడంపై సందేహాలను ఎస్పీకి వివరించారు. వెంటనే విచారణ చేపట్టి.. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# పత్తి రైతులపై నిబంధనల కత్తి !

సంపాదకీయం

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు చిత్తవుతున్నారు. రైతులు ఆనందంగా తమ పంటలను అమ్ముకున్నా మన్న భరోసాలో లేరు. ధాన్యం ఏదైనా దైన్యంగానే గడుపుతున్నారు. ముఖ్యంగా తెల్ల బంగారం పండిస్తున్న రైతులు తెల్లమొహం వేయాల్సి వస్తోంది. పత్తి కొనుగోలులో రైతులకు సిసిఐ నిబంధనలు తీవ్ర ప్రతిబంధకం గా మారాయి.అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నాకు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. దీని ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెల వెలబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నాయి. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం రైతుల నడ్డి విరుస్తోంది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పంటలను తగులబెడుతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. పత్తి విక్రయానికి అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇ`క్రాప్‌లో నమోదు నమోదై ఉండాలి. దీంతోపాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి. సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీప కొనుగోలు కేంద్రంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకొని వెళ్లాలి. ఎనిమిది శాతం నుంచి 12 శాతం తేమ ఉంటే మూడు కేజీలు తరుగు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. 12 శాతం మించి తేమ ఉంటే కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎకరాకు ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనాలన్న నిబంధన రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఎకరాకు గరిష్టంగా 12 నుంచి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చే అవకాశం ఉండగా, మొత్తం దిగుబడిలో సగం కొనుగోలు చేస్తే మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ శాతం ఎనిమిది నుంచి 12 శాతం వరకు ఉన్నా కనీస మద్దతు ధర రూ.8,110 ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. అంతే కంటే ఎక్కువగా తేమ శాతం ఉంటే కొనుగోలు చేయడం లేదు. ఆరబెట్టి తీసుకురావాలని అధికారులు తెగేసి చెప్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు ప్రస్తుతం మంచు కురుస్తున్నందున 15 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేదని చెప్తున్నారు. పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలనే నిబంధనను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇలా రైతన్నలను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలతో మభ్య పెట్టడం తప్ప క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదు.. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండిరచి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనేవారు కరువు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులుచిత్తవుతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి, అటు కేందప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి కారణంగా పత్తి రైతు పరిస్థితి అగమ్మగోచరంగా తయారయ్యింది. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. గతేడాది మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మాత్రం ఎలా చెల్లిస్తాడని రైతులు వాపోతున్నారు. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల పక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడిరది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగపడిరది. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించకుండా కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు. ఈ క్రమంలో దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం కారణంగా పత్తి పండిరఏ రైతులకు శరాఘాతంగా మారింది. దీనిపై కేంద్రం వెంటనే స్పందించి, దేవీయంగా పత్తి రైతులను ప్రోత్సహించాల్సి ఉంది.

# భారత యూనియన్లో విలీనానికి నైజాం విముఖత

**నిజాం నిరంకుల పాలనపై ప్రజల తిరుగుబాటు...**
**నవంబర్ 29న యథాతథ ఒప్పందం...**
**హైదరాబాద్ విమోచన నేపథ్యం**

1947 నవంబర్ 29 తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. హైదరాబాద్ రాష్ట్రంలో స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న స్థితే కొనసాగాలని నిజాం – భారత ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరిన రోజు. ఈ దిన పూర్వాపరాలు ఒక్కసారి మననం చేసుకునే చిరు ప్రయత్నం ఇది. యావత్ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా, నైజాం పాలిత హైదరాబాద్ రాజ్యానికి మాత్రం స్వాతంత్ర్యం రాలేదు.



దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశవ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండేవి. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇస్తూనే... సంస్థానాలు ఇండియాలో కలవాలో లేదో నిర్ణయించుకునే అవకాశం సదరు పాలకులకే ఇచ్చారు. ఫలితంగా... మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరాబాద్ (నైజాం). ఆ పరిస్థితుల్లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధ పెట్టి... జునాఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణకాండకు తెగబడ్డారు. స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 13 నెలలపాటూ... తెలంగాణ ప్రజలు చూడని నరకం లేదు. కనీసం తినడానికి తిండి, తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేశారు.

పొట్ట కూటికోసం వర్తక వ్యాపారాలకై వచ్చిన శ్వేత జాతీయులు , రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో సమస్త భారతావనిని అంతర్భాగం చేసుకోగా, ఎన్నో సుదీర్ఘ పోరాటాలు, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించినా, నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ ప్రాంతం స్వతంత్రం కావడానికి సంవత్సరంకు పైగా సమయం పట్టింది. 1724–1948 మధ్యకాలం 224 సంవత్సరాల పాటు 8 తెలంగాణ జిల్లాలు, 5 మరట్వాడా జిల్లాలు, 3 కర్ణాటక జిల్లాలతో కలిపి 16 జిల్లాల హైదరాబాద్ రాష్ట్రం మూడు భాషలతో కొనసాగింది. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పరిపాలనా చివరి అంకంలో ఖాసిం రజ్వీ నేతృత్వంలో రజాకార్ల దళాల దురాగతాలు సహించరానివైనాయి. ఉద్యమ కారులను గురి చేసిన క్రూరాతిక్రూర అమానుష చిత్రహింసలకు హద్దులు లేకుండా పోయాయి. 90 రకాల పన్నుల విధింపే కాకుండా తమ పలుకు బడిలోని ప్రజలను బానిసలుగా చూస్తూ , వెట్టి చాకిరీలు చేయించు కున్నారు . ప్రజల సొమ్ముతో జల్సాలు చేసు కున్నారు. ఎదిరిస్తే కాల్చి చంపారు. మత మార్పిడులు బలవంతంగా చేశారు. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయలను అణచి వేశారు. స్థానీయ భాషలను, అనాదిగా ఉన్న సంప్రదాయాలను హీనంగా చూశారంటే తెలుగు వారి దుర్గతి స్పష్టమవుతుంది. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో ఆర్యసమాజ్, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటాలు, కవులు, రచయితలు తమతమ పాత్రలు నిర్వహించి, నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యానికి కృషి సల్పారు. నల్గొండలో పురుడు పోసుకున్న నిజాం వ్యతిరేక పోరాటం రాజ్యం అంతటా విస్తరించింది. రావి నారాయణ రెడ్డి, చంద్ర రాజేశ్వరరావు , మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, బొమ్మగాని ధర్మభిక్షం, మాడపాటి హన్మంతరావు , సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ నారాయణరావు, దాశరథి, షోయబుల్లా ఖాన్, అనభేరి ప్రభాకర్ రావు, జమలాపురం కేశవ రావు, లక్ష్మీనర్సయ్య, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, దొడ్డి కొమురయ్య, కోదాడ నారాయణరావు , బెల్లం నాగయ్య, సింగిరెడ్డి భూపతిరెడ్డి, రాంజీగోండు, కొమురం భీం, రఘునాధరావు కాచే , అలుగు వీరమ్మ, కిషన్ మోదాని, లక్క కిష్టయ్య, బత్తిని మొగిలయ్య, కాటం లక్ష్మీ నారాయణ, మర్రి చెన్నారెడ్డి, వందే మాతరం రాంచందర్ రావు , కర్నె వెంకట కేశవులు ఒక్కరేమిటి... వివిధ పోరాట మార్గాలలో, ఎందరో త్యాగధనులు తమతమ పాత్రలను పోషించి, ప్రాణాలను ఫణంగా పెట్టారు. నారాయణరావు పవార్, శంశా బాద్ గంగారామ్ తో కలిసి ఏకంగా నిజాం పైనే బాంబులు విసిరి సంచలనం సృష్టించారు. దాశరథి కారాగారంలో గోడలపై నిజాం వ్యతిరేక కవితలు రాశారు. కాళోజి, సుద్దాల హనుమంతు, యాదగిరి లక్ష్మీనారాయణ లాంటి వారు జన బాహుళ్య కవితలల్లారు. ఇలా నిజాం వ్యతిరేక పోరాటాలు వివిధ రూపాల్లో ఉద్ధృతం అయిన వేళ . . .రజాకార్ల ఆగడాలు భారత ప్రభుత్వానికి, నిజాంకు మధ్య జరిగిన అన్ని చర్చలూ విఫలమయ్యాయి. భారత దేశంలో విలీనానికి నిజాం అంగీకరించలేదు. రజాకార్ల ఆగడాలు మితిమీరి పోయాయి. మరోవైపు కమ్యూనిస్టుల సాయుధ పోరాటం సాగుతోంది. హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా నైనా , లేక పాకిస్తాన్లో అంతర్భాగంగా నైనా ఉండాలని నిజాం ప్రయత్నిస్తూ, ఐక్య రాజ్య సమితికి నిజాం, భారతదేశంపై ఫిర్యాదు చేయడానికి దూతలను సైతం పంపాడు. పోరాటానికి దేశాల నుండి ఆయుధ సంపత్తిని పొందే కృషి సల్పారు.

1946 – 1948ల మధ్య హైదరాబాదు రాజ్యంలో నెలకొన్న పరిస్థితులు అత్యంత ఉద్రిక్తమైనవి. హైదరాబాదుకు స్వతంత్ర ప్రతిపత్తి కావాలని ఆశిస్తూ, దాన్ని ప్రత్యేక దేశంగా గుర్తించాలని నిజాం ప్రతిపాదించాడు. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సైనిక విభాగమైన రజాకార్లకు చెందిన ఖాసిం రజ్వి రంగంలోకి దిగడం దానివల్లనే జరిగింది.

యథాతథ స్థితికి ఒప్పందం...

వాస్తవ పరిస్థితిని నిజాం రాజుకు అర్థమయ్యేలా చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించి, 1947 నవంబర్ 29న యథాతథ స్థితి ఒప్పందం కుదిరింది. 1947 ఆగష్టు 15కు పూర్వపు పరిస్థితికి ఒక సంవత్సరం పాటు కట్టుబడి ఉండాలనేది ఈ ఒప్పంద సారాంశం. నవాబు స్వయంగా ఢిల్లీకి వెళ్లి సర్దార్ పటేల్‌ను కలిసి, 1947 నవంబర్ 29వ యథాతథ ఒప్పందంపై మౌంట్‌బాటన్ నిజాం నవాబు సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా హైదరాబాదులో భారత్ తరపున ఏజంట్ జనరల్‌గా కె.ఎం.మున్షీ నియమితుడయ్యాడు.

అయినా నైజాం, ఆయన నియమిత సైన్యం ఆగడాలు ఆగలేదు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ఆదివాసీలు ఏకమై ఎదురు తిరిగారు. ఎంతో మంది ఉద్యమ నేతలు, కళాకారులు... అందరూ తమ ప్రాణాలు ఫణంగా పెట్టారు. ఉద్యమం అత్యంత తీవ్ర స్థితికి చేరిన స్థితిలో, కేంద్ర ప్రభుత్వం నిజాం సంస్థాన్ని ఇండియాలో కలిపేయమని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కి సూచించగా,

ఈ క్రమంలోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో " పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. జనరల్ జె. ఎన్. చౌదరి నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13 న సైనిక చర్య ప్రారంభమైంది. భారత సైన్యం విడివడి విజయవాడ, బీదర్ వైపుల నుండి నలు వైపులా ముట్టడికి ముందుకు సాగాయి. ఓటమిని తప్పించుకో లేని నిజాం, దిక్కు తోచక, లేక్ వ్యూ అతిథి గృహంలో ఉన్న భారత ఏజెంట్ మున్షీని కలిసి, లొంగు బాటు నిర్ణయాన్ని ప్రకటించాడు. బొల్లారం వద్ద నిజాం, సర్దార్ పటేల్ ముందు తలవంచి, లొంగి పోవడంతో, సైనిక చర్య సెప్టెంబర్ 17 న సఫలీకృతమైంది. తద్వారా హైదరాబాద్ రాజ్యం, భారత యూనియన్లో విలీనమైంది. నిజాం ప్రధాన మంత్రి లాయక్ అలీని తొలగించి, ఖాన్ రజ్వీని ఖైదు చేశారు. తర్వాత లాయక్, రజ్వీ పాకిస్తాన్ పారి పోయారు. శాసన సభ రద్దు చేయబడి సెప్టెంబర్ 18న సైనిక చర్యను సఫలం చేసిన జే. ఎన్. చౌదరి, సైనిక గవర్నర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు . ఎం. కె. వెల్లోడి ముఖ్యమంత్రి గా, నియుక్తు లైనారు. 1956 ఏప్రిల్ 1న నిజాంకు , భారత ప్రభుత్వానికి ఒప్పందం కుదిరి, నిజాంకు ఏడాదికి పన్నులు లేకుండా, యాభై లక్షల రూపాయల భరణం చెల్లింపు కు, ప్రపంచంలో నిజాం ఎక్కడికి వెళ్ళినా హైదరాబాద్ పూర్వపు రాజుగా బిరుదులు కొనసాగింప బడేందుకు, ప్రభుత్వం అంగీకరించింది. అలా 1956 అక్టోబర్ 31 వరకు నిజాం రాజ్ ప్రముఖ్ గా కొనసాగారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**



# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు డిమాండ్

**కామారెడ్డి పర్యటనలో జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్**

**కామారెడ్డి, నినాదం:**
కామారెడ్డిలో తెలంగాణ జాగృతి కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈక్రమంలో నిరసన చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్‌రోకో నిర్వహించారు. కవిత పట్టాలపై బైఠాయించి ఆందోళన చేశారు. కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగి ఆమె చేతికి స్వల్ప గాయమైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శుక్రవారంకామారెడ్డిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డిలో కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రైలు రోకో నిర్వహించారు. ఆమెతో పాటు తెలంగాణ జాగృతి నాయకులు రైలు పట్టాలపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కవితను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. అనంతరం వారు ట్రాక్‌పై కూర్చొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు అప్రమత్తమైన కామారెడ్డి పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందితో కలిసి జాగృతి నేతలను అక్కడ నుంచి తప్పించే ప్రయత్నం చేస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో కవితను అరెస్ట్ చేశారు. ఈ పెనుగులాటలో కవిత చేతికి స్వల్ప గాయమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 17 శాతం రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లడం దారుణమన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీలు అడ్డుకుంటూ కుట్రలు చేస్తున్నాయని కవిత ఆరోపించారు. ఇకపోతే కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ఒరిగిందేమీ లేదని విమర్శలు చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూడికతీతను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజాంసాగర్ టూరిజం, కౌలాస్ కోట ఓ స్పాట్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. మొంథా తుఫానుతో జిల్లాలో పత్తి రైతులు నష్టపోయారని చెప్పుకొచ్చారు. జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జిన్నింగ్ మిల్ కోసం జాగృతి పోరాటం చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పేరుతో డబ్బులు తీసుకోవద్దని సూచించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల్లో యువత ముందుకు వచ్చి ఆయా సమస్యలపై పార్టీలను ప్రశ్నించాలని సూచించారు. రోడ్ల కోసం ఆందోళన చేస్తుంటే జుక్కల్ ఎమ్మెల్యే యువకుల మీద కేసులు పెట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. యువతపై నమోదైన కేసులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 317 జీవోతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సర్కార్ వెంటనే ఉద్యోగులను తిరిగి స్వస్థలాలకు పంపించాలని సూచించారు. గొర్రెల కోసం డీడీలు కట్టి చాలా మంది అప్పుల పాలయ్యారని పేర్కొన్నారు. అర్హులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. ఆటోవాళ్లకు వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు.



# యంగ్ ఇండియా స్కూల్స్ కాదు

**ఎక్స్ వేదికగా హరీష్ రావు డిమాండ్**

హైదరాబాద్, నినాదం:
మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పురుగులతో కూడిన అన్నం అందించిన ఘటనను గుర్తుచేస్తూ, ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నిసార్లు సమీక్షలు జరిపారో, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న వారిపై ఇప్పటిదాకా ఎన్ని చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని అన్న మాటలు ఎక్కడికి పోయాయి? మీ మాటలకు విలువ లేదు, ఆచరణలో దిక్కులేదని హరీష్ రావు విమర్శించారు. పాఠశాలల్లో ఆహార నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులే రోడ్ల మీదకు వచ్చి ‘పురుగులన్నం మాకు వద్దు‘ అని నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాంలతోనే నిండిపోయిందని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదని హరీష్ రావు ఆరోపించారు. కొమరం భీం ఆసిఫాబాద్ ఘటనపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

**మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**

హైదరాబాద్, నినాదం:
తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్‌ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

## ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే

# అద్భుత మార్పులు

సాధారణంగా నెయ్యి, వేడి నీటిని కలిపి ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని అంటారు. అయితే ఈ మిశ్రమానికి చిటికెడు పసుపు, నల్ల మిరియాల పొడిని కలిపి తీసుకుంటే శరీరంలో ఊహించని మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ అద్భుతమైన పానీయం రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్యవస్థకు ఎలా మద్దతు ఇస్తుందో డైటీషియన్ డాక్టర్ అర్చన బాత్రా వివరిస్తున్నారు.



జీర్ణవ్యవస్థకు..

నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. గోరువెచ్చని నీటితో నెయ్యి కలిసినప్పుడు, ఇది జీర్ణవ్యవస్థకు కందెనలా పనిచేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడంలో, ప్రేగుల ద్వారా ఆహార కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరం డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కొవ్వులో కరిగే విషాన్ని శరీరం నుండి బయటకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది.

ఇమ్యూనిటీ

పసుపులో లభించే కర్కుమిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కర్కుమిన్ శరీరం ద్వారా సులభంగా గ్రహించబడదు. అందుకే నల్ల మిరియాలలో ఉండే పైపెరిన్ అనే క్రియాశీల సమ్మేళనం, కర్కుమిన్ శోషణను అసాధారణంగా పెంచడంలో సహాయపడుతుంది. నెయ్యి వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి తీసుకుంటే ఇది శరీరంలో మంటతో పాటు కీళ్ల నొప్పులను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచుగా జలుబు లేదా గొంతు నొప్పితో బాధపడేవారు ఈ పానీయాన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.

**ఎవరు తాగొద్దు**

ఈ డ్రింక్ సాధారణంగా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొందరికి ఇది మంచిది కాకపోవచ్చు. పిత్తాశయ సమస్యలు, అధిక ఆమ్లత్వం, అధిక జిడ్డుగల చర్మం ఉన్నవారు ఈ పానీయాన్ని తీసుకునే ముందు తప్పనిసరిగా నిపుణుల సలహా తీసుకోవాలి. జీవక్రియలు నెమ్మదిగా ఉన్నవారు, నెయ్యిని ఎక్కువగా తీసుకుంటే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొత్త అలవాటును ప్రారంభించే ముందు ఎల్లప్పుడూ వైద్య నిపుణులు లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.



# నామినేషన్ల స్వీకరణలో పొరపాట్లకు తావివ్వకండి

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం**

**ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్**

**నాగర్ కర్నూల్ ప్రతినిధి నవంబర్ 28 ( నినాదం) :** రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ స్వీకరణల ప్రక్రియన్ ఎన్ని కల సిబ్బంది పొర పాట్లకు తావివ్వకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల రెండవ రోజైన శుక్రవారం తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి, తెలకపల్లి క్లస్టర్లలో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలకపల్లి క్లస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలకపల్లి, రాకొండ, రామ్ రెడ్డి పల్లి, కమ్మ రెడ్డి పల్లి దాసు పల్లి, గౌరెడ్డిపల్లి క్లస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో గౌరెడ్డిపల్లి, లక్నారం, గోలగుండం, గట్టునెల్లికుదురు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులను నామినేషన్ ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రం ముందు ఫోటోతో ఓటర్ల జాబితా అదే విధంగా గ్రామాల వార్డుల వారిగా రిజర్వేషన్ల జాబితా అంటించాలన్నారు.

నామినేషన్ కేం ద్రాలకు వంద మీటర్ల పరిధిలో ఎవరూ గుంపులుగా రాకుండా చూసుకో వాలని రిటర్నింగ్ అధికారితో పాటు సహాయక రిటర్నింగ్ అధికారులక పలు సలహాలు సూచనలు అందజేసారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎలకపల్లి మండల







పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

తెలకపల్లి మండలంలోని 7 క్లస్టర్లలో 28 గ్రామ పంచాయతీల్లో 28 సర్పంచ్ ఎన్నికలు,260 వార్డులకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేలా అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పక్కగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, శనివారంతో మొదటి విడత ఎన్నికలకు ముగియనున్న నామినేషన్ల ప్రక్రియ అనంతరం నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన పారదర్శకమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత పోలీసులు దేనని జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి సూచించారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా పని చేయాలని పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు.

ఎన్నికల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. ఎన్నికల ప్రక్రియను భంగ పరచాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జాకీర్ అలీ, ఎంపీడీవో తరుణ్, ఎంఈఓ వెంకటేష్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎస్సై నరేష్, కోటేశ్వరావు, ఆయా గ్రామ పంచాయతీల రిటర్నింగ్ అధికారులు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశపు మేలిమి నగరి హైదరాబాద్ మహానగరం

:ఒకప్పుడు భాగ్యనగరంగా సుప్రసిద్ధి గాంచిన హైదరాబాద్ నగరాన్ని సుమారుగా క్రీస్తు శకం 1591 వ సంవత్సరంలో కుతుబ్ షాహి వంశస్తులలో ఐదవ వారైన మహమ్మద్ కులీ కుతుబుషా నిర్మించారు. ఈ నగరాన్ని గోల్కొండ కోటకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో మూసీ నదికి దక్షిణం వైపున నిర్మించడం జరిగింది. అప్పటినుండి హైదరాబాద్ నగరం క్రీస్తు శకం 1948 సంవత్సరం వరకు స్వతంత్ర భారత సమాఖ్యలో విలీనం అయ్యేంతవరకు కుతుబ్షాహీ మొగలు, అసఫ్జాహీ వంటి గొప్ప రాజవంశాలు పరిపాలించాయి. హైదరాబాద్ కుదుళ్లూ పాలన కాలంలో పౌర రాజధానిగా మాత్రమే సేవలందించింది కానీ ఆ తర్వాత కాలంలో నిజాం అలీ ఖాన్ పాలనా కాలం నుండి అసఫ్జాహీ వంశీయులకు అటు తర్వాత ఏర్పడిన స్వతంత్ర హైదరాబాద్ రాష్ట్రానికి 1948 నుంచి1956 పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి 1956 నుండి 2014 పూర్తిస్థాయి రాజధానిగా తన విశిష్ట సేవలను అందించింది. క్రీస్తు శకం 2014 వ సంవత్సరం నుండి హైదరాబాద్ నగరాన్ని నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి రాజధానిగా ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ నగరం మరియు సికింద్రాబాద్ నగరం కలిసి జంట నగరాలుగా ప్రసిద్ధిగాంచాయి. ఈ జంట నగరాలు గడిచిన 425 సంవత్సరాల కాలంలో ఉత్కృష్టమైన చారిత్రక వారసత్వాన్ని కాకుండా ఎంతో వైవిధ్య భరితమైన భౌతిక, సాంస్కృతిక, ఆర్థిక పారిశ్రామికీకరణ భౌగోళిక అంశాలను చారిత్రక ప్రాదేశిక కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ అభివృద్ధి చెందాయి.

**హైదరాబాద్:** హైదరాబాద్ పూర్వ నామమైన భాగ్యనగరం అన్నది కుతుబ్ షాహి పాలకుడు తన ప్రియమైన భార్య పేరు అయినా భాగమతి పేరున నగరాన్ని ప్రతిష్ఠించాడని కొందరు విశ్వసిస్తే, ఇంకొందరేమో అది భాగ్యనగర్ కాదని భాగ్యనగర్ అని బాగ్ అంటే గార్డెన్ అని నగర్ అంటేనగరం కాబట్టి ఉద్యాన నగరమని వాదిస్తారు. మరికొందరు వేరే విధంగా చెప్తారు. ఏమైనప్పటికీ ఆ పేరు అప్పుడు చరిత్రలో కలిసిపోయి దాని కొత్త పేరు హైదరాబాద్ నగరంగా విశ్వవ్యాప్తంగా సుపరిచితమైంది.

**హైదరాబాద్ నగర అభివృద్ధి దశలు:** హైదరాబాద్ నగర అభివృద్ధి దశలు అనేవి స్పష్టమైన చారిత్రక రాజకీయ సాంస్కృతిక పరిపాలనాపరమైన మార్పుల ప్రాతిపదికన ఏర్పడ్డాయి. 1. గోల్కొండ కోట దశ 2. కుతుబ్షాహీల దశ 3. తొలి అసఫ్జాహీల దశ 4. ఆధునిక నగర ఆవిర్భావం 5. ప్రపంచీకరణకి పూర్వ దశ 5. ప్రపంచీకరణ అనంతర దశ.

**హైదరాబాద్ మహానగరం (జిహెచ్ఎంసి ప్రాంతం):** హైదరాబాద్ మహానగరం ఏప్రిల్, 2007 సంవత్సరంలో 650 చదరపు కిలోమీటర్ల పరిధిలో గల హైదరాబాద్ నగర ప్రాంతంలో శివారులో ఉన్న 12 మున్సిపాలిటీలను, పూర్వ ఎం సి హెచ్ లో విలీనం చేయడం ద్వారా హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జిహెచ్ఎంసి ని ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో హైదరాబాద్ నగరపాలక సంస్థ పరిధిని 175 చదరపు కిలోమీటర్ల నుండి 650 చదరపుకిలోమీటర్లకు పెరిగింది. గత వ్యర్థాల నిర్వహణ రహదారులు వీధి దీపాల ఏర్పాటు భవన నిర్మాణాల అనుమతులు ప్రజావిర్యాదుల స్వీకరణ మొదలైనవి



జిహెచ్ఎంసి ముఖ్య విధులు. ముంబై వంటి నగరాల పురపాలక సంస్థల ముఖ్య విధులైన మంచినీటి సరఫరా, ప్రజా రవాణా, సేవల వంటివి హైదరాబాద్ పురపాలక సంస్థ కాకుండా సంబంధిత ప్రత్యేక సంస్థల ద్వారా అందించడం జరుగుతుంది. మంచినీరు సరఫరా మురుగునీరు నిర్వాహణలు హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా మురుగునీరు నిర్వహణ సంస్థ (హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ ) కు ప్రజా రవాణాకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) మరియు మల్టీ మోడల్ రవాణా వ్యవస్థ( ఎంఎంటీఎస్) లకు అప్పగించడం జరిగింది. వీటితోపాటు అదనంగా ప్రస్తుత నిర్మాణ దశలో ఉన్న హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టును కూడా అభివృద్ధి చేయడం జరుగుతుంది. ప్రస్తుత జిహెచ్ఎంసి నీ ఐదు మండలాలుగా 18 సర్కిల్ గాను 150 వార్డులు గాను విభజన జరిగింది. ప్రతి వార్డుకు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడ్డ ఒక కార్పొరేటర్ ప్రాతినిధ్యం వహిస్తాడు. 2007వ సంవత్సరంలో పూర్వ ఎం సి హెచ్ లో విలీనం చేయబడిన 12 శివారు ప్రాంత మున్సిపాలిటీలు కూడా ఇందులో ఒక భాగమే. హైదరాబాద్ మహానగరం (హెచ్ఎంఎ) జనాభా: హెచ్ఎంఏ పరిధిలో గల ప్రాంతాలను 2011 జనాభా గణాంకాల ప్రకారం జనాభా 9 మిలియన్లు కాగా అది 2014 సంవత్సరంలో ఒక బిలియన్ మైలురాయిని దాటి ఉంటుందని అంచనా వేయబడింది. అంతేకాక 2021 వ సంవత్సరానికి 1.2 కోట్లు దాటుతుందని కూడా అంచనా వేయడం జరిగింది. అందువల్ల ప్రస్తుతానికి భారతదేశ జనాభా గణాంకాల విభాగం హైదరాబాదును ముంబై, ఢిల్లీ, కలకత్తా వంటి నగరాల మాదిరిగా అధికారికంగా మెగాసిటీగా గుర్తించినప్పటికీ హైదరాబాద్ నగరం వర్గీకరణలోకి చేరుతున్నదని చెప్పవచ్చు.

**హైదరాబాద్ ప్రత్యేకత:** హైదరాబాద్ నగర సమూహం 2011 జనాభా గణాంకాల ప్రకారం ముంబై, ఢిల్లీ, కోల్కత్త, చెన్నై బెంగళూరు ల తర్వాత దేశంలో ఆరవ అతిపెద్ద నగర సమూహం అంతేకాక గుజరాత్, అహ్మదాబాద్ వంటి వాటికంటే అధిక మొత్తంలో జనాభాను కలిగి ఉంది.

**హెచ్ఎంఏ వైశాల్యం:** సువిశాల వైశాల్యం కలిగిన సుమారు 7200 చదరపు కిలో మీటర్ల హెచ్ఎండీఏ మొత్తం ఈ ప్రాంతాన్ని దానిలో అనుబంధమైన కొన్ని నిర్దిష్ట విభాగాలుగా విభజించవచ్చు. అవి ఒకటి పూర్వ ఎంసీ హెచ్, జిహెచ్ఎంసి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇతర జిహెచ్ఎంసి ప్రాంతం మరియు ఇతర హెచ్ఎండీఏ లేక హెచ్ఎంఏ ప్రాంతాలు.

175 చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగిన పూర్వ ఎం సి హెచ్ ప్రాంతం హెచ్ఎండిఏ మొత్తం విస్తీర్ణంలో కేవలం 2.4% మాత్రమే కలిగి ఉన్నప్పటికీ అది మొత్తం జనాభాలో 9.5 మిలియన్లలో 40% జనాభాను కలిగి ఉంది. 2013 జనాభా గణాంకాల ప్రకారం ఇది హెచ్ఎండిఏ పరిధిలోని అన్ని విభాగాల్లోకెల్లా అత్యంత జనసాంద్రత గల ప్రాంతం కూడా. మొత్తం మీద హెచ్ఎండిఏ ప్రాంత జనసాంద్రత కేవలం 1306 కాగా పూర్వ ఎం సి హెచ్ లో ఇది 21648 గా నమోదయింది.

**హైదరాబాద్ మెగా నగరం:** హైదరాబాద్ నగరం మరింత విస్తరించి మెగా నగరంగా రూపుదిద్దుకోవటకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఓ ఆర్ ఆర్ లోపల దానికి ఆనుకొని ఉన్న పురపాలక, నగర పురపాలక సంఘాలను గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ( జిహెచ్ఎంసి)లో విలీనం చేయాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో హైదరాబాద్ మెగా నగరానికి అంకురార్పణ జరిగింది. విలీన ప్రక్రియ ముగిశాక హైదరాబాద్ మహానగరం ఐదు జిల్లాలు 47 మండలాలు 311 గ్రామాల పరిధిలో ఆరు పార్లమెంట్ స్థానాలు, 28 అసెంబ్లీ స్థానాలతో దేశంలోనే అతిపెద్ద మహానగరంగా హైదరాబాద్ రూపు దిద్దుకోబోతోంది. ఎం సి హెచ్ విస్తీర్ణం 650 చదరపు కిలోమీటర్లు కాగా అది జిహెచ్ఎంసి విస్తరణ తర్వాత విస్తీర్ణం 1403(గ్రేటర్ వెలుపల) చదరపు కిలోమీటర్లు గా ఉండనుంది. ప్రస్తుతం పెరగనున్న విస్తీర్ణం దృష్ట్యా పరిధిని 2053 చదరపు కిలోమీటర్లు గా అంచనా వేస్తున్నారు. ఇప్పుడు విస్తరిస్తున్న మెగా హైదరాబాద్ విస్తీర్ణం ప్రస్తుతపు జిహెచ్ఎంసి జనాభా సుమారుగా 1. 40 కోట్లు కాగా ఓ ఆర్ ఆర్ వరకు నగరాన్ని విస్తరిస్తే జనాభా 1.70 కోట్లకు చేరుతుందని అంచనా. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో జిహెచ్ఎంసిలో విలీనం అయ్యే పట్టణ స్థానిక సంస్థలు వరుసగా బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్, నిజాంపేట, కార్పొరేషన్లు మరియు దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్కేసర్, గుండ్ల పోచంపల్లి, తూముకుంట, మేడ్చల్, కొంపల్లి, దుండిగల్, బండ్లగూడ జాగిర్, నిజాంపేట్, బడంగ్ పేట, నార్సింగ్, తుక్కుగూడ, మణికొండ, శంషాబాద్, జల్పల్లి, ఆదిభట్ల, తుర్కయాంజాల్, పెద్ద అంబర్పేట, బడంగ్ పేట్, మరియు బడీప బోల్లారం, తెల్లాపూర్, అమీన్పూర్, తదితర మున్సిపాలిటీలు హైదరాబాద్ మహానగరంలో విలీనం అవుతున్న దృష్ట్యా హైదరాబాద్ మెగా నగరంగా భారతదేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుంది అనడంలో సందేహం లేదు.



పందిరి: శ్రీనివాసులు.
ఎంఏ( జాగ్రఫీ)
బీఈడీ, ఎంఎస్ఈ (జర్నలిజం)
పీజీడిసిజే( జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ.

## PLI పథకం ప్రారంభించనున్న కేంద్ర ప్రభుత్వం! ఆ రంగానికి భారీ ప్రయోజనం..

ఆహార ప్రాసెసింగ్ రంగానికి కొత్త ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక PLI పథకం తరువాత దశను ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. శుక్రవారం జరిగిన FICCI 98వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి ఏపీ దాస్ జోషి మాట్లాడుతూ.. పరిశ్రమను బలోపేతం చేయడానికి ప్రభుత్వం నిరంతరం విధానపరమైన చర్యలు తీసుకుంటోందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, రైతుల ఆదాయానికి, లక్షలాది ఉద్యోగాలకు ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ కీలకమని జోషి అన్నారు. ప్రస్తుతం ఉన్న పీఎల్ఐ పథకం ఉత్పత్తిని పెంచిందని, ఇప్పుడు కొత్త పథకం ద్వారా దేశంలో విలువ ఆధారిత ఆహార ఉత్పత్తుల లభ్యతను




మరింత పెంచడానికి కంపెనీలను ఆకర్షించడం ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది.

రాబోయే PLI పథకం పరిశ్రమలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ప్రోత్సహించడం, ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టడం, అంతర్జాతీయ మార్కెట్లలో భారతీయ ఉత్పత్తుల ఉనికిని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. ఇది కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుంది, పెద్ద, చిన్న అన్ని స్థాయిలలోని యూనిట్లకు అవకాశాలను విస్తరిస్తుంది.

వ్యవసాయ రంగం, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ మధ్య సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇది రైతులకు మెరుగైన ధరలను, పరిశ్రమకు ముడి పదార్థాల క్రమం తప్పకుండా సరఫరాను నిర్ధారిస్తుంది. ఈ దిశగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తుంది. పరిశ్రమ అవసరాల ఆధారంగా ప్రభుత్వం విధానాలను మెరుగుపరుస్తోందని, రాబోయే PLI పథకాన్ని మరింత ప్రభావవంతంగా చేయడానికి పరిశ్రమ తన సూచనలను పంచుకోవాలని జోషి అన్నారు.




## వరుస లాభాలకు బ్రేక్.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..




గత రెండ్రోజుల్లో భారీగా లాభపడిన దేశీయ సూచీలు శుక్రవారం నేల చూపులు చూశాయి. గురువారం విదేశీ మదుపర్లు 1, 225 కోట్ల రూపాయల విలువైన షేర్లను అమ్మేయడం నెగిటివ్ ప్రభావాన్ని చూపించింది. అలాగే క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం, గరిష్టాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణ సూచీలను వెనక్కి లాగింది. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాలతో రోజును ముగించాయి.

గత సెషన్ ముగింపు (85, 720)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం దాదాపు 50 పాయింట్ల లాభంతో మొదలైన ఉదయమంతా లాభనష్టాలతో దోబూచులాడింది. అయితే చివరి గంటల్లో అమ్మకాలు వెల్లువెత్తడంతో నష్టాల బాట పట్టింది. చివరకు సెన్సెక్స్ 13 పాయింట్ల నష్టంతో 85, 706 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 12 పాయింట్ల నష్టంతో 26, 202 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్ లో ఎస్ఆర్ఎఫ్, వరుణ్ బేవరేజెస్, లారస్ ల్యాబ్స్, హిందుస్తాన్ జింక్, కల్యాణ్ జ్యువెల్లర్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి (సంస్థలవారీ షేర్ ధర పెరుగుదల అవరోహణ క్రమం%). గెయిల్ ఎమ్‌సీఎక్స్ ఇండియా, ఏంజెల్ వన్, ఆస్ట్రాల్ లిమిటెడ్, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 69 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 15 పాయింట్లు లాభపడింది. డాలర్తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.46గా ఉంది.

# మీషో ఐపీఓకు రెడీ..

## డిసెంబర్ 3 నుంచి అందుబాటులోకి..

ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ మీషో ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్కు సిద్ధమవుతోంది. సాఫ్ట్ బ్యాంక్ మద్దతు కలిగిన మీషో 5, 421 కోట్ల రూపాయల ఐపీఓ డిసెంబర్ 3 నుంచి సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులోకి రానుంది. ఈ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 5తో పూర్తి కాబోతోంది. మీషో ఒక్కో షేర్ ధరల శ్రేణి రూ.105-111గా సంస్థ నిర్ణయించింది. ఇష్యూ చేయబోతున్న గరిష్ట ధరతో పోల్చి చూస్తే ఇది రూ.50, 096 కోట్ల విలువతో పబ్లిక్ ఇష్యూకు రానుంది.

డిసెంబర్ 2న యాంకర్ ఇన్వెస్టర్లకు వీలుగా తెరుచుకుంటుంది. 3వ తేదీన పూర్తి స్థాయి సబ్‌స్క్రిప్షన్ అందుబాటులోకి వస్తుంది. డిసెంబర్ 8నుంచి ఐపీఓ షేర్ల కేటాయింపు పూర్తవుతుంది. డిసెంబర్ 12న కంపెనీ షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అవుతాయి. ఐపీఓలో భాగంగా రూ.4, 250 కోట్ల విలువైన షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా సంస్థ జారీ చేస్తుంది. రూ.1, 771 కోట్ల విలువైన 10.55 కోట్ల షేర్లను




ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించబోతోంది. ఈ పబ్లిక్ ఇష్యూలో 75 శాతం షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు, 15 శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు, పది శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించనున్నారు.

కాగా, మీషోలో పెట్టుబడులు పెట్టిన ఎలివేషన్ పీక్ ఎక్స్‌వీ, వెంచ్ హైవే, వై కాంబినేటర్ వంటి సంస్థలు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా తమ షేర్లను విక్రయిస్తున్నాయి. పబ్లిక్ ఇష్యూ ద్వారా సేకరించిన నిధులను క్లౌడ్ ఇన్‌ఫ్రా, మార్కెటింగ్, ఇన్ ఆర్గానిక్ గ్రోత్ పెంచుకోవడం, స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్, కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనున్నారు. ఈ ఐపీఓపై మదుపర్లలో మంచి ఆసక్తి నెలకొంది. ప్రస్తుత ట్రెండ్ ప్రకారం మీషో ఒక్కో షేర్ రూ.140 వద్ద లిస్ట్ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## "శబ్దానికి శాశ్వత జీవం: థామస్ ఎడిసన్ ఫోనోగ్రాఫ్ విప్లవం"

**1877 నవంబర్ 29: శబ్దాన్ని శాశ్వతంగా మార్చిన ఫోనోగ్రాఫ్ జననం**

**నవంబర్ 29... థామస్ ఆల్వా ఎడిసన్ మొదటిసారిగా ఫోనోగ్రాఫ్ ప్రదర్శించిన రోజు**



1877 నవంబర్ 29 ప్రపంచ శాస్త్ర-సాంకేతిక చరిత్రలో ఒక అద్భుతమైన మలుపును తెచ్చిన రోజు. ఆ రోజు థామస్ ఆల్వా ఎడిసన్ తన ప్రయోగశాలలో ఒక చిన్న పరికరాన్ని ఆవిష్కరించి చూపించాడుకానీ ఆ చిన్న పరికరం మానవ జీవితాన్ని శాశ్వతంగా మార్చేసింది. "ఫోనోగ్రాఫ్" అనే ఆ పరికరం శబ్దాన్ని కేవలం రికార్డు చేయడమే కాక, తిరిగి వినిపించ గలిగే అతి ప్రథమ యంత్రం. ఎడిసన్ దీనిని "నా జీవిత ఆవిష్కరణలలో అతి అద్భుతం" అని పేర్కొనగా, ప్రపంచం దీనిని మానవ మేధస్సు సృష్టించిన సంగీత-శబ్ద విప్లవానికి ఆరంభ బిందువుగా గుర్తించింది.

ఆ కాలంలో శబ్దాన్ని మనిషి చెవులకు కాకుండా ఒక వస్తువులో నిల్వ చేయవచ్చనే ఆలోచనకే సైన్స్ ప్రపంచం ఆశ్చర్య పోయింది. ఎడిసన్ మొదట టెలిగ్రాఫ్ యంత్రాల అభివృద్ధిలో నిమగ్నుడై ఉండగా, ఆ యంత్రాల లోపలి సూదులు వెళ్ళిన్న విధానం అతనికి శబ్ద తరంగాలను యాంత్రికంగా బంధించి మళ్లీ విడుదల చేసే ఆలోచనను కల్పించింది. ఇలాగే వెలసింది "టిన్ ఫాయిల్ ఫోనోగ్రాఫ్"ఏ లోహపు సిలిండర్‌పై తగిలించిన టిన్ పొరపై సూదితో చెక్కబడే శబ్దపు తరంగాలను యాంత్రిక పద్ధతిలో తిరిగి వినిపించే క్రాంతికారి పరికరం. ఎడిసన్ Mary had a little lambఅనే వాక్యాన్ని రికార్డు చేసి మళ్లీ వినిపించగా, అక్కడున్నవారంతా ఆశ్చర్యంతో నిశ్శబ్ద మయ్యారు. ప్రథమంగా మానవ స్వరం యంత్రం ద్వారా తిరిగి వినబడిన ఆ క్షణమే శబ్ద చరిత్రకు నూతన యుగం ఆరంభమైంది.

ఫోనోగ్రాఫ్ ఆవిర్భావం సంగీత ప్రపంచాన్ని పునర్నిర్మించింది. ఇంతకుముందు సంగీతం కేవలం ప్రదర్శనలోనే ఉండేదిరికార్డింగ్ అనేది అసంభవం. ఈ పరికరం వచ్చిన తర్వాతే గాయకులు, వాద్యకారులు, నాటక కళాకారులు తమ కళను శాశ్వతంగా నిలుపుకునే మార్గం పొందారు. అనంతరం గ్రామోఫోన్ రికార్డులు, షెలాక్ డిస్కులు, వినైల్ ఫలకాలు, మాగ్నెటిక్ టేప్‌లు, క్యాసెట్లు, సీడీలు, డిజిటల్ ఆడియో ఇవన్నీ ఈ మొదటి ఫోనోగ్రాఫ్ సూత్రాలే పరంపర వృక్షాలు. ప్రపంచ సంగీత పరిశ్రమ, రేడియో ప్రసారాలు, ధ్వని శాస్త్ర పరిశోధనలు, సినిమా నేపథ్య సంగీతం, వాయిస్ ఆర్కైవ్‌లు ఇవన్నీ ఈ ఒక్క ఆవిష్కరణ నుంచి పుట్టిన పుష్కల ఫలాలు.

ఎడిసన్ యంత్రం కేవలం శబ్దాన్ని నిల్వ చేయడమే కాదు, రికార్డింగ్ ను అధ్యయనం చేసే శాస్త్రానికి కొత్త దారి చూపింది. ధ్వని రసాయనిక లక్షణాలు, యాంత్రిక తరంగాల స్వభావం, మానవ స్వరకళా విశేషాలు, సంగీత కోణాలు అన్నింటినీ శాస్త్రీయంగా విశ్లేషించే వ్యవస్థల ఆవిర్భావానికి ఇది కేంద్రబిందువైంది. ప్రపంచంలోని అనేక అరుదైన భాషల ఉచ్ఛారణలు, జాతి సంగీతాలు, సంస్కృతి-సంప్రదాయాల మాధుర్యాలు శాశ్వతంగా నిలిచి పోవడానికి ఫోనోగ్రాఫ్ ప్రారంభించిన శబ్ద సంరక్షణ సాంకేతికత ప్రధాన కారణం.

భారతదేశం లోనూ దీని ప్రభావం త్వరగానే విస్తరించింది. రవీంద్రనాథ్ ఠాగోర్ కవిత్వం, వాయెల్ శ్రీనివాసయ్య వంటి తొలి సంగీత విద్వాంసుల గాన ధ్వనులు, జానపద పాటలు, హరికథలు ఇవి రికార్డు కావడం వల్లే నేటికీ శాశ్వతంగా అందుబాటులో ఉన్నాయి. తెలుగు సంగీత-సాహిత్య చరిత్రలోనూ ఫోనోగ్రాఫ్ అద్భుతమైన స్థానం సంపాదించింది. ఆకాశవాణి అన్నమాచార్య కీర్తనలనుంచి తొలి గాయకుల స్వరాలు నేటికీ చరిత్రగా మిగిలి ఉండటం రికార్డు సాంకేతికత వల్లే సాధ్యమైంది.

1877 నవంబర్ 29 కేవలం ఒక యంత్రం ప్రదర్శన రోజు కాదు. మానవ స్వరం, భావోద్వేగాలు, సంగీతం, సంస్కృతులన్నీ కాలాన్ని దాటి ముందుకు సాగడానికి పుట్టిన రోజే. శబ్దాన్ని శాశ్వతంగా మార్చిన ఆ ఆవిష్కరణ నేడు ప్రతి ఇంటిలో ఒక రూపంలో వెలసి ఉంది. మొబైల్ ఫోన్, మ్యూజిక్ ప్లేయర్, రేడియో, పోడ్‌కాస్ట్ ఇవి ఫోనోగ్రాఫ్ వారసులు. థామస్ ఆల్వా ఎడిసన్ ఆ రోజు చేసిన ఆ చిన్న ప్రయోగం ప్రపంచాన్ని శబ్ద-సంగీతంతో నింపింది. నేటికీ అదే ప్రేరణగా నిలిచింది. శబ్దాన్ని నిలుపుకునే సామర్థ్యాన్ని మానవజాతికి అందించిన ఆ రోజు సాంకేతిక చరిత్రలో అచంచలమైన స్వర్ణాక్షరాలుగా నిలిచిపోయింది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
...9440595494

నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఉమ్మడి హైదరాబాద్-రంగారెడ్డి-మెదక్
శనివారం, తెలంగాణ
29 నవంబర్ 2025
www.ninadam.co.in

# కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి స్థలానికై కృషి చేస్తా

**కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 28 (నినాదం) :** దేవేందర్‌నగర్‌లో సగర (ఉప్పర) కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించే విషయంలో కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపి వివేకానంద్ హామీ ఇచ్చారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో సగర భగీరథ ఆత్మగౌరవం ట్రస్ట్ చైర్మన్ ఆస్కాని మారుతి సాగర్ ఆధ్వర్యంలో దేవేందర్ నగర్ సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి రామచంద్రుడు సాగర్ తదితరులు ఎం ఎల్ ఏ ను కలిసి వినతి పత్రం అందచేశారు. దేవేందర్ నగర్ లో సగర కులస్తులు ఎంతో మంది జీవనం సాగిస్తున్నారని, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కొంత స్థలాన్ని కేటాయించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించడంతోపాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పర ఆంజనేయులు సగర,సంయుక్త కార్యదర్శి ఉప్పర రాముడు సగర తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివాస్" కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, నవంబర్ 28 (నినాదం) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా సభా వేదికతో పాటు స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన భోజన ఏర్పాట్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాల సాక్షిగా స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా బిఆర్ఎస్ అధినేత, కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి మరీ పోరాడారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. వారి పోరాట పటిమను నేటి యువతరానికి తెలిసేలా ఈ దీక్ష దివాస్ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రతీ ప్రజాప్రతినిధి, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి : పైలెట్ రోహిత్ రెడ్డి



**వికారాబాద్, నవంబర్ 28(నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో గెలవబోతున్నారని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ లో సంగెం కాలాన్ సర్పంచ్ అభ్యర్థిగా కామిని మీనాక్షి అనిల్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ఆయన హాజరై బీఆర్ఎస్ నాయకులతో కలిసి నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారికి సమర్పించారు. 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామాల్లో ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పబోతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, రత్నాకర్, సునీల్ పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**ఘనంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో**

## జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



**అల్వాల్, నవంబర్ 28 (నినాదం):**మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూసమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోయాయని, ఆయన ఆలోచనలు సామాజిక సమానత్వానికి మార్గదర్శకులుగా నిలిచాయన్నారు. శ్రమజీవుల హక్కులు, బాలికా విద్య, సామాజిక సంస్కరణల కోసం పూలే గారు చేసిన పోరాటం నేటికీ ప్రేరణగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం కార్పొరేటర్ శ్రీమతి సబితా అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్,ఖలీల్, శరణ గిరి, సురేష్, ప్రభాకర్ , మైవన్, సోమయ్య, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ పూలే ఆశయాలను కొనసాగిద్దాం

**ఘనంగా నివాళులర్పించిన వివిధ సంఘాల నాయకులు**



**చేవెళ్ళ నవంబర్ 28 (నినాదం):** పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఎన్నో పోరా టాలు చేశారని సమతాసైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షు లు బ్యాగరి ప్రభాకర్, చేవెళ్ల అంబే ద్కర్ యువజన సంఘం అధ్య క్షులు సున్నపు ప్రవీణ్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కొట్లాడి పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశారన్నారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణెలో ప్రారంభించారని, వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన దేశంలో మొట్టమొదటి ఉపాధ్యా యులుగా ఈ దంపతులు నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ జిల్లా అధ్యక్షు లు మాచన్ పల్లి రామస్వామి, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాచన్ పల్లి రాంచందర్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కావలి గణేష్, సంఘం సభ్యులు బ్యాగరి శ్రీనివాస్, తలారి శ్రీనివాస్, బ్యాగరి భాస్కర్, సున్నపు నర్సింలు, మల్లేష్,ఎర్రవల్లి రామకృష్ణ, బ్యాగరి డానియల్ నాయకులు జగన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్ట్ సంఘాల నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు జర్నలిస్టుల సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయిస్తానన్నారు. ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దొమ్మర పోచంపల్లి పరిధిలో ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న సంబంధిత శాఖ మంత్రితో సైతం ఈ విషయం పై చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. సూరారం లో నిర్మించ తలపెట్టిన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత తనదేనని, ఇప్పటికే కొంత శాతం నిర్మాణం జరిగిందని, మరో 10 లక్షలతో వచ్చే నెల మొదటి వారంలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. భవన నిర్మాణానికి అవసరమైతే మరో 20 లక్షలు తాను సొంతంగా ఇచ్చి పూర్తి చేస్తానని, అట్టి భవనానికి తన తండ్రిన కూన మాణిక్యం పాండు జర్నలిస్ట్ భవన్ గా ఇక్కడి జర్నలిస్టులకు అందిస్తానని వివరించారు. స్థానికంగా ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సైతం మాట్లాడి జర్నలిస్టులకు వైద్య సహాయం అందే దిశగా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్,టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్ ,టి ఎస్ యూ డబ్ల్యూ జె నాయకులు గుంటూరు శేఖర్, కసుకుర్తి వెంకట్, టి యు డబ్ల్యూ జె నాయకులు రంగు వెంకటేష్ గౌడ్, కొలిపాక వెంకట్, ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, శివాజీ, కుంట అనిల్ కుమార్,ఫెడరేషన్ నాయకులు దామెర జగదీశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**డిప్యూటీ డిఎంహెచ్ఓ లావణ్య**



**అల్వాల్, నవంబర్ 28 (నినాదం):** ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్నలను పొందాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ లావణ్య అన్నారు. అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సిహెచ్ లావణ్య సందర్శించారు. ఇటీవల పదోన్నతి పై డిప్యూటీ డిఎంహెచ్వో గా పదవీ బాధ్యతలు తీసుకున్న డాక్టర్ సిహెచ్ లావణ్య మొదటిసారిగా అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు ఆసుపత్రికి వచ్చే రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు . స్టోర్ ను పరిశీలించి మందుల రికార్డులను పరిశీలించారు కుక్క కాటుకు మందులను అందుబాటులోకి తేవాలని వారికి సూచిం చారు. పదోన్నతి పొందిన డాక్టర్ సిహెచ్ లావణ్య ము రళి సిబ్బంది ఘనంగా సత్కరించి శుభాభివందనములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రేమ ,అమృత , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ కాలనీలో పర్యటించిన బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్రా, నవంబర్ 28 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ హనుమాన్ కాలనీలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పర్యటించారు. కాలనీవాసులు నూతన భూగర్భ డ్రైనేజీ పనులను కోరిన సందర్భంగా సమస్యను పరిశీలించిన కార్పొరేటర్ త్వరలో పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాలనీలో ఉన్న ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన అన్ని పనులను వేగంగా చేపట్టి పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**కాప్రా, నవంబర్ 28 ( నినాదం ) :**అందరికీ విద్యను అందించేలా కృషి చేసిన మహనీయుడు, తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా సైనిక్ పూరి చౌరస్తా వద్ద జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమా జంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది పూలే అని తెలిపారు. సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే చదువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహిం చి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో మొదటి సారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే. విద్యావ్యాప్తి ద్వారా కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను, మూడనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు వివక్షతల కు గురయిన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, కాప్రా డివిజన్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ , మల్లేష్ వంశరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవనశైలి వ్యాధులకు చికిత్స కంటే నివారణే ముఖ్యం

**జేఎంసీ ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ విజయచంద్ర**



**జవహర్ నగర్, నవంబర్ 28 ( నినాదం):** జీవనశైలి వ్యాధులకు చికిత్స కంటే నివారణ మేలని తద్వారా జీవన శైలి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక ఆరోగ్య పట్టణ కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విజయచంద్ర తెలిపారు. శుక్రవారం జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి మధుమేహం, కుష్టు వ్యాధులపై ఉస్మానియా వైద్య నిపుణుల బృందం చే శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ నీలవేణి, డాక్టర్ సుకుమార్, డాక్టర్ అయినా రైసా, షరీ తదితరులు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి విజయచంద్ర మాట్లాడుతూ మధుమేహం, కుష్టు వ్యాధి కారణంగా ఏర్పడే పెరిఫరల్ న్యూరోపతి( నరాల బలహీనత) ముందస్తుగా గుర్తించడం అలాగే పాదాల సంరక్షణకు తీసుకోవలసిన చర్యలపై సిబ్బందికి ప్రాథమిక అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దయాబెటిస్, లెప్రసీతో బాధపడుతున్న వారిలో పాదాలకు వచ్చే అల్సర్లు, ఇన్ఫెక్షన్లు నరాల సమస్యలను ఐసిఎంఆర్ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుగానే గుర్తించడం ఎలాగో సిబ్బందికి హాండ్స్ ఆన్ సిస్టం ద్వారా నేర్పించారు. అలాగే పాదాల సంరక్షణలో పాటించాల్సిన రోజు వారి జాగ్రత్తలు, పాదాల పరిశుభ్రత నష్టం జరిగిన పాదాలను రక్షించుకునే పద్ధతులపై అవగాహన కలిగించారు. ఈ అవగాహన కార్యక్రమంలో 88 మంది ఆరోగ్య సిబ్బందికి శిక్షణతో పాటు, ప్రాథమిక అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు యూపీ హెచ్ సి, అంబల్ కేసర్, బి డి కే, ఆర్ డి కె, పరిధిలోని మొత్తం 88 మంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణ పొందిన సిబ్బంది ఇకపై తమ పరిధిలోని రోగులకు న్యూరోపతి పరీక్షలు నిర్వహించడం పాదాల సమస్యలను త్వరితగతన గుర్తించడం సరైన సంరక్షణ చర్యలు సూచించడం వంటి సేవలను రోగులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సూపర్వైజర్లు, ఎన్సీడీ స్టాఫ్ నర్సులు, తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నిజాంపేట్ మాడల్ మార్కెట్ స్థలాన్ని కాపాడండి : ఆకుల సతీష్





**కుత్బుల్లాపూర్, నవంబర్ 28 (నినాదం) :**నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత 2020లో అప్పటి కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు వివిధ అవసరాల కోసం కార్పొరేషన్ కి ప్రభుత్వ స్థలాలు కేటాయించారు. దానిలో భాగంగా నిజాంపేట్ సర్వేనెంబర్ 87,88 నందు 3.06 ఎకరాల ప్రభుత్వ స్థలం ప్రజల అవసరాల కోసం మాడల్ మార్కెట్ కు కావలసిన స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలం ఆక్రమణలకు గురికాకుండా 2021లో అప్పటి కమిషనర్ ఐఏఎస్ గోపి స్థలాన్ని స్వాధీనం చేసుకొని, చదును చేయడమే కాకుండా కాంపౌండ్ వాల్ కిర్బీ షీట్ తో ఏర్పాటు చేసి హైమాస్ లైట్స్ కొన్ని రూములో నిర్మించారు. 2024 నుంచి ఈ మోడల్ మార్కెట్ స్థలాన్ని కబ్జ చేయడానికి కిర్బీ షెడ్లు తొలగించి వేయడమే కాకుండా కొన్ని అక్రమ నిర్మాణాలు కూడా సైతం చేపట్టారు. దాదాపు 5 అక్రమ నిర్మాణాలు మోడల్ మార్కెట్ నందు గత సంవత్సర కాలంగా జరుగుతున్న ప్రస్తుత కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆయన పరిపాలన దక్షతకు నిదర్శనం అన్నారు. కిర్బీ షీట్లు తీసివేసిన మళ్లీ షీట్లు వేయక పోవడం అలుసుగా తీసుకున్న కబ్జాదారులు ఇటీవలే 90,94 సర్వేనెంబర్ అను కొని కార్పొరేషన్ మోడల్ మార్కెట్ స్థలంలో రెండు ఇండ్ల నిర్మాణకి గత పది రోజులుగా బోర్వెల్ వేసి నిర్మాణ పనులు ప్రారంభించిన అధికారులు చర్యలు తీసుకోకపోవడం చూస్తేనే మాడల్ మార్కెట్ స్థలం కబ్జాదారులకి కబ్జా చేసుకునే విధంగా మున్సిపల్ అధికారులు సహకరిస్తున్నారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మున్సిపల్ కార్పొరేషన్ మాడల్ మార్కెట్ కోసం కేటాయించిన స్థలాన్ని సర్వే చేసి, అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చి వేయడమే కాకుండా ,అక్రమ అనుమతులను రద్దు చేయాలని కోరారు. మార్కెట్ స్థలంపై కోర్ట్ కేసులకు సరైన కౌంటర్ నమోదు చేయాలని, మార్కెట్ స్థలం నందు అక్రమ నిర్మాణం దానికి ఇంటి నెంబరు కేటాయిస్తూ కళ్ళు కాంపౌండ్ ఏర్పాటు చేయడం ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. మోడల్ మార్కెట్ స్థలాన్ని కాపాడడానికి తక్షణమే తీసివేసిన కార్బీ షీట్ మళ్లీ ఏర్పాటు చేసి రక్షించాలని ఆకుల సతీష్ ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ విధంగా మోడల్ మార్కెట్ స్థలం ఆక్రమణలపై కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకుంటే సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం గొప్పవరం

**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి.**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 28 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్తోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం గొప్ప వరము లాంటిదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోలేని పరిస్థితిని గ్రహించిన కొలను హనుమంత రెడ్డి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం నిధులను మంజూరు చేయించారు. మంజూరైన సిఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాలను బాధితులకు బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం ఆయన అందజేశారు. అందులో భాగంగా మల్లంపేట్ వాసులు కృష్ణ చారికి రూ. 60వేలు,129 డివిజన్ షాపూర్ నగర్ వాసులు హన్మంత్ రావు కు 52,500లు, డి. పోచంపల్లి వాసులు అబ్దుల్ ఖాదర్ కు రూ 31500/-, నిజాంపేట్ వాసులు పి,కీర్తి గారికి 20వేలు, 132 డివిజన్ జీడిమెట్ల వాసులు సి ఎచ్ సంతోష్ కుమార్ గారికి 26వేలు, ప్రగతినగర్ వాసులు సీత రత్నం కు 60వేల సిఎంఆర్ఎఫ్ – మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, పందరి రావు, గణేష్,బాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సునీతకు వరల్డ్ ఉమెన్ లీడర్ షిప్ అవార్డు

**హైదరాబాద్, నవంబర్ 28 (నినాదం) :** ప్రముఖ వాణిజ్యవేత్త, శ్రీ రాఘవేంద్ర కిచెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉప్పె సునీత వరల్డ్ విమెన్ లీడర్ షిప్ కాంగ్రెస్ అవార్డును అందుకున్నారు. హైదరాబాదులోని తాజ్ డెక్కన్ హొటల్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వరల్డ్ సిఎస్ఆర్ డే, వరల్డ్ ఉమెన్ లీడర్ షిప్ కాంగ్రెస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్ఎల్.భాటియా ఈ అవార్డును ఆమెకు అందజేశారు. ఈ సంస్థ పలు రంగాలలో నూతన ఆవిష్కరణలు మరియు మార్పులకు నాయకత్వం వహించిన మహిళలకు ఈ అవార్డును ప్రతి ఏటా అందజేస్తుంది. ఉప్పే సునీత శ్రీ రాఘవేంద్ర కిచెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్రలలో మొత్తం 67 రెస్టారెంట్లను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ మహిళగా ఈ అవార్డును అందుకోవడం పట్ల సునీత సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇది తనకు మాత్రమే గుర్తింపు కాదని, సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి కృషికి గుర్తింపు అని ఆమె అన్నారు. ఈ కృషి వెనుక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సోమ నందకిషోర్ ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. ఇప్పుడు సంస్థను తెలుగు రాష్ట్రాల ఎల్లలను దాటించి ముందుకు తీసుకుని వెళుతున్నామని వెల్లడిస్తూ, ఇలాంటి అవార్డులు మరింత కష్టపడి పని చేయడానికి ప్రోత్సాహకంగా పనిచేస్తాయని తెలిపారు.



## కుటుంబ నియంత్రణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నవంబర్ 21 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ పక్షోత్సవాలను నిర్వహిస్తుంది,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో శుక్రవారం నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ (ఎన్ ఎస్ వి) కుటుంబ నియంత్రణ శిబిరాలను నిర్వహిస్తుంది. దీంట్లో భాగంగా శుక్రవారం జమ్మికుంటలో నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ శిబిరాన్ని డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజు రాబాద్ సందర్శించారు,ఈ సందర్భంగా ఆపరేషన్ చేసుకో వడానికి వచ్చిన వ్యక్తులకు కోత కుట్టు లేని నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ ఆపరేషన్ పై అవగాహన కల్పించడంతోపాటు ఆపరేషన్ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి క్లుప్తంగా వివరించారు,శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడంలో పురుషులు ముందుండాలని సూచించారు అర్హులైన పురుషులు నవంబర్ 29 వ తేదీ డిసెంబర్ 1వ తేదీ రోజులలో జమ్మికుంట ప్రభుత్వ సివిల్ హాస్పిటల్,డిసెంబర్ 2 ,4 తేదీలలో హుజరాబాద్ ఏరియా హాస్పిటల్ లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకోగలరని ఇటువంటి కుటుంబ నియంత్రణ శిబిరాలను అర్హులైన పురుషులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి సూపరిండెంట్ సివిల్ హాస్పిటల్, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్,సూపర్వైజర్ సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో రౌడీ షీటర్ల బైండోవర్

### ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణం లో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా వీణవంక మండలంలోని సుమారు 30 రౌడీషీటర్స్, బెల్ట్ షాప్ యజమాలను బైండోస్ చేసినట్లు ఎస్ఐ అవుల తిరుపతి . తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అవుల తిరుపతి మాట్లాడుతూ ?ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని,, పోలింగ్ రోజున ఓటర్లు నిస్సంకోచంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎవరైనా ఓటర్లను బెదిరించినా, ప్రలోభాలకు గురి చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా మద్యం అమ్మిన కేసు నమోదు చేస్తామని తెలిపారు. స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎన్నికల నియమాలు కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపాల్సిన ఉంటుందని ఎస్ఐ హెచ్చరించారు. వీణవంక మండల పరిధిలో గల గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## బీసీల కళ్లలో మట్టి కొట్టిన కాంగ్రెస్

-బీసీలపై ప్రేమ ఉన్నట్లు రెండేళ్లుగా డ్రామాలు

-హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యం

-స్వయంగా ప్రజల దగ్గరికి వెళ్ళి ఓటు అడుగుతా

-మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి రకరకాల డ్రామాలాడి మొండి చేయి చూపిందని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కమలాపూర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూసర్వర్లు పని చేయడం లేదని కావలసిన సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. కొన్ని జిల్లాల్లో 17% మరికొన్ని జిల్లాల్లో 21% మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు దక్కె అన్నారు. రెండు సంవత్సరాల నిరీక్షణ తరువాత బీసీల కళ్లలో కాంగ్రెస్ పార్టీ మట్టి కొట్టిందని, బీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. గ్రామాల్లో గతంలో పని చేసిన సర్పంచులకు ఇప్పటివరకు బిల్లులు ఇవ్వలేదు. అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు గుణపాఠం తెచ్చుకొని స్థానిక సంస్థలను బతికించాలన్నారు. హుజూరాబాద్‌లో 107 గ్రామపంచాయితీలున్నాయి. మొదటి విడతలో కమలాపూర్ మండలంలో ఎన్నికలు జరుతున్నాయి. 25 ఏళ్లుగా ఈ నియోజకవర్గంలో అన్ని ఎన్నికల్లో అన్ని పదవులు మేమే గెలుచుకుంటూ వస్తున్నామని,వార్డు మెంబర్లు, సర్పంచ్, ఎంపీటీసీ గెలవకుండా ఎమ్మెల్యే గెలవడం అంత సులభం కాదన్నారు. 25 ఏళ్లుగా ప్రజలతో సంబంధం ఉన్న వానిగా పోటీ చేసేవారికి అండగా ఉండి గెలిపిస్తానని మాట ఇచ్చాను. ప్రజల ఆశీర్వాదంతో ఈసారి కూడా గెలిపించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. కాంగ్రెస్, %ది=వా% రెండూ రెండే. గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేవు, కేంద్రం నిధులు మాత్రమే వస్తాయన్నారు. గ్రామపంచాయితీ సిబ్బంది జీతాలు రావాలన్నా కేంద్రం నిధులు మాత్రమే దిక్కు. బీజేపీకి ఓటు వేస్తే ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడ గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాల లోపంతోనే కుంగిన చెక్ డ్యామ్

-బీసీలపై ప్రేమ ఉన్నట్లు రెండేళ్లుగా డ్రామాలు



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కట్టిన చెక్ డ్యాములన్ని నాణ్యత ప్రమాణాల లోపంతోనే కూలిపోతున్నాయని అదే తరహాలో తనుగుల శంభునిపల్లి గ్రామాల మధ్యన గల చెక్ డాం కూలిపోయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి అన్నారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే నాణ్యత లోపంతో కూడిన చెక్ డ్యామ్ పై అనవసరమైన రాజకీయ దుష్ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తనుగుల చెక్ డ్యామును పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు సైతం స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాటలు విని అసలు విషయం తనకు తెలిసినప్పటికీ ఇసుక మాఫియా బ్లాస్టుల వల్లనే మాట్లాడడం బాధాకరమన్నారు. చెక్ డాం కూలిన విషయంలో గత రెండు మూడు రోజుల నుండి స్థానికంగా ఉన్న మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు సైతం బ్లాస్టులు జరిగాయంటూ ఆధారాలు చూపిస్తూ మాట్లాడడం సరికాదని, బ్లాస్ట్ జరిగి ఉంటే డ్యామ్ పూర్తిగా పేలిపోయి ఉండేదని ఆ మాత్రం కూడా తెలియకుండా మాట్లాడడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కావాలనే ప్రచారం చేస్తూ తమ ఉనికి నిలబడడం కోసం టిఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అసత్యపు ఆరోపణలు మానుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా మాట్లాడాలని లేనట్లయితే రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. విచారణ జరుగుతుంది నిందితులు ఎవరైనా తాట తీస్తాం...తనుగుల చెక్ డ్యాం పై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ ఆలయంలో పది చెక్ డ్యాములు నిర్మిస్తే ఇప్పటివరకు ఎనిమిది కూలి పోయాయని మిగిలిన రెండు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. కోట్ల రూపాయల పెట్టి నిర్మించిన చెక్ డ్యాములను మెదడున్న ఏ వ్యక్తి కూడా కూల్చరని అది అందరికి కావలసిన నీటి వనరుల కోసం నిర్మించిన డ్యామ్ ను స్వార్థం కోసం కూల్చివేసే నైజం కాంగ్రెస్ పార్టీ నేతలకు కానీ నాయకులు కార్యకర్తలకు కానీ లేదని వారు అన్నారు. ఇసుక మాఫిను పెంచి పోషించింది ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు.

## కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు

### ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

### దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న కౌశిక్ రెడ్డి

### సీఎం పై చేసిన వ్యాఖ్యలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం):** రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత హుందాగా ప్రవర్తించాలని ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిని పట్టుకొని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని ఇలాంటి పద్ధతి మార్చుకోకపోతే భౌతిక దాడులకు సైతం వెనకాడబోమని హుజూరాబాద్ కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించారు. శుక్రవారం రోజున హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి ప్రోటోకాల్ లో ఉన్న వ్యక్తి గురించి ఇలా మాట్లాడడం సిగ్గు చేటని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసే సమయంలో ముఖ్యమంత్రి ఫోటో లేకుండా చెక్కులు పంచుతున్నాడని ఆది భయం కాదా అని అన్నారు. పైకి గంభీరపు మాటలు మాట్లాడుతూ లోలోపల భయపడే వ్యక్తి కౌశిక్ రెడ్డి అని,ఎమ్మెల్యే అధికార నివాసాన్ని తన పార్టీ ఆఫీసుగా మార్చుకొని ప్రోటోకాల్ తప్పుతున్న కౌశిక్ రెడ్డికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ తడాఖా ఏంటో చూపిస్తామని అన్నారు. బుద్ధి మార్చుకొని హుజూరాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని,ఓట్లు వేయకపోతే చస్తాం అని సెంటిమెంట్ డైలాగులు కొట్టి,గెలిచిన తరువాత రూపాయి నిధులు తీసుకురాకపోగా హుజూరాబాద్ పరువు తీస్తున్నాడనీ అన్నారు. ఇకపై కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులపై చిల్లర మాటలు మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

### కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

-దిష్టిబొమ్మ దహనం - పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం):** కరీంనగర్ కలెక్టరేట్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాటలపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట నాయకులు సాయిని రవి టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాట్లాడుతూ "ఒక ప్రజా ప్రతినిధిగా ఉండి విచక్షణ కోల్పోయి మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అన్నారు.. ముఖ్యమంత్రిపై నోటికి ఎంత వస్తే అంతలా అసభ్య పదజాలంతో విమర్శలు చేయడం అంగీకారయోగ్యం కాదు" అని మండిపడ్డారు...కౌశిక్ రెడ్డి పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేస్తూ జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐకి ఆయన ఫిర్యాదు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి గూడెపు సారంగపాణి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్ మానుపాటి సూర్య నాయినేని రాజేశ్వర్ రావు యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుమ్మరి శ్యామ్ గంగరపు మహేష్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పంజల అజయ్ గౌడ్ సీనియర్ నాయకులు ఆడెపు కిరణ్ కుతడి తిరుపతి సుమన్ విన్ను తదితరులు పాల్గొన్నారు..

## మహిళా లోకాన్ని అక్షరాస్యత వైపు నడిపించిన జ్యోతిరావు పూలే



**కరీంనగర్, నవంబర్ 28 (నినాదం):** మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంతోపాటు నగరంలోని శాతవాహన యూనివర్సిటీ మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద కార్యక్ర మాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ హాజరై పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ హాజరై జ్యోతిభా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ మాటా ్డుతూ, కుల వివక్ష నిరక్షరాస్యత సతీసహగమనం పై ప్రజలను జాగృతం చేసి మహాత్మా అయినా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకొని ఘన నివాళులు అర్పించడం జరిగింది, 18వ శతాబ్దంలో ఈ దేశ రూప్ రేఖలను మార్చిన మహనీయుడు, విద్య నేర్చుకోవడం ద్వారానే సమాజంలో కుల వివక్షను నిర్మూలించగలం అని నమ్మి తన సతీమణి సావిత్రి బాయి పూలేతో కలిసి ఎన్నో సమస్యలను ఎదుర్కొని దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమం ద్వారా మహిళ లోకాన్ని అక్షరాస్యత వైపు నడిపించిన మహనీయుడు పూలే, అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు గురువుగా, అగ్రకులాల చేత అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, సంఘసంస్కర్తగా తత్వవేత్తగా వారు చేసిన సేవలు మరువలేనివి, 1874 ఫిబ్రవరి 12 న శివాజీ సమాధిని వెలికి తీసి ఆయన జయంతి ఉత్సవాలను జరిపిన గొప్ప నాయకుడు జ్యోతిబా పూలే. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆయన చూపిన మార్గాన్ని అన్వేషిస్తూ వారి ఆలోచన విధానాలను ఆశయాలను కొనసాగిస్తుందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులవివక్షను రూపుమాపడంలో విఫలమైందని, కుల మతతత్వ రాజకీయాల పట్ల అవలంబిస్తున్న విధానాలను మానుకోవాలని కోరుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్, శ్రావణ్ నాయక్ బానోతు, మడుపు మోహన్, పత్తి మధు, కర్ర రాజశేఖర్, కల్వల రామ్ చందర్,వెన్నం రజిత రెడ్డి, అహమ్మద్ అలీ, కుర్ర పోచయ్య, వంగల విద్యాసాగర్, తోట అంజయ్య, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, పెద్ది గారి తిరుపతి,రోళ్ళ సతీష్, గంగుల దిలీప్, ఇమ్రాన్, నాగుల సతీష్,కుంబాల రాజ్ కుమార్, వీర దేవేందర్, విక్టర్, హైమద్, రామిడి తిరుపతి, నూనె గోపాల్ రెడ్డి, మంద మహేష్, మాదాసు శ్రీనివాస్, అనరాస్ కుమార్, బాశెట్టి కిషన్, పర్వత మల్లేశం, నూనె గోపాల్ రెడ్డి, సరిల్ల రతన్ రాజ్, మీసా రమాదేవి పాల్గొన్నారు

## ఆల్ఫోర్స్ స్కూల్ లో వండర్ వరల్డ్ ఫెస్ట్



**కరీంనగర్, నవంబర్ 28(నినాదం):** స్థానిక వావిలాల పల్లి లోని ఆల్ఫో ర్స్ టైనీ టాట్స్ ప్రీ ప్రైమరీ బ్లాకులో వండర్ వరల్డ్ ఫెస్ట్ నిర్వహించబడినది దీనికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు ఈ ఫెస్టిను మూడు విభాగాలుగా వర్ణించడం జరిగింది. మొదటిది విఎన్ఆర్ ఎయిర్ లైన్స్ రెండవది ఆల్ ఫోర్స్ ఫైర్ లెస్ రెస్టారెంట్ మూడోది కమ్యూనిటీ హెల్పర్స్ ఈ విషయాలపై డాక్టర్ వి నరేందర్ రెడ్డి, చక్కటి వివరణ ఇచ్చారు విద్యార్థులకు ఏర్పోర్ట్ అంటే ఎయిర్ లైన్స్ అంటే ఏమిటో చక్కగా వివరించారు విద్యార్థులకు జంక్ ఫుడ్ తినడం వలన వచ్చే వ్యాధుల గురించి తెలియజేశారు జంక్ ఫుడ్ తినడం మానేయాలని చెప్పారు. కమ్యూనిటీ హెల్పర్స్ గురించి అనగా డాక్టర్లు,రైతులు,టీచర్లు, సైనికులు ఇతరుల యొక్క ప్రాముఖ్యతను వర్ణించారు. తమ అమూల్యమైన సేవలతో సమాజానికి ఎంతో తోడ్పడుతున్నారు. విద్యార్థులు చక్కగా తమ విభాగాలలో నైపుణ ప్రదర్శించారు వారిలో ఉన్న సృజనాత్మకతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రిన్సిపల్, టీచర్లు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులకోసమే పంచాయతీ ఎన్నికలు

-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ



**కరీంనగర్, నవంబర్ 28(నినాదం)** కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకోసమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న ఆశావహులతో బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా నగర్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అసలు పంచాయతీ ఎన్నికలు ఎందుకోసం జరుగుతున్నాయి,ఏం ఆశించి అభ్యర్థులను గెలిపించాలనే విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. ఊరు అభివృద్ధి కావాలంటే కావాల్సిన నిధులు ఇచ్చే సత్తా ఉన్న పార్టీ ఏది? ఆ నిధులను తెచ్చే సత్తా ఉన్న నాయకుడెవరనే విషయం గమనించాలని అన్నారు. ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్న పార్టీ ఏది? ఊరు సమస్యలపై నిరంతరం కొట్లాడుతున్న నాయకుడెవరని ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు.

## కోటిలింగాల ఆలయ హుండీ లెక్కింపు



**వెల్గటూర్, నవంబర్28 (నినాదం న్యూస్):** మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ హుండిని ఆలయ సిబ్బంది శుక్రవారం లెక్కించారు. కార్తీక మాసం ముగిసిన సందర్భంగా ఆలయ హుండీ లెక్కించగా ఆదాయం 2,73,695 రూపాయల ఆదాయం వచ్చింది. ఈఓ .ఆలయ హుండీ ఆదాయాన్ని ఆలయ అర్చకులు,సిబ్బంది, అధికారుల సమక్షంలో లెక్కించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాజమౌళి, ఈ ఓ కాంతారెడ్డి, ఆలయ చైర్మన్ రమేష్,ధర్మకర్తలు వెంకటేష్,రవి, రాయ కోటయ్య,సత్యసాయి సేవా సమితి జగిత్యాల జిల్లా మహిళా బృందం,అర్చకులు నాగరాజ్ శర్మ, సంజీవ్ శర్మ,ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గోడ ప్రతుల ఆవిష్కణ




**కరీంనగర్, నవంబర్ 28(నినాదం):** కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహాయోధుడు కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు కరీంనగర్ నుండి బయలుదేరిన రోజున దీక్షా దివస్ గా జరుపుకుంటున్నామన్నారు బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ గౌడ్, జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన దీక్ష దివస్ కు సంబంధించిన గోడప్రతులను మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జిల్లా పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నమ అనిల్ కుమార్ మాట్లాడుతూ, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం స్థానిక ఎమ్మెల్యే గంగుల సూచన ప్రకారం డిసెంబర్ 29న నిర్వహించబోయే దీక్ష దివస్ కార్యక్రమం నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయం ఎదురుగా రేపు నిర్వహించనున్నామని.. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యార్థి లోకం తరలిరావాలని కోరారు. ఆనాడు కెసిఆర్ చేసిన త్యాగం నేడు విద్యార్థులు అనుభవిస్తున్న ఫలాలను నేటి విద్యార్థి లోకానికి యువతకు తెలియ చెప్పాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.

## గ్రామ పాలన అధికారుల మండల అధ్యక్షుడిగా బోళ్ల రాజు





**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం):** హుజురాబాద్ మండల గ్రామ పాలన అధికారులు తమ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష కార్య దర్శులు ఆదేశాల మేరకు ఏ కమిటీని ఎన్ను కున్నట్లు వారు తెలిపారు. గ్రామపంచాయతీ పాలన అధికారుల మండల అధ్యక్షుడిగా చెల్పూరు గ్రామ పంచాయతీ అధికారి బోళ్ల రాజు ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా రాంపూర్ జిపిఓ పుట్ట విజయ లక్ష్మి ఉపాధ్యక్షులుగా నారాయణపురం రాజు కోశాధికారిగా సిర్సపల్లి జిపిఓ కొలకాని రాజు ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఆర్గనైజర్ గా వేముల సరిత సభ్యులుగా మేకల సునీత దొనికేల సుమలత ఉడుత అనూష అంతడుపుల రాజు గడ్డం ప్రశాంత్ కుమార్ గోపి భాస్కర్ బైరి నరేష్ లను ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నా రు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ పాలన అధికారుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యలను పరిష్కరించే విధంగా కార్యక్రమాలు చేపడతామని అందరి సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఆ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు పేర్కొన్నారు.

## బిజెపి బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించండి

-బిజెపి బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించండి

-మాజీ మేయర్ బిజెపి నాయకులు యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, నవంబర్ 28(నినాదం)** జిల్లాలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గంగాధర మండలంలోని అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మండలం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న మాజీ మేయర్ బిజెపి నాయకులు యాదగిరి సునీల్ రావు ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, గంగాధర మండలం ఓటర్లను కోరుతూ భారతీయ జనతా పార్టీ తరపున నిల్చున్నటువంటి అభ్యర్థులను గెలిపించమని కోరారు. సర్పంచ్ ఎన్నికలు జరుగుతుంది కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధుల గురించి ఎన్నికలు జరుగుతున్నాయని క్యాబినెట్ మీటింగ్ తర్వాత మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో చెప్పడం జరిగింది 3000 కోట్ల నిధులు,15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సింది గ్రామపంచాయతీ పాలకవర్గాలు లేకపోవడం వల్ల నిధులు ఆగిపోయినయ్ కాబట్టి పాలకవర్గం ఏర్పడితే ఆ నిధులు వస్తాయి ఆ నిధుల తోటి గ్రామాలు అభివృద్ధి జరుగుతాయి అని వారు చెప్పడం జరిగింది, చాలా సందర్భాల్లో ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నప్పుడు గ్రామాల అభివృద్ధికి గత రెండు సంవత్సరాల గా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఈరోజు వరకు కేంద్ర ప్రభుత్వం నిధులు తప్పితే ఒక్క నయా పైసా నిధులు కూడా గ్రామాలకి విడుదల చెయ్యలేదు అన్నారు. ఎక్కడ కూడా అభివృద్ధి కార్యక్రమాలు జరిగిన పరిస్థితి లేదు ఒక లైట్ పోతే లైట్ పెట్టే పరిస్థితి లేదు ఎక్కడైనా అపరిశుభ్ర వాతావరణముండే బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి లేదు పారిశుధ్య కార్మికుల చీపుర్లు అరిగిపోతే కొనిచ్చే నాధుడు లేదు వాటర్ సప్లై కు సంబంధించి సమస్య వస్తే పరిష్కరించే నాదుడు లేదు కొత్త రోడ్డు వెయ్యాలన్న కొత్త మోరి నిర్మించాలన్న ఒక రూపాయి నిధులు లేకుండా స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పూర్తిగా నిర్వీణం అయిపోయినటువంటి పరిస్థితిలో గ్రామపంచాయతీలు ఉన్నాయి అన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

**కోదాడ(నినాదం):** మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి ని శుక్రవారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాయకులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ రోడ్డులోని అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం పాండు, కాంపాటి. శ్రీను, పంది తిరుపతయ్య, గంధ రంగయ్య, కత్తి సైదులు, బాజన్, కాంపాటి పుల్లయ్య, పిడమర్తి గాంధీ, పాలడుగు సంజీవ్, గంధం జాని, కుడుముల రాంబాబు, ఖాజా గౌడ్, కారుమంచి శ్రీనివాసరావు,దాదావాలి, ఫిరోజ్,రఫీ, పిడతల శ్రీను, రజని, కుడుముల రాజు,గండెపంగు రవి, వీరబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం





## కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ( నినాదం):** క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకున్నప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సిసిఆర్ విద్యానిలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 19వ సిఎస్ఏ జాతీయ స్థాయి క్రీడా పోటీల విజేత లకు బహుమతులు అందజేసి మాట్లాడారు. జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించి సీసీ ఆర్ విద్యా నిలయం కోదాడ కు జాతీయ స్థాయి లో వన్నె తెచ్చిందని కొనియాడారు. సిసిఆర్ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమన్నారు. కాగా ఎమ్మెల్యే తమిళం మాట్లాడి తమిళ నాడు రాష్టం క్రీడాకారులను ఉత్తేజ పరిచారు.. కాగా గత నాలుగు రోజులుగా హోరీ గా జరిగిన జాతీయ స్థాయి క్రీడలకు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర లనుండి 29 పాఠశాలల నుండి 1450మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించారు. ప్రోవిన్షియల్ సుపీరియర్ ఉడుముల శౌరీలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ సుపీరియర్ జనరల్ సిస్టర్ ఆల్ఫోన్సా, సిస్టర్ నక్షత్రం, సిస్టర్ శాంతా మేరీ, సిస్టర్ ఇరుదయం జూలియట్, సిస్టర్ విజయ ఫాదర్ ఫజోసాఫ్ రెడ్డి పాఠశాల హెచ్ఎం సిస్టర్ అన్ జ్యోతి, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఎంఈఓ సలీం షరీఫ్,బాల్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, లామ్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్**



**మహబూబాబాద్ 28 నవంబర్ (నినాదం):** ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు తెలిపారు. శుక్రవారం అయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లేనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లా లోని మండలాల ఎం.పి.డి.ఓ లు, తహసిలార్ లతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు మూడు దశలలో నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో గూడూరు, ఇనుగుర్తి, కేసముద్రం, మహబూబాబాద్,నెల్లికుదురు (5)మండలాల లోని 155 గ్రామపంచాయతీలకు 1338 వార్డు లకు నేటి (ఈ నెల 27 తేదీ) నుండి నామినేషన్ల స్వీకరిస్తున్నట్లు, తేదీ. 11.12. 2025 గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. 2.9.2025 ఫోటో ఎలాక్టోరల్ రోల్ ప్రకారం జిల్లా లోని 18 మండలాల్లో మొత్తం 5,56,780 మంది ఓటర్లు ఉండగా 273692 పురుషులు, 283064 మహిళలు, 24 ట్రాన్స్జెండర్స్ ఉన్నారని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కగా అమలయ్యేలా నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. 4932 బ్యాలెట్ బాక్స్ లను అందుబాటులో వుంచినట్లు అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్ మెటీరియల్ కిట్లుపంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు 1818 పి ఓ లు,2580 ఓ పి ఓ లను నియమించినట్లు తెలిపారు. మొదటి, రెండవ, మూడవ విడతలలో, పోలింగ్ జరిగే పోలింగ్ స్టేషన్లలో సమస్యాత్మకమైన గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ తో పాటు మైక్రో అబ్జార్వర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో క్లస్టర్లను ఏర్పాటు చేశామని నామినేషన్ దాఖలాలు చేసే అభ్యర్థులు వారి క్లస్టర్ లో సూచించిన గ్రామపంచాయతీలలో నామినేషన్ సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఓటింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ వీడియోగ్రఫీ ద్వారా రికార్డ్ చేయడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను పరిశీలించడానికి వ్యయ పరిశీలకులను కూడా సిద్ధం చేశామని , సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు 5 వేల జనాభా కు పైగా ఉన్న గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి 2 లక్షల 50 వేల రూపాయల వరకు వార్డ్ సభ్యులకు 50 వేల రూపాయలు, 5వేల జనాభా తక్కువగా ఉన్న గ్రామాలలో ఒక లక్ష 50 వేల రూపాయలు వార్డ్ సభ్యులు 30 వేల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. 24 ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, జిల్లా సరిహద్దుల్లో (07) ఎస్ఎస్టి బృందాలను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల అభ్యర్థులకు ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా కేంద్రంలో , స్థానిక ఎంపీడీవో కార్యాలయాలలో హెల్ప్ లైన్ డెస్క్ లను ఏర్పాటు చేశామని వీటి ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు.

# డిపో అభివృద్ధికై ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలి



**చింతపల్లి, నవంబర్ 28 (నినాదం)** దేవరకొండ ఆర్టీసీ డిపోను హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రో షా ఖాన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిపోను, స్థానికంగా ఉన్న రెండు బస్ స్టేషన్ల తో పాటు కొండమల్లేపల్లి బస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దేవరకొండ డిపోలో ఉద్యోగులు ,కార్మికులను ఉద్దేశించి మాట్లాడు తూ మెరుగైన ఉత్తమ సేవలను అందిస్తూ ప్రయాణి కులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని పలు సూచనలు చేశారు. ఉద్యోగులు సమిష్టి కృషితో డిపోను ముందం జలో ఉంచాలని అన్నారు. బస్ స్టేషన్లను, డిపోను పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. కార్మికుల సంక్షేమం కోసం ఆర్టీసీ సంస్థ కృషి చేస్తుందన్నారు. ఉద్యోగులు కార్మికులు ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పని చేస్తూ డిపోను రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం కె.జాన్ రెడ్డి, దేవరకొండ డిపో ఇన్చార్జి మేనేజర్ పడాల సైదులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



**మల్హర్ నవంబర్ 28 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలో కొయ్యూరు చౌరస్తాలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ చైర్మన్ విజయగిరి సమ్మయ్య, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది సమ్మయ్య మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలు ప్రజల గురించి అంటరానితనాన్ని అసమానతలు లేని సమాజ నిర్మాణం కొరకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త పోరాటమే జీవితం మొత్తం త్యాగం చేశాడు వారి ఆశయాలు కొనసాగించాలని కోరుచున్నాము ఇవే వారి నిజమైన నివాళులు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు లకావత్ సవేందర్,తాజుద్దీన్, భద్రం సమ్మయ్య, అక్కినేని సమ్మయ్య, కటకం శ్రీనివాస్, మారూపాక శ్రీనివాస్, శంకర్రావు నరేష్, తిరుపతి, లచ్చన్న, మల్లేష్, కమలుద్దీన్ ,ముకుందం రవి ,రాజిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జాతీయబీసీ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి



**మల్హర్ నవంబర్ 28 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్రం తాడిచెర్ల లో జాతీయ బీసీ సంఘం సీనియర్ నాయకుడు జక్కం రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు జక్కం రాజేందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే పేద ప్రజల గురించి ఎన్నో ఉద్యమాలు చేశారు అగ్ర కులస్తులను ఎదిరించి మహారాష్ట్రలో ఒక ఉద్యమం చేశారు వారి స్ఫూర్తిని తీసుకొని బీసీ ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాల ప్రజలందరూ వారి ఆశయ సాధనలకు కృషి చేయాలని వారి ఆశయాలు కొనసాగించాలని త్వరలో తాడిచెర్ల గ్రామ కుల పెద్దల సహకారంతో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేస్తాం కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు చల్ల కుమారస్వామి, కావేటి సమ్మయ్య, దుబ్బంగి మొండయ్య, చల్ల మురళి, మెట్టు అజయ్, ఆకుల వేణు, దశరథి, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై కళాజాత



**మహాదేవపూర్ నవంబర్ 28, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో శుక్రవారం బాల్యవివాలపై విద్యార్థులకు కళాజాత ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , డి పి ఆర్ ఓ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి సెగ్గం శిరీష కళాబృందం కళాజాత ప్రదర్శన నిర్వహించారు. 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలు, 21 సంవత్సరాల లోపు మగ పిల్లలు పెళ్లి చేసుకుంటే జరిగే నష్టాలపై, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వారు వివరించారు. తల్లిదండ్రుల కలలు నిజం చేయాలని తొందరపాటు నిర్ణయాలతో క్షణికావేశానికి లోనై ఆత్మహత్యలు చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జాడి సుమలత, పులి రాధిక, కమ్మల ప్రవీణ్ కుమార్, ఆత్మకూరి మహేందర్ తో పాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## చీకటి మామిడి గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన బిజెపి అభ్యర్థి జీడిమెట్ల జానీ

**మునుగోడు నవంబర్ 28 (నినాదం)** మండలంలోని చీకటి మామిడి గ్రామ పంచాయతీ,సర్పంచ్ స్థానానికి భారతీయ జనతా పార్టీ పార్టీ అభ్యర్థిగా జీడిమెట్ల జానీ శుక్రవారం రోజున నామినే షన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మునుగోడు నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజే శారు. జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు. కర్నాటి లింగయ్య, జిల్లా నాయకులు అనంత నగేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముని కుంట్ల సాయి, చింత లింగయ్య, పులకర నరసింహ, పాలకూరి నరేష్ పాల్గొన్నారు.

# సమయానికి విలువనిచ్చి చదివితే అన్ని రంగాలలో రాణిస్తారు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి





**మునుగోడు నవంబర్ 28 (నినాదం)** సమయానికి విలువనిచ్చి చదివితే అన్ని రంగాల్లో రాణిస్తారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినిలతో అన్నారు. ఉపాధ్యాయురాలు వలే జిల్లా కలెక్టర్ విద్యార్థినిలకు గణితం బోధించి మినీ క్లాక్ గురించి ప్రశ్నలు అడిగి జవాబులు చెప్పిన వారికి చాక్లెట్స్ పంపిణీ చేశారు. శుక్రవారం ఆమె మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడ మండల కేంద్రంలోని, కేజీబీవీ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ను ఆకస్మికంగా తనికి చేశారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ? ప్రిన్సిపాల్ ను అడిగారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ బాగా చదువుతున్నారా? రోజు పాఠశాలకు వస్తున్నారా? మీ పాఠశాలలో వసతులు ఎలా ఉన్నాయి? అని అడిగారు. కెజిబివి పాఠశాల శుభ్రంగా,చాలా బాగుందని కలెక్టర్ మెచ్చుకున్నారు. పాఠశాల మొత్తం తిరిగి వసతులు ఎలా ఉన్నాయని? గదులు చాలా బాగున్నాయని అన్నారు. పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల సంఖ్యను పాఠశాల బోర్డు మీద చూసి తహసీల్దార్ తో విద్యార్థులు ఎందుకు రాలేదో తెలుసుకొని పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆమె గణిత శాస్త్రం బోధిస్తూ దివ్య, ప్రణతి, కీర్తన అనే ముగ్గురు విద్యార్థులతో బోర్డుపై మినీ క్లాక్ డ్రాయింగ్ వేయించి విద్యార్థులనిలను ప్రశ్నలు అడిగారు. జవాబు చెప్పిన విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు .విద్యార్థులు బాగా చదువుకొని సమయానికి విలువ ఎక్కువ ఇచ్చి చదువుకుంటే అన్ని రంగాలులో అభివృద్ధిలోకి వస్తారన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి ప్రయోజకులు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో, చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్ ,ఎంఈఓ బి శ్రీనివాస్, రవికుమార్. ఎస్ఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికలకు... 50 రకాల గుర్తులు



**కోదాడ( నినాదం):** పంచాయతీ ఎన్నికలకు మొత్తం 50 రకాల గుర్తులను ఎన్నికల సంఘం ఎంపిక చేసింది. అభ్యర్థులకు 30, సర్పంచ్ వార్డు సభ్యులకు అభ్యర్థులకు 20 మంది గుర్తులు కేటాయించారు. సర్పంచ్ అభ్యర్థుల బ్యాలెట్ పేపర్ పింక్ గులాబీ రంగులో, వార్డ్ మెంబర్ బ్యాలెట్ పేపర్ తెల్లని రంగులో ఉంటాయి. ఇప్పటికే ముద్రించిన బ్యాలెట్ పేపర్లు జిల్లాలకు చేరుకున్నాయి.

**సర్పంచ్ అభ్యర్థుల గుర్తులు ఇవే..**
రింగు, కత్తెర, బ్యాట్, ఫుట్‌బాల్, లేడీస్ పర్స్, టీవీ రిమోట్, టూత్పేస్ట్, స్పానర్, చెత్త డబ్బా, బ్లాక్ బోర్డు, బెండకాయ, కొబ్బరి తోట, వజ్రం, బకెట్, డోర్ హ్యాండిల్, టీ జల్లెడ, చేతి కర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, బ్యాట్స్‌మెన్, పడవ, బిస్కెట్, ఫ్లూట్, చైన్, చెప్పులు, బెలూన్, స్టంప్స్.

**వార్డు సభ్యుల అభ్యర్థుల గుర్తులు..**
గౌను, గ్యాస్ పొయ్యి, స్టూల్, గ్యాస్ సిలిండర్, బీరువా, ఈల, కుండ, డిష్ యాంటినా, గరాట, మూకుడు, ఐస్క్రీం, గాజు గ్లాసు, పోస్ట్ డబ్బా, ఎన్వలప్ కవర్, హాకీ స్టిక్, బాల్, నెక్ టై, కటింగ్ ప్లేయర్, పెట్టె, విద్యుత్ స్తంభం, కేటిల్. గుర్తులను

## పకడ్బందీగా నామినేషన్లు స్వీకరించాలి



**కోదాడ/అనంతగిరి (నినాదం):** పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా నామినేషన్లు స్వీకరించాలని అనంతగిరి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. శుక్రవారం అనంతగిరి మండలం వెంకట్రాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అభ్యర్థుల నుంచి తీసుకునే నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఏవైనా అనుమానాలుంటే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరిసింగ్ నాయక్ , పంచాయతీ కార్యదర్శులు నాగలక్ష్మి, విజయలక్ష్మి, కవిత ఉన్నారు.

## పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో జిల్లా టీం తనిఖీ



**నల్లబెల్లి, నవంబర్ 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లి గ్రామ పరిధిలోని పంతులు పల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా స్థాయి ప్రత్యేక బృందం తనిఖీ చేసింది. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వోదెల పార్థసారథి, టీం సభ్యు డు తాటిపెల్లి చైతన్య పాల్గొన్నారు. పాఠ శాల హెడ్‌మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి సమక్షంలో అధికారులు పాఠశాల నిర్వహణపై ప్యానల్ ఇన్‌స్పెక్షన్ చేశారు. అధికారులు ఉదయం ప్రార్థనా సమయం నుంచి సాయంత్రం పాఠశాల ముగింపు వరకు పాఠశాల పూర్తి వ్యవస్థను పరిశీలించారు.

**తనిఖీలో పరిశీలించిన అంశాలు**
ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు, విద్యార్థుల శైక్షణ ప్రగతిపై రికార్డులు, పాఠశాలలోని మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత మధ్యాహ్న భోజనం నాణ్యత లెసన్ ప్లాన్స్, పీరియడ్ ప్లాన్స్ బోధన-అభ్యసన సామాగ్రి టి ఎల్ ఎం, ఫార్మేటివ్, సమ్మేటివ్ జవాబు పత్రాల, మూల్యాంకనం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్‌బుక్స్, అలైన్‌మెంట్ రికార్డులు, విద్యార్థుల ఆటలు, పాటలు, స్కిట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, పనితీరుపై సంతృప్తి,విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, పాఠశాల నిర్వహణ పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత మెరుగైన పనితీరుకు అవసరమైన కొన్ని సూచనలు, సలహాలు కూడా అందజేశారు.

## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములకు నిత్యఅన్న దానం



**మునుగోడు నవంబర్ 28 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని,శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది. తేదీ 28-11-2025 శుక్రవారం 19వ.రోజు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించిన మార్గం శేఖర్ యాదవ్ మేన కోడలు చార్విక పుట్టినరోజు సందర్భంగా, అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించారు. అన్న సంతార్పణ కార్యక్రమం నిర్వహించడం వారి పూర్వ జన్మ సుకృతం అని వారి అదృష్టంగా భావించారు.. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలి అని అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలి అని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో, అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, చెవగొని మహేష్ గౌడ్, కళ్లెం నాగరాజు గౌడ్, వరగంటి వెంకటేష్ గౌడ్, స్వాములు పోల్దాస్ రాజు, చెరుకు రాము గౌడ్, ఉష్కగుల శ్రీశైలం గౌడ్, దాసరి మురళిస్వామి, వంగూరి శ్రీను, చెవగొని గణేష్ గౌడ్, మార్గం శేఖర్, బందారాపు శివగౌడ్, అందోజు సన్నిధ్ చారి, అప్పడి శేఖర్ రెడ్డి, బోడిగే భానుగౌడ్, చెరుకు చైతన్న, చందుగౌడ్, తోర్పునూరి సాయి, సాయిలుగౌడ్, శివ ప్రసాద్ గౌడ్, కల్యాణ్ స్వామి, ఆలయం కమిటి మెంబెర్స్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియ నిర్వహించాలి



**నూతనకల్ నవంబర్ 28 నినాదం :** ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని,నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్లో నమోదు చేయాలని అధికారులకు జనరల్ అబ్జర్వర్ జి.రవి సూచించారు. నూతనకల్, ఎర్రపాహడ్ నామినేషన్ క్లస్టర్లను పరిశీలించడం జరిగింది. నోటీసు బోర్డుపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రవర్తనా నియమవళి పక్కగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎంపీడీవో సునీత,తాసిల్దార్ శ్రీనివాసరావు,ఎస్సై నాగరాజు, అధికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితర పాల్గొన్నారు.

## ఆంగ్ల భాష ఉపాధ్యాయ అసోసియేషన్ ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు



**చింతపల్లి, నవంబర్ 28(నినాదం)** ఆంగ్లం భాష ఉపాధ్యాయ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలను శుక్రవారం నిర్వహించారు.మండల స్థాయిలో జరిగిన స్ట్రీమ్ 1 ప్రభుత్వ పాఠశాల వక్తృత్వ పోటీ సీనియర్ విభాగం లో గొడకొండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని రామగిరి కృష్ణ సాయి ప్రథమ బహుమతి పొంది జిల్లా స్థాయికి ఎంపికైంది. జిల్లా స్థాయికి ఎంపికైన కృష్ణ సాయిని పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కృష్ణ వేణి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల భాషా బోధకులు బాల్ రెడ్డి , కిరణ్ కుమార్ , నజీయా , శ్రీవాణి , తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బ్యాంకు అకౌంట్ తప్పనిసరి

**కోదాడ/అనంతగిరి (నినాదం):** రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా నూతన బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయవలసి ఉంటుందని అనంతగిరి ఎంపీడీవో హరిసింగ్ నాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అన్ని బ్యాంకులలో నూతన ఎకౌంటు ఓపెన్ చేసేందుకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు .సేమ్ బ్యాంకులో కరెంట్ అకౌంట్ కూడా ఓపెన్ చేసుకోవచ్చు లేదా పోస్ట్ ఆఫీస్ నందు లేదా ఇతర బ్యాంకులలో అకౌంట్ ఓపెన్ చేసుకోవచ్చన్నారు. నామినేషన్ వేసేటప్పుడు నూతన బ్యాంక్ అకౌంట్ పాస్బుక్ తప్పనిసరిగా జత చేయవలసి ఉంటుందని ఈ సందర్భంగా సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు అవకాశం ఇవ్వాలి



**కోదాడ /అనంతగిరి ( నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలలో అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ తరపున 50 శాతం యువకులను పోటీలో నిలిపి వారికి పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని ఖానాపురం గ్రామానికి చెందిన యువకులు కోరారు. ఈ మేరకు పార్టీ తరపున నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని, ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనగాల వీరయ్య కు వినతి పత్రం అందించారు. తప్పనిసరిగా మండల పార్టీ దృష్టికి విషయం తీసుకువెళ్తానని వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల వీరయ్య ,సురగాని చంద్రశేఖర్ ,గోవింద మహేష్, గాదె రామారావు,గాదె సైదాబాబు, హరీష్ ఉన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**జిల్లా స్థాయి జాబ్ మేళా నిర్వహణపై సమీక్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం)** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి జాబ్ మేళా నిర్వహణ పై వివిధ కళాశాలల యాజమాన్యాలు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా టాస్క్ రీజనల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జాబ్ మేళా (ప్లేస్ మెంట్ డ్రైవ్) నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. జాబ్ మేళా కార్యక్రమానికి వివిధ కంపెనీలు హాజర వుతాయని, షెడ్యూల్ ఖరారు కాగానే కళాశాలలకు సమాచారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. రీజినల్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులలో యువతకు ఉచితంగా నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని,వీటి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. టాస్క్ అందించే వివిధ కోర్సుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మంథని లో మరో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కంపెనీలు మన జిల్లాకు ఉపాధి కల్పించేందుకు వస్తాయని, దానికి అనుగుణంగా మన విద్యార్థులను తన అర్హం చేసుకొని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా లోని ప్రతి కళాశాల నుంచి డిగ్రీ పట్టా తీసుకున్న పూర్వపు విద్యార్థులు,ఫైనల్ ఇయర్ చదువుతున్న కనీసం 50 మంది జాబ్ మేళా కు హాజరు కావాలని, ప్రతి కళాశాల నుంచి ఒక కో ఆర్డినేటర్ ను నియమించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగం పొందేందుకు కొంతమంది అభ్యర్థులకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు రుసుమును సైతం జిల్లా యంత్రాంగం చెల్లించిందని అన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడటం చాలా ముఖ్యమని,ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు కళాశాలలు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కార్మికుడు మృతి



**పెద్దపల్లి, నవంబర్ 28 (నినాదం):** రోడ్డు ప్రమాదంలో ఎన్.టి.పి.సి కార్మికుడు మృతి చెందిన సంఘటన అందుగుల పల్లి వద్ద శుక్రవారం చోటు చేసుకుంది .అందు గులపల్లి గ్రామానికి చెందిన పిడుగు గోపాల్ ఎన్.టి.పి.సి లో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెనక నుండి కారు ఢీ కొట్టడంతో గోపాల్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జాబ్ మేళాతో యువతకు ఉపాధి



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 28 (నినాదం):** నిరుద్యోగ యువతీయువకులకు జాబ్ మేళాతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ అన్నారు.యాదవ చారిటబుల్ ట్రస్ట్ 9వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లాకేంద్రంలోని యాదవ భవన్‌లో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు.తొలుత శ్రీకృష్ణుడికి జ్యోతి ప్రజ్వాలన చేసినంతరం,ట్రస్ట్ ప్రార్థన గీతం ఆలకించినంతరం జాబ్‌మేళాను ప్రారంభించారు.ఈ జాబ్‌మేళాలో 16కంపెనీలు పాల్గొనగా 893మంది నిరుద్యోగులు హాజరయ్యారు.ఇందులో 173మంది ఉద్యోగులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించగా,వారిలో ప్రతిభ కనబరిచిన వారిని వివిధ ఉద్యగాలకు ఎంపిక చేశారు.ఎంపికైన వారిలో 19మందికి ఆయా కంపెనీల ప్రతినిధులు నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈకార్యక్రమంలో మదర్ థెరిస్సా కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ట్రీనీటి ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ వి.అశోక్, అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ యాదవ్,ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు ఓదెల యాదవ్,ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,కో ఆర్డినేటర్స్ బైటెన్ సిల్క్స్ ఇన్స్టిట్యూట్ ఇంఛార్జీ నరేష్, కార్తికేయ హెచ్‌ఆర్ సోల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కార్తికేయ,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



**ధర్మారం నవంబర్ 28 (నినాదం) :** మండల కేంద్రంలో గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో ఈరోజు జ్యోతిరావు పూలే 135 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొల్లి స్వామి మాట్లాడుతూ బహుజనులకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిరావు పూలే ఆయన 1827 ఏప్రిల్ 11న ప్రస్తుత పశ్చిమ మహారాష్ట్ర లో జన్మించి ఈయన పూర్తి పేరు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అలాగే అణచివేతకు గురైన చేరదీసి వారిలో ఆత్మస్థైర్యం నింపి ఆయన సొంత ఖర్చులతో ఆ రోజులలో140 పాఠశాలను ప్రారంభించి స్త్రీ విద్యను అందించారు. స్త్రీలకు విద్య ఎంత ముఖ్యమో సమాజానికి చాటి చెప్పిన మహనీయుడు ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బుల్లి స్వామి గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ధార మధు, గొర్ల కాపరుల మండల మాజీ అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశం, టి జి పి ఏ జిల్లా నాయకులు సుంచు మల్లేశం ఇరుగు రాల రాజనర్సు తిరుమల రాజ మల్లయ్య దూడలచ్చయ్య పాల్గొన్నారు.

## ఎన్.టీ.పీ.సీ. కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు



**గోదావరిఖని నవంబరు 28 ( నినాదం):** ఎన్‌టీపీసీ విద్యుత్ కర్మాగారం నుంచి వస్తున్న కాలుష్యంతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని ఎన్.టి.పి.సి ప్రభావిత మాతంగి కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కొలతల మిషన్లు అమర్చేందుకు వచ్చిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను సోమవారం కాలనీ ప్రజలు అడ్డుకున్నారు. చలికాలంలో మిషన్లు పెట్టి తప్పుడు రీడింగ్‌లు ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని, అసలు కాలుష్యం తీవ్రతను మార్చి చూపే ప్రయత్నం చేస్తున్నారని వాసులు ఆరోపించారు. విద్యుత్ కేంద్రం నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి, బూడిద కారణంగా ప్రజలు శ్వాస సంబంధిత వ్యాధులతో సహా అనేక రోగాలకు గురవుతున్నట్లు తెలిపారు.పొల్యూషన్ సమస్య నుండి బయటపడేందుకు తమ కాలనీని వేరే సురక్షిత ప్రాంతానికి తరలించి పునరావాసం కల్పించాలని వాసులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ దృష్టికి విషయం తీసుకెళ్లినట్లు తెలిపారు.పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కూడా మాతంగి కాలనీని సందర్శించి అక్కడి పరిస్థితులను పార్లమెంటులో ప్రస్తావించారని తెలిపారు. అయినప్పటికీ సమస్యకు పరిష్కారం కనిపించ కపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందనీ కాలనీ వాసులు హెచ్చరించారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ గ్యాంగ్‌పై టాస్క్‌ఫోర్స్ దాడి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలో అక్రమంగా కొనసాగుతున్న ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం మెరుపు దాడి చేశారు. ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ. 65,270 నగదు మరియు ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం ?దహెగాం మండలంలోని ఐనాం గ్రామ శివారులో కొంత మంది యువకులు టోకెన్ పద్ధతిలో కొత్తరకం ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసినట్లు జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తెలిపారు. నిందితులు 1 నుండి 100 వరకు గల టోకెన్లను ఉపయోగించి ఈ జూదాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో లైవ్ వీడియోలు పోస్ట్ చేస్తూ, తమ టోకెన్లకు పెద్ద మొత్తంలో ప్రైజ్ మనీ వస్తుందని ప్రజలను నమ్మించారన్నారు.?పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయనే ఆశ చూపించి వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు..?ప్రతి టోకెన్‌ను సుమారు రూ. 1000 చొప్పున అమ్ముతున్నారని తెలిపారు. వీరి వద్ద నుండి రూ. 65,270లు నగదు, ?5 మొబైల్ ఫోన్లు, ?స్టీల్ బాక్స్ మరియు టోకెన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ?ఈ జూదంతో సంబంధం ఉన్న పెరుగు వినోద్,? గోమసా హరిదాస్, ?జుమ్మిడి వసంత్,? కొండగుర్ల నాగేందర్,? దుర్గం వెంకటేష్ పై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు సిఐ వివరించారు. ?ఈ దాడిలో సీఐ రాణా ప్రతాప్‌తో పాటు ఎస్ఐ రాజు కందూరి, పోలీసు సిబ్బంది మహ్మద్, విజయ్, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటానికి పాలాభిషేకం



**గోదావరిఖని నవంబరు 28 ( నినాదం):** రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన నేపథ్యంలో రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పవర్ ప్లాంట్ రాకతో రామగుండం, గోదావరిఖని పరిసర ప్రాంతాల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని తెలిపారు.ప్రాజెక్టును రామగుండానికి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లకు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడటం ప్రజల ప్రయోజనాలను దెబ్బతీయడమే. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి, ఎన్‌టీపీసీ ప్రాజెక్టుల నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించడంతో రామగుండం, గోదావరిఖని తీవ్ర నష్టపోయాయిని విమర్శించారు.ప్రస్తుతం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రోడ్లు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, మార్కెట్ ఏరియా, షాపింగ్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ప్రాంత అభివృద్ధి, పారదర్శక పాలన, స్థానిక యువత ఉపాధి కోసం తీసుకునే ప్రతి అడుగులో కాంగ్రెస్ ప్రభుత్వానికి లారీ సంఘం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజా మొయినుద్దీన్, సుభాని, ప్రభాకర్ రెడ్డి, రాజేశం, సలీం పాషా, రాజిరెడ్డి, ముస్తఫా, శ్రీనివాస్, అక్బర్, రాజయ్య, తరుణ్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, రవి తదితర లారీ యజమానులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**గోదావరిఖని నవంబరు 28 ( నినాదం):** కరీంనగర్ మెడ్ కవర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐజేయు అనుబంధ టీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు వంశీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, పలువురు సీనియర్ జర్నలిస్టులతో కలిసి వంశీ, పూదరి కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆధునిక సమాజంలో అనేక రకాల వ్యాధులు మానవ జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నారు. ప్రధానంగా గుండె సంబంధిత వ్యాధులతో అకాల మరణం పొందుతున్న వారి సంఖ్య అధికమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక ఒత్తిళ్ల మధ్య వృత్తిని కొనసాగించే జర్నలిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. క్లబ్ విజ్ఞప్తి మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం, శిబిరానికి హాజరైన సుమారు 150 మంది జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు టెస్ట్ రిపోర్టులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి గడ్డం శ్యాం కుమార్, సీనియర్ జర్నలిస్టులు అల్లంకి లచ్చయ్య, కోల లక్ష్మణ్, దయానంద్ గాంధీ,%ఖ%. చంద్రశేఖర్, పాలకుర్తి విజయ్ కుమార్, మ్యాజిక్ రాజా, కే. ఎస్.వాసు, మామిడి అశోక్, కోలేటి భాస్కర్, ఎస్.కే. శంకర్,భైరం సతీష్, మామిడి సత్యనారాయణ, తాడబోయిన రాజ్ కుమార్, మిక్కిలినేని శ్రీనివాస్, పరస శ్రీనివాస్, రమేష్, సురభి శ్రీధర్, శంకర్, ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీ.సీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్‌ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించాలి

**-మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని నవంబరు 28 ( నినాదం):** బీ.సీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని గోదావరిఖని లోని టి.జి.బి.కే .ఎస్. ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ తీర్మానాల ద్వారా బీ.సీ రిజర్వేషన్లు సాధ్యం కాదని, రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని చందర్ అన్నారు. బీజేపీ%-%కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో వీరికి గట్టి చెక్ పెట్టాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు.గత రెండేళ్లుగా కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ నాయకులు ప్రజల వద్దకు వస్తే, పెన్షన్ 4 వేల రూపాయలు, కల్యాణలక్ష్మి తులం బంగారం, మహిళా విద్యార్థినులకు స్కూటీలు, రైతు బంధు, రైతు బీమా ఏది అమలు చేశారని నిలదీయాలని సూచించారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి తిరస్కరణ తప్పదని, బీఆర్ఎస్ విజయడంక ఖాయం అని చందర్ ధీమా వ్యక్తం చేశారు.రామగుండం నియోజకవర్గంలోని 27 గ్రామ పంచాయతీలకు బీఆర్ఎస్ తరఫున ఇన్‌చార్జీలు, కో ఆర్డినేటర్లు నియమించామని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి కార్యకర్త కట్టుదిట్టంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కోరుకంటి చందర్ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహనీయుల ఆశయాలను నేటి తరానికి చేరవేస్తూ, వారి స్ఫూర్తితో ప్రజల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, గోప్ప అయులయ్య యాదవ్, బోడ్డు రవీందర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణి పాల్గొన్నారు.

## సమాజ స్థాపన పోరాటకై అలుపెరుగని యోధుడు పూలే

**బహుజనులకు విద్యను అందించిన మహానుభావులు**

**బీ.సీ.జే.ఏ.సీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్**



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ (28):** బహుజనులకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు,సమ సమాజ స్థాపకుడు జ్యోతిభాపూలే అని పెద్దపల్లి బీ.సీ జే.ఏ.సీ వైస్ చైర్మన్ కొండి సతీష్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు.ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ, సమసమాజం, సమానత్వం కోసం పోరాడిన యోధుడు పూలే అన్నారు. శ్రమ జీవులు,రైతులు, మహిళలు, బాలికలు అణగారిన వర్గాల వారి అభ్యున్నతికి తోడ్పాటును అందించాడని కొనియాడారు. తన భార్యనే తొలి ఉపాధ్యాయురాలిగా చేసి మహిళల విద్యకు పునాదివేసిన మహనీయుడు పూలే అని కీర్తించారు. మహిళలకు చదువు అక్కరలేదని, భావిస్తున్న సమయంలో భారత దేశ చరిత్రలోనే మొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసింది పూలే దంపతులేనని కొనియాడారు.సత్య శోధక సమాజంను ఏర్పాటు చేసి సమాజంలో అంటరానితనం,కుల వివక్ష, అంధ విశ్వాసాలపై పోరాటం చేసి ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్ అంబేద్కర్ పూలే మార్గంలోనే నడిచి దేశానికి అతి గొప్పదైన రాజ్యాంగాన్ని అందించారన్నారు. పూలే చూపిన మార్గాన్ని అనుసరించి బీ.సీలు హక్కులు,రిజర్వేషన్ల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.సీ జే.ఏ.సీ జిల్లా కన్వీనర్లు,కో కన్వీనర్లు బొల్లం భూమేష్,అబ్దుల్ మాలిక్, సలేంద్ర కొమురయ్య,అంజయ్య, భూమయ్య, కోమిటిపల్లి సధానందం, కోమిటిపల్లి రాజేందర్, అలువాల రాజేందర్,ఆకుల స్వామి వివేక్ పటేల్,రవీంధర్, శ్రీనివాస్, కిరణ్,శ్రీనివాస్,బొడ్డుపల్లి రామ్మూరి తదితరులు ఉన్నారు.

## ఆ స్వామిపై సేవా ధర్మంతో .. గత 16 యేండ్లు గా అన్నప్రసాద వితరణ

**ప్రతిరోజు 200 మందికి బిక్ష**

**చైర్మన్ సాయిరి మహేందర్ గురుస్వామి**

**మాలదారులకు నిత్య సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సాయిరి దంపతులు**



**సుల్తానాబాద్, నవంబర్ 28 (నినాదం):** స్వామిపై మమకారంతో గత 16 సంవత్సరాలుగా అయ్యప్ప మాల దారులకు నిత్య అన్నప్రసాద వి తరణ కార్యక్రమం కొనసాగిస్తూ చైర్మన్ సాయిరి మహేందర్ గురు స్వామి అందరికీ ఆదర్శంగా ని లుస్తున్నాడు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శాస్త్రినగర్ అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవా రం నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పలు వురితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈనెల 28 నుండి నిత్య అన్నప్రసాద వితరణ జనవరి 14, 2026 వరకు కొనసాగుతుందని చెప్పారు.గత 16 యేండ్లు గా అయ్యప్ప స్వామి భక్తులకు శాస్త్రి నగర్ శ్రీ అభయ ఆంజనేయస్వామి స్వామి దేవాలయ ఆవరణలో నిరంతరంగా అన్నప్రసాద వితరణ మహోత్సవాన్ని నిర్వహిస్తూ, ఆ స్వామి పై సేవా ధర్మంతో మేళవించిన నిత్య అన్నదాన నిర్వాహకుడు ఇప్పుడు ఈ పుణ్యక్షేత్రంలో మరో ఆధ్యాత్మిక కేంద్రాన్ని సృష్టించాడు. ఈ పుణ్య యజ్ఞంలో భాగంగా శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణం పూర్తి చేసి స్వామివారి అనుగ్రహం, దాతల సహకారంతో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి మిట్టపల్లి మురళీధర్, శ్రీ వేణుగోపాలస్వామిఆలయ చైర్మన్ పల్ల మురళి,శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నగునూరి అశోక్, పన్నాల రాములు, ముస్త్యాల రవీందర్, కందుకూరి ప్రకాష్ రావు, (పెద్దన్న) వేగోళం అబ్బయ్య గౌడ్, శంకర్ గౌడ్, తో పాటు అధిక సం ఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మునుగోడు నవంబర్ 28 (నినాదం):** నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గణిత ఉపాధ్యాయురాలుగా మారారు. మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. శుక్రవారం నాడు మండలాన్ని ఆకస్మికంగా సందర్శించినారు. అనంతరం, బాలికల పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. అధ్యాపకుల విద్యా బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన సిలబస్ లో నుంచి విద్యార్థులను కలెక్టర్ ప్రశ్నలు అడిగారు. వసతి గృహంలో మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థి దశ నుండి కష్టపడి చదివే తత్వాన్ని అలవర్చుకోవాలని వారికి సూచించారు. చదువుకోడానికి మంచి వాతావరణం అన్ని వసతులు ఉన్నాయని విద్యార్థులు పోటీ తత్వంతో ముందుకు వెళ్లాలన్నారు. బాలికల పాఠశాలలో ఒక విద్యార్థి జన్మదినాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భోజనం మెనూ ప్రకారం నిర్వహించాలని విద్యార్థులకు మంచి ఆహారం అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీవో మునయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దృష్టిలోప నివారణకే కంటి పరీక్షలు

**శ్రీ చైతన్య చైర్మన్ మల్లంపాటి శ్రీధర్..**



**సుల్తానాబాద్, నవంబర్ 28(నినాదం):** విద్యార్థుల దృష్టిలోప నివారణకే కంటి పరీక్షలు నిర్వహించామని తెలంగాణ శ్రీ చైతన్య చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ అన్నారు.శుక్రవారం సుల్తానా బాద్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా నేత్ర పరీక్ష కేం ద్రాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ షిఫా ముఖ్యఅతిథిగా హాజరై, వారు పాఠశాల లోని వి ద్యార్థులకు నేత్రలకు సంబంధించిన ము ఖ్య సూ చనలు చేశారు.నేటి సమాజంలో పిల్లలు ఎక్కువ గా సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వసువుల వా డడం వలన కంటికి సంబంధించిన అనేక వ్యాధు లనువారు చిన్నతనంలోనేఎదుర్కోవాల్సి వస్తుం దన్నా రు.ముఖ్యంగా ఆకుకూరలు, ఏ విటమిన్ సంబం ధించిన ఆహారాన్ని తీసుకోవడం వలన కం టి సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలి యజేశారు. విద్యార్థిని విద్యార్థులకు,ఉపాధ్యాయ బృందానికి, తల్లి దండ్రులకు నేత్ర పరీక్షలు చేశా రు.ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీ చైతన్య చైర్మన్ మల్లం పాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య, కరీం నగర్ జోన్ ఏజీఎం రాజు, కరీంనగర్ జోన్ అకా డమిక్ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్, సి బ్యాచ్ ఇంచార్జ్ జవర్దన్ రెడ్డి,అకా డమిక్ డీన్ రాజ్ కుమార్, పా ఠశాల ప్రిన్సిపల్ మమత,స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఇన్చార్జ్ రంజిత్ కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విశ్రాంతి భవనంను ప్రారంభించిన జీఎం లలిత్ కుమార్



**గోదావరిఖని నవంబరు 28 ( నినాదం):** రామగుండం రీజియన్ వన్ సివిల్ డిపార్ట్ మెంట్‌లో కొత్తగా నిర్మించిన విశ్రాంతి భవనాన్ని శుక్రవారం జీఎం డి. లలిత్‌కుమార్ ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన జీఎం, శిలాఫలకాన్ని ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూసివిల్ విభాగానికి తరచుగా వచ్చే అధికారులు, కాంట్రాక్టర్లకు విశ్రాంతి కోసం ప్రత్యేక స్థలం అవసరమైంది. అందరి అభ్యర్థన మేరకు రూ.3.70 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించామని అన్నారు. సివిల్ విభాగంకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తరువాత సివిల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు జీఎం పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేయించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానం చేశారు.ఎస్.ఓటు జియం చంద్రశేఖర్, డిజియం సివిల్ వరప్రసాద్, పాల్గొన్నారు.

# "సన్నాహకానికి" కొత్త అధ్యక్షులు డుమ్మా..!?

**మరోమారు వనమా వర్సెస్ రేగా టాపిక్..**
**"స్థానికం" వేళ వద్దిరాజు**
**మంతనాలు ఫలించలేదా..?**
**గైర్హాజరుకు పర్సనల్ రీజన్స్..**
**కావాలనే రాలేదంటున్న పెద్ద సార్ ఫ్యాన్స్..!!**
**అభ్యర్థుల ఎంపికలో ఎవరిది ఫైనల్..!?**
**చర్చనీయాంశంగా వనమాతో తాటి భేటీ**



వనమా ఇంట నిర్వహించిన సమావేశం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్28(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్న లక్ష్యంతో మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వర రావు సారధ్యంలో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇటీవల కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో కొత్తగా ఎంపికైన చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల అధ్యక్షులు డుమ్మా కొట్టడం బిఆర్ఎస్ పార్టీలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఈ మండల అధ్యక్షులు నియామకం విషయంలో వనమా వర్సెస్ రేగా మధ్య వార్ నడిచిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ పంచాయితీ సరిచేసే బాధ్యతలు ఎంపి వద్దిరాజు అధిష్టానం అప్పగించగా, వనమా రాఘవ పుట్టిన రోజు నాడు స్వయంగా వద్దిరాజు వనమా ఇంటికి చేరుకుని రెండు గంటల పాటు చర్చలు జరిపారు. అయితే తాజా పరిణామాలు చూస్తే వద్దిరాజు మంతనాలు ఫలించినట్టుగా లేదన్న వాదనలు ఇప్పుడు నియోజకవర్గంలో వినిపిస్తున్నాయి.

**అభ్యర్థుల ఎంపికలో ఎవరిది ఫైనల్..!?**

కొత్తగూడెం నియోజకవర్గంలో పాల్వంచ మున్సిపాలిటీ, కొత్తగూడెం మున్సిపాలిటీతో పాటు సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలను కలిపి కార్పోరేషన్‌గా ఏర్పాటు చేశారు. ఇక నియోజకవర్గ పరిధిలో చుంచుపల్లి, సుజాతనగర్ మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలు, పాల్వంచ మండల పరిధిలోని పంచాయతీలు, లక్ష్మీదేవిపల్లి మండలాలు ఉన్నాయి. రెండో విడతలో చుంచుపల్లిలో 18 పంచాయతీలు, 168 వార్డులు, పాల్వంచలో 36 పంచాయతీలు, 282 వార్డులకు ఎన్నికలు జరగనుండగా, లక్ష్మీదేవిపల్లిలో 31 పంచాయతీలు 260 వార్డులు సుజాతనగర్ లో 13 పంచాయతీలు, 110 వార్డులకు మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికలలో గులాబీ పార్టీ మద్దతు ఇన్చార్జిగా ఉన్న వనమా వర్గీయులకు ఉంటుందా ..? లేక జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చెప్పిన వారికి ఉంటుందా..!? అన్న అనుమానాలు ప్రస్తుతం అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే అభ్యర్థుల ఫైనల్ ఎవరి చేతుల్లో ఉండబోతోంది అన్నది ఇప్పుడు బిఆర్ఎస్ కార్యాకర్తలలో నెలకొంది.

**గైర్హాజరుకు పర్సనల్ రీజన్స్..**
**కావాలనే రాలేదంటున్న పెద్ద సార్ ఫ్యాన్స్..!!**

అయితే ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని మాజీ మంత్రి వనమా ఇంట నిర్వహించిన సన్నాహక సమావేశానికి డుమ్మా కొట్టడం పట్ల ఆయా మండల అధ్యక్షులు వ్యక్తిగత కారణాలు చెబుతుండగా, పెద్ద సార్ వర్గీయులు మాత్రం కావాలనే రాలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికల లక్ష్యంగా అందరూ కలిసి మెలిసి పనిచేయాల్సిన వేళ ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా పనిచేయడం పట్ల పార్టీకి నష్టం జరగడంతో పాటు ఇతర పార్టీలకు లాభం చేకూర్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న భావన కార్యకర్తల నుండి వినిపిస్తోంది. మరి ఈ రెండు పడవల దోరణి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి ప్రభావం చూపుతుందోనన్న చర్చ ఇప్పుడు కొత్తగూడెం నియోజకవర్గంలో నడుస్తోంది.

**చర్చనీయాంశంగా వనమాతో తాటి భేటీ..**

గతంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వరరావు పై తీవ్ర స్థాయిలో మాజీ ట్రైకార్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. మండల అధ్యక్షుల ఎంపిక విషయంలో కనీసం నాకు సమాచారం ఇవ్వకుండానే నియమించారని మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు ఆగ్రహించిన విషయం కూడా విదితమే. అయితే తాటి వెంకటేశ్వర్లు ఇటీవల పాల్వంచలోని వనమా ఇంటికి చేరుకుని వనమాతో ముచ్చటించారు. ఇటీవల పార్టీలో జరుగుతున్న పరుణామాలు ఎంతో బాధించాయని, ఏకపక్ష నిర్ణయాలతో పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉంటుందన్న విషయాలను కూలంకషంగా చర్చించినట్టు సమాచారం. కాగా స్థానిక సంస్థల ఎన్నికల వేళ వీరి కలయిక ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని ఓ పక్క పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటిఆర్ పిలుపు నిస్తుండంగా కొత్తగూడెం నియోజకవర్గంలో అందుకు భిన్నవాతావరణం నడుస్తోందన్న చర్చ జోరుగా సాగుతోంది. ఇది మరో వారంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంతమేరకు ప్రభావం చూపితుందో వేచి చూడాలి మరి..!!

## ఎన్నికల్లో ర్యాలీలకు అనుమతి తప్పనిసరి

**డి.జేలు పూర్తిగా నిషేధం**

**పోలీస్ కమీషనర్ సాయిచైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం) :** నిజామాబాద్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎవరైనా ర్యాలీ లు నిర్వహించాలనుకుంటే సంబంధించిన రిటర్నింగ్ అధికారి, పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం చట్టపరమైన చర్యలకు కారణమవుతుందని, కాబట్టి ప్రతి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నిర్వహకులు నియమాలను పాటించి, ఎన్నికల ప్రక్రియ సవ్యంగా సాగేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.అదే విధంగా నిజామాబాద్ జిల్లా లో డి.జే లు వాడకం పూర్తిగా నిషేదమని అన్నారు. శాంతి భద్రతలు, ప్రజాస్వామ్య వ్యవస్థ రక్షణలో అందరి భాగస్వామ్యం అత్యంత కీలకమని సీపీ సాయి చైతన్య తెలిపారు.

## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**మునుగోడు, నవంబర్ 28 (నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా, మొదటి విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం ఆమె ములుగు నియోజకవర్గ మర్రిగూడ మండలం, సరంపేట, శివన్న గూడెం, వట్టిపల్లి గ్రామాలలో పర్యటించి నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీచేశారు. నామినేషన్ దాఖలు ప్రక్రియ, సిబ్బంది హాజరు, అభ్యర్థులకు కల్పిస్తున్న సేవలు, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి కేంద్రంలో క్రమశిక్షణ, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, రిజర్వేషన్లను కల్పించిన వారికి కుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ,మహిళా అభ్యర్థుల కోసం ప్రత్యేక సహాయ డెస్క్ ఏర్పాటు, అభ్యర్థులు కరెంట్ బ్యాంకు ఖాతా సమర్పించాల్సి ఉంటుందని, అభ్యర్థులు సమర్పించే నగదును ఎలా స్వీకరిస్తున్నారని? అలాగే వారికి రసీదు ఇస్తున్నారా? అని అడిగారు . డిజిటల్ గోడ గడియారం అమర్చుకోవాలని చెప్పారు. చెక్ లిస్టులను నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన నామినేషన్లను టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. తాగునీటి సౌకర్యం, వికలాంగుల కోసం ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేసుకోవాలని ,ప్రతి అభ్యర్థి గౌరవంగా ఇబ్బందిలేకుండా నామినేషన్ దాఖలు చేయగల వాతావరణ కల్పించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కార్యక్రమంలో, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**ఎస్పీ స్నేహ మెహ్రా**




**వికారాబాద్, నవంబర్ 28(నినాదం):** జిల్లా ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. అదేవిధంగా ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్భయంగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు శుక్రవారం జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మూడు దశల్లో జరగనున్న ఎన్నికల ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లు మరియు బందోబస్తుపై అధికారులకు ఆమె స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా 582 గ్రామాలలోని 608 పోలింగ్ లొకేషన్ లలో ఉన్న 4956 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికలు జరుగుతాయి అని, ఈ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. గన్ లైసెన్స్ కలిగిన వ్యక్తుల నుండి వెంటనే ఆయుధాలను డిపాజిట్ చేసుకోవాలని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు తమ స్టేషన్ పరిధిలోని ప్రతి పోలింగ్ లొకేషన్‌ను స్వయంగా సందర్శించి భద్రతా పరమైన లోపాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ గారు హెచ్చరించారు. పోలింగ్ సిబ్బందితో మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో పోలీస్ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా కల్పించడమే పోలీస్ శాఖ అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ , డిటిసి డిఎస్పి శ్రీనివాస్ , వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , తాండూర్ డిఎస్పి ఎన్.యాదయ్య , పరిగి డిఎస్పి శ్రీనివాస్ ,జిల్లా లోని పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

NINADAM CINEMA

## వారణాసిలో చిన్నప్పటి మహేశ్‌గా దర్శన్

దర్శక దిగ్గజం రాజామౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేశ్ బాబు నటిస్తున్న భారీ చిత్రం వారణాసి. ఈ పాన్ వరల్డ్ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల రిలీజ్ చేసిన 'రుద్ర' గ్లిమ్స్ కు భారీ స్పందన లభించింది. ప్రస్తుతం హైదరాబాద్ లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో షూట్ జరుగుతోంది. ఈ షెడ్యూల్ లో మహేశ్ చిన్నప్పటి సన్నివేశాలు తీస్తున్నారు. అయితే మహేశ్ చిన్నప్పటి రోల్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కొడుకు భార్గవ్ నటిస్తున్నాడని రెండు రోజుల నుండి సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేశాయి. ఈ విషయమై వారణాసి టీమ్ ను సంప్రదించగా అసలు అటువంటిది ఏమి లేదని తేల్చి చెప్పారు. ఎన్టీఆర్ కొడుకు నటిస్తున్నాడనేది పక్కా ఫేక్ న్యూస్. ఇక్కడే మరో ఆసక్తికర విషయం తెలిసింది. సూపర్ స్టార్ కృష్ణ చిన్నల్లుడు ప్రిన్స్ మహేశ్ బాబు బావ హీరో సుధీర్ బాబు కుమారుడు దర్శన్ నటిస్తున్నాడు. అందుకు సంబంధించి షూట్ కూడా చేస్తున్నారు. సుధీర్ బాబు చిన్న కొడుకు దర్శన్ ఆల్రెడీ అడివి శేష్ గూఢచారి, మహేష్ బాబు సర్కారు వారి పాట సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా కనిపించాడు. దర్శన్ నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. అలాగే హను రాఘవపూడి డైరెక్షన్ లో వస్తున్న ఫౌజీలోను ప్రభాస్ చిన్నప్పటి రోల్ లో దర్శన్ నటించబోతున్నాడు.

## మీ అభిమానాలే నన్ను నిలబెట్టాయి - నవీన్ పోలిశెట్టి



టాలీవుడ్‌లో తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో నవీన్ పోలిశెట్టి మళ్లీ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమయ్యాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'తో కెరీర్‌కు బ్రేక్ రాగా, ఆ తర్వాత వచ్చిన 'జాతిరత్నాలు'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేశాడు. ఇటీవల అనుష్కతో చేసిన 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' కూడా మంచి విజయం సాధించడంతో ఆయన స్టార్ ఇమేజ్ మరింత పెరిగింది. ఇప్పుడీ క్రమంలో తన నాలుగో సినిమాగా 'అనగనగా ఒక రాజు'ని తెరపైకి తీసుకురావడానికి సిద్ధమవుతున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించిన కొద్ది రోజులకే జరిగిన ప్రమాదం నవీన్ కెరీర్‌కు పెద్ద బ్రేక్ ఇచ్చింది. చేతికి, వెన్నెముకకు తీవ్ర గాయాలవడంతో దాదాపు ఏడాది పాటు షూటింగ్‌కు దూరమయ్యాడు. దీర్ఘ విరామం తరువాత ఈ సినిమాను పూర్తిచేసిన నవీన్ ఇప్పుడు సంక్రాంతి 2026 కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ 'అనగనగా ఒక రాజు' ఫస్ట్ సాంగ్‌ను విడుదల చేశారు. నాది సైలెంట్ బ్యాచ్ కాదు.. అల్లరి చేసే బ్యాచ్. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అది మీ అందరి సపోర్ట్ వల్లే. ఏజెంట్ ఆత్రేయ, జాతిరత్నాలు, మిస్ శెట్టి సినిమాలను మీరు ఎంత ప్రేమించారో తెలుసు. ఈ సినిమాను కూడా అదే ప్రేమతో ఆదరిస్తారని నమ్మకం ఉందన్నాడు. ఈ సినిమాలో పాట పాడాను, డ్యాన్స్ చేశాను? ఈ సారి పండగకి మీ ముందుకు రానున్నాను' అని అన్నారు. నవీన్ భావోద్వేగ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు 'అనగనగా ఒక రాజు'పై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ప్రమాదాన్ని జయించి, ప్రేక్షకుల ముందుకు వస్తున్న నవీన్ ప్రయాణం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.



# గందరగోళంగా విష్ణు విశాల్ ఆర్యన్




తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడైన కథానాయకుడు విష్ణు విశాల్ కీలక పాత్రలో నటించిన తాజా యాక్షన్ థ్రిల్లర్ 'ఆర్యన్'. ఇప్పుడు ప్రముఖ ఓటీటీ నెట్‌ప్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఓ న్యూస్ ఛానల్‌లో జరుగుతున్న ఇంటర్వ్యూకు ప్రేక్షకుడిలా హాజరవుతాడు ఆత్రేయ (సెల్వ రాఘవన్). నయన (శ్రద్ధా శ్రీనాథ్) వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఆ షోకు వచ్చిన సెలబ్రిటీని కాలిపై తుపాకీతో కాల్చి లైవ్‌లో యావత్ ప్రపంచానికి ఓ సందేశాన్ని ఇస్తాడు. తాను ఒక రచయితనని, జీవితంలో ఫెయిల్ అయినట్లు చెబుతాడు. వచ్చే ఐదు రోజుల్లో ఐదు హత్యలు చేస్తానని.. గంట ముందు వారి పేరు చెబుతానని, ఈ హత్యలను ఎవరూ ఆపలేరని చెబుతూ తనని తాను కాల్చుకుని చనిపోతాడు. దీంతో పోలీస్‌శాఖ ఈ కేసును సీరియస్‌గా తీసుకుంటుంది. ఆత్రేయ చెప్పిన వాళ్లెవరో కనిపెట్టి కాపాడాలని భావిస్తుంది. పనిలో నిజాయతీగా ఉండే పోలీస్ ఆఫీసర్ నంది (విష్ణు విశాల్)కి ఈ బాధ్యతలు అప్పగిస్తుంది. చనిపోయిన తర్వాత కూడా ఆత్రేయ వరుస హత్యలు ఎలా చేశాడు? వాటిని అడ్డుకునేందుకు నంది అతడి టీమ్ ఏం చేసింది? ఈ క్రమంలో వాళ్లకు ఎదురైన సవాళ్లు ఏంటి? కేవలం ఐదుగురినే హత్య చేయడంలో ఆంతర్యం ఏంటన్నది కథ. భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులను విశేషంగా అలరిస్తాయి మర్డర్ మిస్టరీ థ్రిల్లర్స్. హత్యలను ఛేదించడానికి లేదా సీరియల్ కిల్లర్ నుంచి వాటిని తప్పించడానికి కథానాయకుడు చేసే సాహసాలు, వేసే ఎత్తులు, పైఎత్తులు అన్నీ అలరిస్తాయి. 'ఆర్యన్' విషయంలో దర్శకుడు కొంతవరకూ సఫలం అయ్యారు. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా 'ఆర్యన్'ను ఆరంభించిన తీరు మెప్పిస్తుంది. అసలు చనిపోయిన వ్యక్తి మిగిలిన నలుగురిని ఎలా చంపుతాడా? అన్న ఆసక్తి సినిమా చూసే ప్రేక్షకుడిలో కలుగుతుంది. అదే సినిమా చూసేలా ప్రేక్షకుడిని సమాయత్తం చేస్తుంది. ఆత్రేయ సవాల్‌ను స్వీకరిస్తూ పోలీసులు నందిని రంగంలోకి దింపడం వెంటనే అతడు ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టడంతో కథ, కథనాలు మరింత ఆసక్తికరంగా నడుస్తాయి. ఆ తర్వాత హత్యకు గురయ్యే వ్యక్తుల వివరాలు వెల్లడించేందుకు ఆత్రేయ ఎంచుకున్న మార్గం, వాడుకున్న టెక్నాలజీ పోలీసులతో పాటు ప్రేక్షకుడినీ థ్రిల్‌కు గురిచేస్తుంది. ఈ పోలీసులు సాగించే ఇన్వెస్టిగేషన్ మాత్రం రొటీన్ ఫార్మాట్‌లో ఉంటుంది. చివరిగా పోలీస్ ఆఫీసర్ నంది పేరును ఆత్రేయ ప్రస్తావించడంతో కథ ఒక్కసారిగా ఆసక్తికరంగా మారుతుంది. దర్శకుడు ఎంచుకున్న ఆ పాయింట్, దాన్ని విష్ణు విశాల్ అంగీకరించడం ఏంటో ఎవరికీ అర్థం కాదు. కొత్తదనం ఉండాలి కానీ, మరీ ఇంత కొత్తగా ఉంటే కష్టమే.

## స్పిరిట్ షూట్‌లో.. ప్రభాస్ బిజీ



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'స్పిరిట్' షూటింగ్ మొదలైంది.స్పిరిట్' కోసం రంగంలోకి దిగారు కథానాయకుడు ప్రభాస్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ముస్తాబవుతున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఇటీవలే లాంఛనంగా మొదలైన ఈ సినిమా హైదరాబాద్‌లో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకుంది. దీనికోసం ప్రభాస్ గురువారం సెట్‌లోకి అడుగు పెట్టారు. ప్రస్తుతం ఆయనపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో ఈ షూట్ నిర్విరామంగా కొనసాగనుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా భారీ హంగులతో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. ప్రభాస్ ఇందులో శక్తిమంతమైన ఐపీఎస్ అధికారిగా సరికొత్త లుక్‌తో కనువిందు చేయనున్నారు. దీనికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. హీరో ప్రభాస్ శుక్రవారం నుంచి నేరుగా 'స్పిరిట్' సెట్స్‌లో జాయిన్ అయ్యారు. ప్రభాస్ తన షెడ్యూల్‌లో భాగంగా డిసెంబర్ నెలాఖరు వరకు హైదరాబాద్‌లో తన పాత్రకు సంబంధించిన సన్నివేశాలను పూర్తి చేయనున్నారు. ఈ షెడ్యూల్ పూర్తయిన తర్వాత, చిత్ర బృందం న్యూ ఇయర్ విరామం తీసుకోనుంది. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే 'స్పిరిట్' చిత్ర యూనిట్ అంతా విదేశాలకు పయనం కానుంది. సినిమా రెండో షెడ్యూల్ వచ్చే ఏడాది ప్రారంభంలో మెక్సికోలో మొదలుకానుంది.



ఓ వైపు కథానాయికగా కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే.. మరోవైపు నాయికా ప్రాధాన్య చిత్రాలతోనూ జోరు చూపించే ప్రయత్నం చేస్తోంది కీర్తి సురేశ్. ఇప్పుడామె నుంచి వచ్చిన యాక్షన్ సినిమా 'రివాల్వర్ రీటా'. పాండిచ్చేరిని అడ్డాగా చేసుకుని ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టిస్తాడు డాన్ డ్రాకులా పాండ్యన్ (సూపర్ సుబ్బరాయన్). అతన్ని ఎలాగైనా హత్య చేసి తన సోదరుడి చావుకు ప్రతీకారం తీర్చుకోవాలని నర్సింహారెడ్డి (అజయ్ ఘోష్) ఓ ముఠాతో రూ.5 కోట్లకి ఒప్పందం కుదుర్చుకుంటాడు. దీనిలో భాగంగా పాండ్యన్‌ను హనీట్రాప్ చేసి చంపేందుకు ప్రణాళిక రచించగా.. అతను డ్రగ్స్ మత్తులో ఓ ఇంటికి వెళ్లబోయి పొరపాటున పక్క వీధిలో ఉన్న రీటా (కీర్తి సురేశ్) ఇంటికి వెళ్తాడు. అక్కడ అనుకోకుండా జరిగిన గొడవలో రీటా తల్లి (రాధికా శరత్ కుమార్) కొట్టిన దెబ్బకు పాండ్యన్ అక్కడిక్కడే ప్రాణాలు విడుస్తాడు. మరి ఆ తర్వాత ఏమైంది? డ్రాకులా పాండ్యన్ హత్య వల్ల రీటా కుటుంబం ఎలాంటి చిక్కుల్లో పడింది? పాండ్యన్‌ను హత్య చేసి రూ.5కోట్లు కొట్టేయాలనుకున్న మార్టిన్ ముఠా వల్ల రీటాకి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? తన తండ్రి జాడ వెతుక్కుంటూ వేట మొదలు పెట్టిన బాబీ పాండ్యన్ (సునీల్)కి రీటా కుటుంబం చేసిన పని గురించి తెలిసిందా? లేదా? అన్నది చిత్ర కథ. ఇది పగ, ప్రతీకారాలతో ముడిపడి ఉన్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్. కర్మ ఎవరినీ విడిచి పెట్టదు.. దాని ఫలితాన్ని అనుభవించక తప్పదనే కోణంలో సాగుతుంది. కథానాయిక కుటుంబంలో జరిగిన ఓ అన్యాయానికి కాలం కర్మ రూపంలో ఎలా బదులు తీర్చుకునే అవకాశమిచ్చిందన్నది ఆసక్తికరంగా ఉంటుంది. లైన్‌గా చూసినప్పుడు ఈ కథ ఆసక్తిరేకెత్తించేలాగే ఉన్నా.. దాన్ని తెరపై ఆవిష్కరించిన విధానం ఏమాత్రం మెప్పించదు. ఈ క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌లో ఇటు నవ్వులు.. అటు థ్రిల్ ఏదీ సరిగ్గా పండలేదు. కథా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ సినిమాను మొదలు పెట్టిన దర్శకుడు.. డ్రాకులా పాండ్యన్ ప్రాణాలు కోల్పోవడంతో కీలక మలుపు తిప్పాడు. ఇక అక్కడి నుంచి ఇంట్లో శవాన్ని మాయం చేసేందుకు ఇటు రీటా కుటుంబం పడే పాట్లు.. అటు ఆ శవాన్ని దక్కించుకునేందుకు మార్టిన్ గ్యాంగ్ చేసే ప్రయత్నాలతో కథ ముందుకు సాగుతుంది.రీటా పాత్రలో కీర్తి సురేశ్ తెరపై అందంగా కనిపించింది. నటిగా ఇది ఆమెకు సవాల్ విసిరే పాత్రేమీ కాదు. సినిమా మొత్తం దాదాపు ఒకే ఎక్స్‌ప్రెషన్‌లో కనిపిస్తుంది. ద్వితీయార్థంలో తనలోని యాక్షన్ కోణాన్ని రుచి చూపించింది. తల్లి పాత్రలో రాధికా శరత్ కుమార్ నటన అక్కడక్కడా నవ్వులు పూయించింది. ప్రతినాయకుడిగా బాబీ పాండ్యన్ పాత్రలో సునీల్ ఆద్యంతం సీరియస్ లుక్‌లోనే కనిపించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787